ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Kadapa, Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

5-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 34 పేజీలు: 12 వెల: 6.50


**పాక్ కొత్త ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ ప్రమాణం** 5లో

**రామేశ్వరం కెఫే పేలుడుపై ఎన్ఐఎ దర్యాప్తు**



## అమెరికాలో మంచు బీభత్సం

### స్తంభించిన రవాణా
### విద్యుత్ సేవలకు అంతరాయం

**వాషింగ్టన్, మార్చి 4:** అమెరికాలోని కాలిఫోర్నియాలో మంచు బీభత్సం సృష్టిస్తోంది. చలి గాలులు, మంచు తీవ్రతతో ఆ ప్రాంతమంతా పూర్తిగా గడ్డ కట్టుకుపోయే పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని పర్వత ప్రాంతాలు, ప్రధాన నగరాల రహదారులు మంచుతో నిండిపోవడంతో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. విద్యుత్తు సేవలకు అంతరాయం కలుగుతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సియెర్రా నెవాడా పర్వతాల్లో ఆదివారం 30 సెంటీమీటర్ల కంటే ఎక్కువగా మంచు కురిసినట్లు అంచనా. మంచు తుపాను కారణంగా నెవాడాలోని ప్రధాన రహదారిని గతవారం మూసివేశారు. పర్వతప్రాంతాల్లో అవలాంచి సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. అధిక గాలులు, మంచు ప్రభావంతో కోల్‌ఫాక్స్, నెవాడా స్టేట్ లైన్ మధ్యనున్న అంతరాష్ట్ర 80ను మూసివేశారు. పర్వత ప్రాంతాల్లో గంటలకు 72 కిలోమీటర్ల వేగంతో చలిగాలులు వీస్తున్నట్లు జాతీయ వాతావరణ సర్వీసు వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. సోడా స్ప్రింగ్స్, షుగర్ బౌల్, ఇతర పర్వత పట్టణాల్లో శుక్రవారం రెండు మీటర్ల కంటే ఎక్కువ మంచు కురిసింది. ప్రమాదకర పరిస్థితుల నేపథ్యంలో యోస్‌మైట్ నేషనల్ పార్క్‌ను మూసేశారు. కొన్ని ప్రాంతాల్లో మంచు తుపాను తగ్గుముఖం పట్టినప్పటికీ, మళ్లీ ఇవి సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భారీ మంచు కారణంగా ఉత్తర కాలిఫోర్నియాలో వేల గృహాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

# తక్షణమే పంటపరిహారం

### ప్రకృతి వైపరీత్యాలలో నష్టానికి అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ
### గత 57 నెలల్లో 22.85 లక్షల మంది రైతులకు రూ.1976 కోట్లు మంజూరు
### రేపు రూ.1,294 కోట్ల పెట్టుబడి రాయితీ చెల్లింపు: సీఎం జగన్



**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటనష్టపోయిన రైతులకు అదే సీజన్‌లో ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తోందని సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. మొత్తం తమ ప్రభుత్వ 57 నెలల కాలంలో ఇన్‌పుట్ సబ్సిడి ద్వారా 22.85 లక్షల మంది రైతులకు రూ.1,976 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడిని అందించినట్లు వివరించారు.తాజా మరో రెండు రోజుల్లో 11.59 లక్షలమంది రైతులకు2023-24 సీజన్‌లోకరువు, మిచాంగ్ తుఫానుతో దెబ్బతిన్నపంటలకుగాను నష్టపరిహారంగా రూ.1,294.58కోట్లు పెట్టుబడి రాయితీని అందించనున్నట్లు తెలిపారు. దీంతో మొత్తం 34.44లక్షల మంది రైతులకు రూ. 3,271 కోట్లు పంట నష్టపరిహారం అందించినట్లు అవుతుందని వివరించారు.రైతులకు ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల6వ తేదిన ఇవ్వనున్నది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు, నిధుల కేటాయింపులు, నివేదికలు తదితరంశాలపై సీఎం జగన్ సంబంధిత అధికార యంత్రాంగంతో తన కార్యాలయం నుంచి వర్చువల్‌గా చర్చించారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ తరుణంలో రాష్ట్రం లోను కొన్ని ప్రాంతాలు కరువు భారీన పడ్డాయి.2023-24 రబీ సీజన్ ఆరంభంలో మిచౌంగ్ తుఫానుతో భారీగా కోన్ని జిల్లాల్లో పంట నష్టం జరిగింది.ఈ రెండు ప్రకృతి విపత్తుల కారణంగా 11.59లక్షల మంది రైతులకు ఆర్థికంగా తీరని నష్టం జరిగింది,వారికి ప్రభుత్వం ఈ తరుణంలోనే నష్టపరిహారం అందిస్తోంది.అధికారుల లెక్కలు నివేదికలను అనుసరించి 11.59లక్షల మంది రైతులకు ఖరీఫ్,రబీల్లో సీజన్‌లో నష్టపరిహారం అందిస్తోంది. రూ.1,294.58కోట్లను ప్రభుత్వం రైతులకు ఇన్‌పుట్ సబ్సీడిగా అందిస్తోంది.ఇదే విషయాన్ని సీఎం జగన్ రైతులకు వివరిస్తూ ప్రకృతి వైపరీత్యాల వేళ పంటలు కోల్పోయిన రైతులకు గత ప్రభుత్వాలు నష్ట పరిహారం అందించడంలో తీవ్ర జాప్యం చేసాయన్నారు.తమ ప్రభుత్వం రైతుకు అదే సీజన్‌లో పంట నష్ట పరిహారం అందిస్తోందన్నారు.వర్షాభావంతో గత ఏడాది ఖరీఫ్‌లో 84,95లక్షల ఎకాలకుగాను 63.46లక్షల ఎకరాల్లో పంటలు సాగు అయినట్లు గుర్తించామన్నారు.కేంద్రమార్గ దర్శకాలను అనుసరించి వర్షపాతం,పంట విస్తీర్ణం,ఉపగ్రహ ఆధారిత పంటల పరిస్థితి, జలప్రవాహం, భూగర్భజలాలు,జలాశయాల స్థాయిల ఆధారంగా ఏడు జిల్లాలో 103 మండలాలు కరువుబారిన పడినట్లు గుర్తించినట్లు తెలిపారు.బెట్ట పరిస్థితుల్లో 14,22,995.5 ఎకరాల్లో 33శాతం కన్నా ఎక్కువశాతం పంట నష్టపోయినట్లు గుర్తించారు. క్షేత్రస్థాయి పరిశీలన తరువాత 6.96లక్షల మంది రైతులకు రూ.847.22 కోట్లు పెట్టుబడి రాయితీ చెల్లించాలని లెక్క తేలినట్లు వివరించారు.మిచౌంగ్ తుఫాన్ వలన 22 జిల్లాల్లో 6,65,380 ఎకరాల్లో 33శాతం కన్నా ఎక్కువ శాతం దెబ్బతిన్నట్లు గుర్తించారు. 4.61లక్షలమంది రైతులకు రూ.442.36 కోట్లు పెట్టుబడి రాయితీ చెల్లించాలని అంచనా వేసారు.ఖరీఫ్ సీజన్‌లో అయిదువేల ఎకరాల్లో పంట నష్టపోయిన 189 మంది రైతులకు రూ.5కోట్లు పరిహారం చెల్లించాలని అంచనావేసారు.మొత్తం 20,93,377లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న 11,59,126 మంది రైతులకు రూ.1,294.58 కోట్లు పరిహారం చెల్లించాలని లెక్క తేల్చారు. కేంద్రం నిర్ణయించిన దానికంటే ఎక్కువ సాయం అందించాలన్న లక్ష్యంతో గతంలో ఎన్నడులేని విధంగా పెట్టుబడి రాయితీని ప్రభుత్వం పెంచింది. వ్యవసాయభూముల్లో మట్టి,ఇసుక మేటలు తొలిగించేందుకు >>2



# టెట్,టిఆర్‌టి పరీక్షల నడుమ 4 వారాల వ్యవధి

### హైకోర్టు ఆదేశం
### పరీక్షల షెడ్యూలు మార్చాలని సూచన

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన టెట్, టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్టీ) నోటిఫికేషన్‌పై రాష్ట్ర హైకోర్టు కీలకాదేశాలు జారీ చేసింది. పరీక్షల షెడ్యూల్ మార్చాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది.ఈ రెండు పరీక్షల మధ్య నాలుగు వారాల సమయం ఉండాలని పేర్కొంది. రాత పరీక్షపై అభ్యంతరాలు స్వీకరణకు సమయం ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్),ఏపీ టీచర్ నియామక పరీక్ష(ఏపీ టీఆర్టీ)ల మధ్య సముచిత సమయం ఉండే విధంగా షెడ్యూల్ మార్చాలని ఏపీ హైకోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది.టెట్, ఏపీటీఆర్టీల మధ్య తగిన సమయం ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై గత బుధవారం హైకోర్టులో వాదనలు ముగిస్తాయి,ఇరువైపుల వాదనలు ముగియడంతో హైకోర్టు జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ తీర్పును రిజర్వ్ చేసారు.టెట్,టీఆర్టీల మధ్య సముచిత సమయం ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎం.పెద్దిరాజు, మరో నలుగురు హైకోర్టును ఆశ్రయించారు.ప్రస్తుత నోటిఫికేషన్‌ను రద్దు చేసిన ఈ పరీక్షల నిర్వహణకు తాజా నోటిఫికేషన్ జారీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.టెట్ ముగిసిన తరువాత టీఆర్టీట రాయడానికి సిద్ధమయ్యేందుకు తగిన సమయం లేదని,అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని పిటిషనర్లు తమ న్యాయవాదుల ద్వారా న్యాయస్థానానికి విన్నవించారు.టెట్‌కు టీఆర్టీ నడుమ కనీసం నాలుగు వారాల సమయం ఉండాలన్నారు.రాత పరీక్ష తరువాత కీ పై అభ్యంతరాలు స్వీకరణకు జారీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పిటిషనర్లు వాదనతో ఏకీభవించిన హైకోర్టు రెండు పరీక్షల నడుమ నాలుగు వారాల సమయం ఉండేలా షెడ్యూల్‌ను నిర్ణయించాలని ఆదేశించింది.

# 'లంచం' విచారణలో ఎంపి, ఎమ్మెల్యేలకు మినహాయింపు లేదు

### 'సుప్రీం' సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, మార్చి 4:** పార్లమెంటు, శాసనసభల్లో ఎవరైనా సభ్యులు అవినీతికి పాల్పడితే వారిని విచారించే విషయంపై భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎలాంటి మినహాయింపు లేదని తేల్చి చెప్పింది. చట్టసభల్లో ప్రశ్నలు అడిగేందుకు, ప్రసంగించేందుకు, ఓట్లు వేసేందుకు లంచం తీసుకుంటే రక్షణ కల్పించలేమని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఈ మేరకు 1998 నాటి తీర్పును న్యాయస్థానం కొట్టేసింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా అవినీతి కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. 2012లో రాజ్యసభ ఎన్నికల్లో ఆ శాసనసభ్యురాలు సీతా సోరెన్ ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేయడానికి లంచం పుచ్చుకుని మరొకరికి ఓటు వేశారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై సిబిఐ కేసు నమోదు చేసింది.

ఈ క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆమె తొలుత ఝార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తిరస్కరించడంతో సీతా సోరెన్ సుప్రీంకు వెళ్లారు. దీనిపై 2019లో అప్పటి ప్రధాని న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వం లోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో అవినీతికి పాల్పడినప్పుడు వారిపై చర్యలు తీసుకోవచ్చా? లేదా వారికి రక్షణ ఉంటుందా? అనే అంశంఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపింది. దాన్ని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. అనంతరం ఈ కేసును చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ >>2

# అధికారంలోకి టిడిపి-జనసేన కూటమే

### వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తాం
### రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం
### అందుకు పక్కా ప్రణాళికలున్నాయి
### పెనుకొండలో జరిగిన 'రా కదలిరా' ముగింపు సభలో చంద్రబాబు



సోమవారం పెనుకొండలో జరిగిన రా కదలిరా సభలో మాట్లాడుతున్న చంద్రబాబు, హాజరైన ప్రజానీకం

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో:** రా కదలి రా కార్యక్రమం కింద రాష్ట్రమంతా పర్యటించాను. పెనుకొండలో జరుగుతున్నది రా కదలి రా ముగింపు సభ. రాష్ట్రంలో ఏ సభకు వెళ్లినా ప్రజల్లో కొటొచ్చినట్లు కనిపిస్తోంది. కార్యకర్తలు, అభిమానులు వైసీపీ రాక్షస ప్రభుత్వాన్ని దించేందుకు సిద్ధంగా ఉన్నారు. జగన్ ఓడిపోవడానికి సిద్ధమని టిడిపి-జనసేన గెలుపు కాయంగా కనిపిస్తోందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే వాలెంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని, వాలెంటీర్లకు మంచి శిక్షణ ఇచ్చి మంచి ఉద్యోగాలు ఇచ్చేందుకు కృషి చేస్తానని ఈ ఎన్నికల్లో వైసీపీ గెలుపుకోసం పని చేయవద్దని చంద్రబాబు ప్రత్యేకంగా వాలెంటీర్లకు విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం కియా కార్ల ఫ్యాక్టరీ సమీపంలో జాతీయ రహదారి పక్కన టిడిపి చేపట్టిన రా కదలి రా కార్యక్రమం ముగింపు సభ జరిగింది. సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలే రాలేదని సైన్స్ సిటీ పేరుతో వేల ఎకరాలు సేకరించి స్కాములకు పాల్పడేందుకు యత్నించారని, బ్యాంకుల్లో కూడా అవినీతికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఈ ప్రాంత పరిస్థి తులను పరిశీలిస్తే ఎవరి కాలంలో అభివృద్ధి జరిగింది. ఎవరి కాలంలో దోపిడి జరిగిందన్నది తేలుతుందన్నారు. ఈ విషయంలో ప్రజలు ఆలోచించాలన్నారు. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాకు కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చాను.50వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కియా కార్ల ఫ్యాక్టరీ ద్వారా వచ్చాయి. మీ మీద నమ్మకంతో ఇక్కడ పరిశ్రమలు పెట్టేం >>2

# నీలం జ్యూట్ మిల్లు మళ్లీ లాకౌట్

### అక్రమ లాకౌట్ వెంటనే ఎత్తివేయాలి
### సీటూ ఆధ్వర్యంలో మిల్లు వద్ద నిరసన

**శ్రీకాకుళం, మార్చి 4 ప్రభాతవార్త:**నీలం జ్యూట్ మిల్ యాజమాన్యం ఒకపథకం ప్రకారం వ్యవహరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని యాజమాన్యం ప్రకటించిన అక్రమ లాకౌట్ ఎత్తివేయాలని సీటూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్. అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గ పరిధి రూరల్ మండలం సింగుపురం వద్ద నీలం జ్యూట్ మిల్లు గేటు వద్ద బైఠాయించి యాజమాన్య విధానాలకు నిరసన వ్యక్తం చేశారు. యాజమాన్యం ఉదయం 6 గంటలకు పరిశ్రమ గేటు వద్ద లాకౌట్ నోటీసును అందించి మిల్లును మూసివేస్తున్నట్లు ప్రకటించిందని ఈ అక్రమ >>2

# బిసిల సమగ్రాభివృద్ధే లక్ష్యం



సోమవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో 'యనమల' అధ్యక్షతన బిసి డిక్లరేషన్ కమిటీ సమావేశంలో అచ్చెన్నాయుడు, పలువురు టిడిపి బిసి నేతలు

### నేడు 'జయహో బీసీ' సదస్సు
### ఆచార్య నాగార్జున వర్సిటీ సమీపంలో ఏర్పాట్లు
### సదస్సులో బీసీ డిక్లరేషన్ విడుదల
### హాజరుకానున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** జనాభాలో సగానికి పైగా ఉండే వెనుకబడిన తరగతుల వారి సమగ్రాభివృద్ధికి నేటి తరుణంలో చేపట్టాల్సిన చర్యలతో తెదేపా-జనసేన కూటమి మంగళవారం బిసి డిక్లరేషన్‌ను విడుదల చేయబోతోంది. దీనికోసం 'జయహో బీసీ' సదస్సును ఆచార్యనాగార్జున వర్సిటీ సమీపంలో నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల , టిడిపి బిసి సాధికార కమిటీ చైర్మన్ కొల్లు రవీంద్రతోపాటు ఇరు పార్టీలకు చెందిన అగ్ర నాయకులు,కార్యకర్తలుసదసులో పాల్గొంటారు. కాగా మంగళవారం విడుదల చేయనున్న బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు సోమవారం తెదేపా కేంద్రకార్యాలయంలో యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.. దాదాపు3 గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో తెదేపా నాయకులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్,దువ్వారపు రామారావు, పంచుమర్తి అనురాధ, కాల్వ శ్రీనివాసులు, బీద రవిచంద్రయాదవ్, వీరంకి గురుమూర్తి, జనసేన నాయకులు పోతిన మహేష్, బోనబోయిన శ్రీనివాసయాదవ్‌తోపాటు ఇతర నాయకులు, వివిధ బీసీ కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

తొలుత రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, టిడిపి ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి బలమైన మద్దతుదారులుగా నిలబడ్డారని, వారి ఉన్నతి కోసం తెదేపా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. నేటి తరుణంలో బీసీల సమగ్రాభివృద్ధికోసం చేపట్టాల్సిన నిర్ధిష్ట విధానాలు, చర్యలతో ఒక సమగ్ర బీసీ డిక్లరేషన్ ను మంగళవారం నాడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు విడుదల చేస్తామని తెలిపారు. విస్తృత చర్చలఆధారంగా ఈ డిక్లరేషన్‌ను రూపొందిస్తున్నట్టు తెలిపారు. మంగళవారం >>2

# ఇంకా తేలని పొత్తులు!

### పార్టీపరంగా చర్చలు జరగలేదన్న పురందేశ్వరి



**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల్లో పోటీపై పార్టీపరంగా ఎటువంటి చర్చలు జరుగలేదని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేసారు.రాష్ట్రంలో ఇతర పార్టీలతో పొత్తులకు సంబంధించి అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఆమె ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ రెండు రోజుల పాటు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ పార్టీ రాష్ట్ర నాయకులతో పలు అంశాలపై చర్చించారన్నారు. ఇవన్ని నిర్మాణాత్మకంశాలకు సంబంధించినవన్నారు.పార్టీ ఎన్నికల్లో ఎన్ని అసెంబ్లీ, ఎంపీ సీట్లుకు పోటీ చేయాలనే అంశంపై చర్చ జరిగిందన్నారు.175 అసెంబ్లీ,26 ఎంపీ సీట్లో పోటీ చేయాలనుకున్న అభ్యర్థుల ఫీడ్‌బ్యాక్ తీసుకున్నామన్నారు.బిజెపి నుంచి పోటీ చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 2వేల దరఖాస్తులు వచ్చాయన్నారు.పార్లమెంటరీ కమిటీ సమీక్ష చేసి అభ్యర్థులను ఖరారుచేస్తుందని తెలిపారు.తాము సేకరించిన అభిప్రయాల జాబితాను రెండు రోజుల్లో కేంద్రానికి పంపుతామన్నారు.రాష్ట్రంలో బిజెపి పటిష్టంగా ఉందన్నారు.ప్రధాని నరేంద్రమోడీ ప్రభావం మన రాష్ట్ర ప్రజలపై బలీయంగా ఉందన్నారు.పార్టీ ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు.టీడీపీ-జనసేనలతో పొత్తు అంశాన్ని తాము పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ దగ్గర ప్రస్తావించలేదని స్పష్టం చేసారు. ప్రధాని నరేంద్రమోడీ వరుసగా హ్యాట్రిక్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించనున్నారన్నారు.

**నితిన్ గడ్కరీకి తొలి జాబితాలో దక్కని ఛాన్స్** 5లో



సోమవారం పెనుకొండలో జరిగిన సభలో మాట్లాడుతున్న హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ

# అధికారంలోకి టిడిపి-జనసేన కూటమే

>> దుకు ముందుకొచ్చామని అయితే అవసరమైన నీళ్లను ఇవ్వాలని కియా సంస్థ వారు అడిగితే 18 నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేసి హంద్రీనీవా ద్వారా కియా పరిశ్రమకు నీళ్లు ఇచ్చామని ఆయన తెలియజేశారు. 2029 విజన్‌తో దేశంలోనే నెంబర్ వన్‌గా చేయాలన్న ప్లానింది. నదుల అనుసంధాన ప్రక్రియ కొనసాగించి గోదావరి నీళ్లను రాయలసీమకు మళ్లిస్తే రాయలసీమ రతనాల సీమ అవుతుందన్నారు. వైసీపీ హయాంలో రాయలసీమలో సాగునీటికి ఏం చేశారన్న జగన్ సమాధానం చెప్పగలరా అని చంద్రబాబు ప్రశ్నించారు. టిడిపి హయాంలో హంద్రీనీవా కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసినట్లు లెక్కలు చెప్పారు. వైసీపీ హయాంలో రాయలసీమకు ఏం పెట్టుబడులు తెచ్చారు. సాగునీటి వరంగా ఏం చర్యలు తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. దీనిని బట్టి రాయలసీమ ద్రోహి ఎవరు, ఈ ప్రాంతానికి మేలు చేసిందెవరు అంటూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రజలను ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి వస్తే వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తాం. పింఛన్లను కూడా మేము ఇంటింటికి ఇస్తామని టిడిపి అధినేత హామీ ఇచ్చారు. పింఛన్లు ఇంటింటికీ ఇస్తున్నామని, వైసీపీ గొప్పలు చెప్పుకుంటోందని, పింఛన్ల ప్రవేశ పెట్టింది టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.

**వైఎస్.వివేకానందరెడ్డి హత్య చేసిందెవరు?:** కడప మాజీ ఎంపి దివంగత వైఎస్.వివేకానందరెడ్డి హత్య చేసింది ఎవరన్నది ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పగలరా అని చంద్రబాబునాయుడు సభలో ప్రశ్నించారు. వివేకానంద రెడ్డి హత్యపై వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి మొదట్లో సిబిఐ విచారణ కావాలని, ఆ తర్వాత మళ్లీ వద్దన్నాడని నాటకాలు ఆడుతూ వచ్చాడని ఆయన విమర్శించారు. అమ్మకు అన్నం పెట్టని వాడు చిన్నమ్మకు బంగారు గొలుసు తెస్తాడంట అన్న సామెతను గుర్తు చేస్తూ అమ్మను, చెల్లిని బయటకు నెట్టేశాడని జగన్‌మోహన్‌రెడ్డిపై చంద్రబాబు విమర్శలు గుప్పించారు. రాయలసీమలో ముఠానాయకులను తెలుగుదేశం హయాంలో అణిచివేశామని, నేను పవన్ కళ్యాణ్ వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చేసేందుకు బ్లూప్రింట్ ఉందని చంద్రబాబు వెల్లడించారు. ఐవిఆర్ సర్వే చేసి పలు సర్వేలు నిర్వహించి మంచి అభ్యర్థులకే టికెట్ ఇచ్చామని, ఇప్పటి వరకు 94 టిడిపి, 5 జనసేన ప్రకటించిందన్నారు. అయితే వైసీపీ ప్రకటించిన అభ్యర్థుల్లో అవినీతి పరులు, ఎర్రచందనంస్మగ్లర్లు ఉన్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు మనదే. మీరికా కష్టపడి పని చేయండి టిడిపి మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లండి మీ భవిష్యత్తు నాది అని టిడిపి అధినేత కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. సభలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి, ధర్మవరం టిడిపి ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్, కదిరి టిడిపి ఇన్‌ఛార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, పెనుకొండ టిడిపి అభ్యర్థి సవిత, జనసేన నాయకులు చిలకం మధుసూదనరెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ సభలో టిడిపి సీనియర్ నాయకులు జెసి దివాకర్‌రెడ్డి, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యేలు జెసి ప్రభాకర్‌రెడ్డి, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, జితేంద్రగౌడ్, ఈరన్న, కందికుంట వెంకట ప్రసాద్, మాజీఎంపి నిమ్మల కిష్టప్ప,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తాడపత్రి టిడిపిఅభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డి, మడకశిర టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్, శింగనమల టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి,కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, నాయకులు శ్రీధర్ చౌదరి, గడ్డంసుబ్రహ్మణ్యం,విజయ్‌కుమార్,నరసనాయుడు,వెంకటశివుడు యాదవ్ తదితరులు హాజరయ్యారు.

# తక్షణమే పంటపరిహారం

>> గతంలో హెక్టార్‌కు రూ.12వేలు ఇవ్వగా దాన్ని రూ.18వేలు పెంచింది.దెబ్బతిన్న వర్షాధార పంటలకు హెక్టార్‌కు రూ.6800లు చొప్పున ఇస్తున్న పరిహారాన్ని రూ.8500లకు పెంచారు.నీటి పారుదల భూములైతే గతంలో రూ.13,500 చొప్పున చెల్లించిన పరిహారాన్ని రూ.17వేలకు పెంచారు.వరి,వేరు శనగ,పత్తి, చెరకు తదితర పంటలకు గతంలో హెక్టార్‌కు రూ.15 వేల చొప్పున ఇస్తుండగా దాన్ని రూ.17వేలకు పెంచారు.ఉద్యాన పంటలకు రూ.7500 నుంచి రూ.17వేలకు పెంచారు.మామిడి, నిమ్మజాతి తోటలకు రూ.20వేల నుంచి రూ.22,500ల చొప్పున మల్బరీకి రూ.4800 నుంచి రూ.6వేలకు పెంచి ఇవ్వాలని నిర్ణయించారన్నారు. ప్రభుత్వంపై భారంపడినప్పటికి కష్టాల్లో ఉన్న రైతులకు ఎంత చేసినా తక్కువే అనే ఉద్దేశంతో పెట్టుబడి రాయితీని మరీ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు.ఈ 57 నెలల్లో రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం వైఎస్సార్ పీఎం కిసాన్ సాయంగా మాత్రమే రూ.34,288 కోట్లు అందిస్తున్నామన్నారు.2014-15 నుండి 2018-19 వరకు పెండింగ్ పెట్టిన బకాయిలతో సహా నేడు అందిస్తున్న రూ.215.98కోట్లతో కలిపి ఈ నెల 57 నెలల్లో వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు కింద 84.66లక్షల మంది రైతన్నలకు అందించిన వడ్డీ రాయితీ రూ.2,050.53 కోట్లు అని సీఎం జగన్ తెలిపారు.రైతులకు రుణాలందించే దిశలో ప్రభుత్వానికి సహాయం అందిస్తున్నామన్నారు.రూ.లక్షలోపు పంట రుణాలు తీసుకుని ఏడాది లోపు సమయానికి తిరిగి చెల్లించిన రైతులకు సున్నావడ్డీ పంట రుణాల పథకం కింద వడ్డీ రాయితీని ప్రభుత్వం అందిస్తోందన్నారు.మొత్తంగా వివిధ పథకాలు కింద రైతు తమ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.1,84,567 కోట్లు అందించిందని వివరించారు.రైతుల కోసం అనేక సదుపాయాలు ఇవ్వడం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనం నుంచి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోందన్నారు.వ్యవసాయం,వ్యవసాయ ఆధారిత రంగాల్లో మనం అనుసరిస్తూ అనేక పథకాలు అమలు చేసా మన్నారు. వ్యవసాయసంబంధిత సలహాలు, సూచనలు,ఫిర్యాదులకు 155251ని ఏర్పాటు చేసామన్నారు.వ్యవసాయ రంగంలోంతులు రాష్ట్రానికి వెన్నుముక.62 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు.10,778 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు.ఇప్పటి వరకు 53.53లక్షల కోట్లు రైతులకు రైతు భరోసా ఇచ్చాం.రైతు భరోసా కింద రూ.33,300 కోట్లు పంపిణీ.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నాం. ఉచిత పంట బీమా కింద 54.75 లక్షల మంది రైతులకు రూ.7802 కోట్లు క్లెయిమ్‌లు. మిచాంగ్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు రూ.347.55 కోట్లు విడుదల.జీఎస్‌డీపీలో వ్యవసాయం ఏపీలో 36 శాతం కాగా, జాతీయ సగటు 18 శాతమే.ఆక్వా రంగంలో రూ.50.30 కోట్లతో 35 ఆక్వాల్యాబ్‌లు ఏర్పాటు.ఆక్వా రైతులకు రూ.1.50 కే యూనిట్ విద్యుత్ సరఫరా.ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తి లో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానంలో ఉంది.వేటకు వెళ్లి మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం 20 వేల ఫిషింగ్ బోట్లకు డీజిల్ సబ్సిడీ కింద రూ.128 కోట్లు. 61 వేలే మంది ఆక్వా రైతులకు విద్యుత్ ఛార్జీ రూపంలో రూ.3186కోట్లు.2.12 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఆక్వా కల్చర్. రొయ్యల ఉత్పత్తిలో 75శాతం వాటాతో ఆక్వా హబ్ ఆఫ్ ఇండియా రైతు ప్రయోజనంతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ఉద్యాన పంటల సాగులో మనం ఎంతో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఆహారభద్రత కేంద్రాలు అమలు చేస్తున్నామన్నారు.రైతుల విషయంలో మన ప్రభుత్వం స్థిరమైన నిర్ణయాలను చేస్తుందన్నారు.

# విజయ్‌కుమార్ అరెస్టును ఖండిస్తున్నాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** పులివెందులలో ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తున్న తెలుగు యువత నాయకుడు అక్కులగారి విజయ్‌కుమార్‌రెడ్డి అరెస్టు దుర్మార్గం అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఖండించారు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు అతనిపై అక్రమ కేసులు బనాయించి పోలీసులతో అతన్ని వేధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే పోలీసులతో వేధింపులకు గురిచేయటం వైకాపా ప్రభుత్వానికి సర్వసాధారణమైపోయిందన్నారు.. తెగించి ప్రభుత్వాన్ని నిలదీసిన వారిపై అధికార పార్టీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నికలు అయ్యేలోపు ఇంకా ఎంతోమందిపై ఇలా అక్రమ కేసులు పెట్టి వేధిస్తారని, కార్యకర్తలెవ్వరూ భయపడకండిఅని, మీకు అండగా తెలుగుదేశం పార్టీ ఎపుడూ ఉంటుందని అచ్చెన్నాయుడు తెలిపారు.



సోమవారం మధ్యప్రదేశ్‌లోని గుణా జిల్లాలో భారత్‌జోడో యాత్రలో పాల్గొన్న రాహుల్

# మినహాయింపు లేదు

>> నేతృత్వంలోని ఐదుగురు సభ్యులధర్మాసనం విచారించింది. సభలో చేసే ప్రసంగాలు, అక్కడ వేసే ఓట్లపై ఎంపీలకు రాజ్యాంగరపరమైన రక్షణ ఉంటుందని పీవీ నరసింహారావు వర్సెస్ సీబీఐ కేసులో 1998లో ఇచ్చిన తీర్పును పునపరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ఇందుకోసం ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. తాజాగా విస్తృత ధర్మాసనం విచారణ జరిపి సోమవారం తీర్పు వెలువరించింది. అవినీతికి పాల్పడే అధికారాల ద్వారా రక్షణ ఉండదని కోర్టు ఈ సందర్భంగా వెల్లడించింది. 1998లో ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని 105, 194 అధికరణలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది. లంచం తీసుకోవడం అనే ఆరోపణలు ప్రజాజీవితంలో విశ్వసనీయతను దెబ్బతీస్తాయని తెలిపింది. 1993 జులైలో మాజీ ప్రధాని పీవీ ఉన్న మైనార్టీప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో ఓటువేసేందుకు లంచాలు తీసుకున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఆయన ప్రభుత్వానికి 265 ఓట్లు రావాల్సిఉంది. అయితే కొందరు సొమ్ములు తీసుకుని ప్రభుత్వానికి ఓటువేసారన్న ఆరోపణలుపై జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రతినిధులు శిబుసోరెన్,సీతాసోరెన్ వరకొందరిపై సీబీఐ కేసులునమోదుచేసింది. 1998లో ఈకేసులో ఐదుగురుసభ్యుల ధర్మాసనం 3:2 మెజార్టీతో తీర్పుఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఎంపీఎమ్మెల్యేలకు చట్టపరమైన రక్షణ ఉందని ఆనాడు స్పష్టంచేసిన సుప్రీం నేటికేసులో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఏమీ అతీతులు కారని స్పష్టంచేసింది.

# నీలం జ్యూట్ మిల్లు మళ్లీ లాకౌట్

>> లాకౌట్‌ను వ్యతిరేకిస్తూ ఒక్కసారిగా కార్మికులంతా మిల్లు గేటు వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. లాకౌట్ ఎత్తి వేయాలని కార్మికులందరికీ పని కల్పించాలని యాజమాన్య దుర్మార్గ విధానాలు కార్మిక వ్యతిరేక చర్యలు విడనాడాలని నినాదాలు చేశారు. గత 35 సంవత్సరాలుగా మిల్లులో పని చేస్తున్న కార్మికులకు కనీసం మాటమాత్రంగా కూడా ప్రకటించకుండా కార్మికులతో కనీసం చర్చించకుండా ముందు సమాచారం ఇవ్వకుండా డ్యూటీలకు హాజరయ్యే కార్మికులకు లాకౌట్ నోటీసుతో యాజమాన్యం విధులకు హాజరు కాకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని మిల్లు కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల క్రమంతో నీలం జ్యూట్ మిల్లు యాజమాన్యం కొట్టాడి రూపాయలు లాభాలు ఆర్జించి ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా మిల్లును అక్రమంగా లాకౌట్ ప్రకటించడం దుర్మార్గమైన చర్య అని ఈ విధానంపై జిల్లా కలెక్టర్ కార్మికశాఖ అధికారులు జోక్యం చేసుకుని కార్మికులతో యాజమాన్యం చర్చించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడి అక్రమ లాకౌట్‌ను ఎత్తివేసి యధావిధిగా నీలం జ్యూట్ మిల్లును తెరిపించి కార్మికులందరికీ పని కల్పించాలని నీలంజ్యూట్ మిల్లు యాజమాన్యం మిల్లులో సాధారణ పరిస్థితులు కల్పించాలని పలువురు కార్మికులు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా పరిషత్ గ్రీవెన్స్‌కు హాజరైన జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.యాజమాన్యం విధించి అక్రమ లాకౌట్‌ను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీటూ నాయకులు అల్లు సత్యన్నారాయణ, పట్టణ నాయకులు ఆర్.ప్రకాష్, నీలం జ్యూట్ మిల్లు కార్మికసంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం.నాగేశ్వరరావు, సూరిబాబు, దంత అప్పలచారి, ఆర్.అప్పన్న, ఎస్.శిమ్మయ్య, వాసు, రాము, అప్పన్న, రాజు, చిన్నారావు తదితరులు ఉన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:04/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 936813
2nd Prize Rs.7000/- 64800
3rd Prize Rs.3500/-
14556 19278 27047 27904 53099
55349 58707 61334 66100 93853
4th Prize Rs.200/-
0195 1427 2314 3712 3934 4615 5731
6202 8971 9364
5th Prize Rs.100/-
0893 1803 3070 3118 3855 4157 7270
7277 8717 9703
6th Prize Rs.50/-
0236 1590 3375 4599 6242 7585 8696
0263 1678 3416 4716 6276 7621 9214
0327 1736 3473 4730 6380 7677 9239
0443 1754 3492 5102 6405 7725 9275
0495 1872 3543 5147 6419 7768 9482
0656 1970 3560 5283 6448 7826 9597
0876 2011 3729 5375 6555 7912 9665
0894 2030 4029 5438 6557 7959 9952
1102 2169 4080 5647 6648 8015 9965
1105 2453 4100 5681 6651 8040 9993
1211 2464 4126 5694 6935 8101
1270 2640 4353 5783 7430 8107
1354 2776 4410 5827 7434 8283
1534 2811 4551 6039 7520 8633
1560 3056 4588 6209 7540 8665

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 328738
2nd Prize Rs.7000/- 35944
3rd Prize Rs.3500/-
14121 21775 23522 25369 38043
39354 76883 84581 96009 99281
4th Prize Rs.200/-
1809 2653 3152 3425 3733 4888 7168
8050 8181 9498
5th Prize Rs.100/-
0894 1240 1876 2673 2895 3177 3810
5042 5180 9179
6th Prize Rs.50/-
0147 1571 3079 4444 6261 7229 8767
0150 1831 3102 4445 6289 7324 8772
0152 1868 3147 4462 6378 7411 9057
0234 1905 3244 4663 6463 7483 9290
0446 2167 3322 4724 6496 7503 9398
0594 2285 3555 4909 6539 7555 9403
0606 2320 3644 5017 6618 7801 9410
0723 2415 3649 5043 6730 7867 9456
0724 2480 3693 5101 6734 7883 9729
0843 2513 3703 5300 6859 8046 9990
0941 2545 3716 5326 6865 8414
0945 2746 3903 5504 6880 8435
1016 2778 4228 5526 6966 8604
1041 2907 4341 5903 6978 8646
1158 3055 4414 6017 7051 8651

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:04/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 699500
2nd Prize Rs.7000/- 59842
3rd Prize Rs.3500/-
01387 24322 32634 38083 39735
54354 74453 77787 88469 89077
4th Prize Rs.200/-
0818 0839 0941 3099 4775 5195 5999
6209 6672 7392
5th Prize Rs.100/-
0373 0768 0835 2881 4580 5504 7343
7423 8552 8611
6th Prize Rs.50/-
0140 1885 3553 5086 7311 8416 9173
0268 1921 3708 5140 7368 8465 9210
0537 2011 3731 5239 7437 8503 9267
0564 2335 3810 5335 7459 8504 9295
0701 2341 3835 5464 7495 8521 9438
0902 2380 4061 5480 7614 8564 9474
0911 2574 4269 5570 7626 8599 9580
0957 2581 4327 5745 7805 8632 9621
0978 2688 4643 5850 7870 8698 9653
0979 2749 4810 6465 8009 8817 9787
1358 2886 4896 6492 8035 8839
1452 2908 4904 6594 8233 8931
1506 3219 4957 6668 8260 9076
1562 3432 4959 6967 8321 9118
1732 3473 4985 7140 8350 9157

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 471999
2nd Prize Rs.7000/- 68742
3rd Prize Rs.3500/-
23185 27524 29163 30686 31266
32102 41739 50234 70074 74424
4th Prize Rs.200/-
0552 0891 4280 4589 4621 6886 7355
7653 9373 9964
5th Prize Rs.100/-
2553 3738 4133 5091 5893 6378 6555
7620 7760 9161
6th Prize Rs.50/-
0292 1402 3147 4453 6199 7884 9225
0470 1486 3212 4648 6320 8056 9285
0586 1521 3292 4760 6612 8070 9294
0698 1532 3415 4766 6635 8139 9407
0722 1804 3434 4809 7137 8173 9435
0751 1831 3456 5018 7196 8311 9506
0871 1837 3500 5457 7286 8387 9582
0973 1953 3594 5476 7395 8407 9649
0980 2530 3599 5565 7456 8547 9701
1049 2604 3802 5613 7465 8623 9912
1087 2947 3812 5847 7603 8937
1164 2991 3921 5927 7639 8953
1303 3100 4014 6060 7677 9041
1322 3118 4156 6097 7685 9107
1324 3146 4274 6190 7728 9152

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:04/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 126191
2nd Prize Rs.7000/- 09894
3rd Prize Rs.3500/-
02343 11311 17024 47558 54462
56241 64759 73460 76548 82719
4th Prize Rs.200/-
1111 1283 1563 1572 2039 2317 3323
4000 9292 9577
5th Prize Rs.100/-
0660 3316 3510 4620 5129 5178 5823
6642 6789 6811
6th Prize Rs.50/-
0459 2086 3194 4463 6133 7284 8704
0619 2214 3483 4586 6193 7578 8723
0670 2326 3634 4635 6341 7720 9167
0701 2355 3758 4687 6527 7729 9229
0727 2560 3812 4693 6595 7747 9312
0799 2651 3878 4694 6730 7782 9363
0922 2775 3893 4999 6775 7846 9513
0952 2794 3905 5006 6822 7974 9565
1016 2859 3910 5141 6953 7975 9833
1037 2947 3995 5233 7032 8013 9851
1162 3071 4007 5260 7050 8078
1299 3120 4049 5304 7078 8130
1715 3126 4156 5584 7138 8369
1931 3174 4398 5756 7188 8601
2014 3177 4433 6014 7255 8667

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 742699
2nd Prize Rs.7000/- 16233
3rd Prize Rs.3500/-
16669 17565 18529 34894 37572
41087 44478 54027 87348 98814
4th Prize Rs.200/-
0135 0152 0750 1516 3765 4078 4691
5156 5328 9148
5th Prize Rs.100/-
0782 2540 3678 7300 7622 8016 8229
8304 9692 9992
6th Prize Rs.50/-
0187 1291 3247 4306 5855 7110 9014
0302 1417 3254 4335 5965 7314 9150
0483 1552 3379 4466 5978 7467 9209
0742 1744 3428 4470 6038 7871 9247
0755 1842 3436 4602 6050 8040 9399
0867 1902 3438 4614 6119 8121 9450
0959 2233 3778 4631 6253 8282 9577
1004 2484 3832 5107 6282 8389 9769
1006 2491 3894 5115 6341 8473 9846
1024 2646 3965 5183 6353 8492 9906
1033 2801 4093 5415 6422 8598
1118 2803 4119 5470 6463 8693
1210 3135 4173 5650 6583 8763
1232 3188 4195 5679 6867 8841
1251 3226 4246 5818 7048 8975

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:04/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 786290
2nd Prize Rs.7000/- 66822
3rd Prize Rs.3500/-
04227 17954 48615 54341 61632
69350 71551 77921 89302 99169
4th Prize Rs.200/-
0812 1969 3592 3894 4994 7237 7958
8376 8975 9462
5th Prize Rs.100/-
0307 1282 2239 2581 3779 4713 4979
5948 8418 9352
6th Prize Rs.50/-
0038 1858 3648 4651 6146 7506 8921
0124 1942 3688 4797 6149 7628 8976
0356 1998 3723 4931 6194 7786 9059
0453 2306 3794 5032 6235 7810 9076
0473 2313 3800 5284 6278 7937 9267
0509 2445 3833 5396 6341 8014 9354
0701 2567 3997 5462 6444 8146 9629
0738 2820 4147 5464 6470 8283 9643
1026 2958 4193 5496 6549 8297 9671
1119 3008 4217 5583 6569 8385 9935
1183 3068 4252 5762 6592 8410
1252 3149 4303 5797 6761 8601
1637 3305 4443 5808 6997 8659
1726 3425 4491 5926 7350 8670
1795 3515 4537 5950 7450 8864

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 564436
2nd Prize Rs.7000/- 30454
3rd Prize Rs.3500/-
04489 14581 14890 25990 39448
55091 64955 67782 70900 90220
4th Prize Rs.200/-
0139 0332 0691 2284 3042 3175 4541
7183 8369 8475
5th Prize Rs.100/-
0248 0558 0862 1171 3262 3586 5186
8367 8691 9443
6th Prize Rs.50/-
0011 1335 3021 4364 5795 6729 8812
0205 1429 3058 4425 5867 6939 8856
0390 1617 3123 4449 5923 7252 8873
0465 1807 3253 4458 6041 7434 8962
0470 1895 3407 4543 6127 7471 8969
0492 1981 3481 4650 6151 7540 9314
0636 2123 3596 4712 6225 7767 9462
0819 2237 3638 4766 6229 8007 9582
0889 2403 3776 4829 6230 8047 9845
1002 2471 3794 4962 6243 8194 9955
1003 2586 3906 4985 6421 8544
1055 2742 4071 5164 6533 8566
1169 2862 4080 5291 6558 8734
1195 2902 4257 5343 6585 8774
1314 3008 4268 5592 6628 8811

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:04/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 837287
2nd Prize Rs.7000/- 24558
3rd Prize Rs.3500/-
08553 17935 26269 37160 37988
69007 83025 86573 94129 95526
4th Prize Rs.200/-
0014 0971 3440 3520 4631 6985 7092
8079 9314 9528
5th Prize Rs.100/-
0986 2368 2843 5647 5705 6329 6847
7240 9529 9892
6th Prize Rs.50/-
0056 2011 3370 5598 7000 8398 9618
0099 2066 3423 5666 7021 8493 9638
0152 2067 3621 5747 7109 8586 9704
0178 2268 3697 5847 7200 8745 9730
0311 2392 3884 5948 7201 8895 9794
0418 2410 4270 6108 7220 8910 9817
0546 2491 4336 6218 7277 8946 9872
0607 2521 4339 6234 7371 9093 9917
0915 2548 4609 6236 7424 9107 9934
1117 2602 4778 6351 7483 9189 9958
1140 2750 4791 6418 7713 9219
1368 2810 4806 6455 7949 9268
1646 2840 5401 6564 8034 9483
1947 2979 5410 6810 8052 9534
1950 3227 5440 6920 8188 9554

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 247545
2nd Prize Rs.7000/- 65186
3rd Prize Rs.3500/-
13514 14961 19903 41924 54403
54687 55614 80007 82873 94938
4th Prize Rs.200/-
0369 2719 3307 3314 4119 4378 5601
7228 7906 9534
5th Prize Rs.100/-
0312 0614 1047 1743 2932 3464 5181
6232 6631 9110
6th Prize Rs.50/-
0229 1371 2630 3924 5426 7355 8886
0268 1613 2699 3954 5447 7498 8965
0335 1641 2778 4331 5745 7538 8982
0371 1662 2876 4372 6003 7758 9269
0409 1772 2900 4590 6030 7769 9520
0479 1800 2981 4764 6078 7865 9584
0571 1859 2986 4802 6234 8068 9673
0693 1908 3172 4893 6433 8244 9753
0835 2000 3383 5021 6473 8307 9875
1053 2126 3490 5207 6585 8349 9904
1057 2260 3509 5270 6692 8369
1115 2297 3544 5272 7080 8406
1283 2327 3820 5287 7174 8639
1299 2365 3842 5290 7198 8842
1336 2518 3888 5327 7243 8867

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:04/03/24

DAY - SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 598659
2nd Prize Rs.7000/- 87835
3rd Prize Rs.3500/-
19346 19748 21225 32139 32670
43701 54390 65219 65453 76716
4th Prize Rs.200/-
0045 0177 0330 2726 3750 4148 5493
6519 6681 9539
5th Prize Rs.100/-
0775 1769 3004 3050 4893 5586 7347
7698 8256 8282
6th Prize Rs.50/-
0010 1484 2936 4430 6209 7771 9650
0064 1881 2998 4437 6344 7811 9670
0158 1972 3036 4519 6449 7846 9681
0168 2011 3136 4765 6529 7867 9687
0401 2018 3507 4869 6561 7873 9729
0433 2117 3542 4942 6712 7949 9784
0516 2154 3869 4955 6879 8423 9792
0562 2199 3969 5041 6949 8734 9814
0576 2376 4021 5083 6955 8775 9840
0661 2387 4196 5206 7063 8964 9857
0731 2454 4281 5266 7126 8989
0993 2550 4286 5459 7165 9217
1021 2761 4335 5968 7273 9274
1152 2805 4399 6039 7322 9585
1221 2910 4420 6119 7391 9649

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 153302
2nd Prize Rs.7000/- 53137
3rd Prize Rs.3500/-
18269 18932 29262 31621 42603
53715 64104 75723 86466 97439
4th Prize Rs.200/-
2039 3898 4188 4725 5222 5757 7222
7764 8325 8510
5th Prize Rs.100/-
1112 1117 1200 4896 5256 5323 5827
6919 7498 7578
6th Prize Rs.50/-
0031 2095 3832 5051 6437 7507 9111
0059 2312 3863 5146 6543 7685 9148
0286 2370 3915 5250 6598 7701 9256
0321 2390 3949 5276 6626 8034 9277
0629 2623 4067 5298 6734 8077 9333
0670 2744 4235 5374 6755 8112 9435
0749 2804 4427 5379 6860 8219 9564
0996 3228 4566 5479 6973 8301 9691
1198 3292 4594 5569 7005 8372 9926
1261 3472 4635 5663 7009 8502 9979
1546 3522 4700 5773 7045 8527
1613 3607 4788 5965 7047 8835
1619 3695 4815 6260 7103 8836
1677 3736 4834 6276 7119 8915
1967 3809 5007 6433 7302 9107

# సంక్షేమ పథకాల అమలుతో ఏపీకి అప్పులు: కాగ్!

**విజయవాడ,మార్చి4,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా ఏపీ అప్పులు అయిందన్న విషయాన్ని కాగ్ నివేదిక మరో సారి వెల్లడిచేసింది.సంక్షేమ పథకాల కోసం సీఎం జగన్ రూ.వేల కోట్లు లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో వేస్తున్నారని,దీని వలన ఆర్థికంగా ప్రభుత్వం ఇబ్బందులు పడుతున్నట్లు కాగ్ నివేదికలో పేర్కొంది. సంక్షేమ పథకాలుకు సీఎం జగన్ ప్రభుత్వం లబ్దిదారుల ఖాతాల్లో ఎప్పటికప్పుడు డబ్బు వేస్తున్నప్పటికి అప్పులు తెచ్చి వేస్తున్నారంటున్నారు.సంక్షేమ పథకాలు అభివృద్ధికి చేస్తున్నా ఖర్చులు రాష్ట్ర ఆదాయం, కేంద్రంగ్రాంట్లు సరిపోకవచ్చునని కాగ్ అభిప్రాయం వ్యక్తం చేసింది.ఆయా పథకాల అమలు కోసం కేంద్రంతో పాటు ఇతర సంస్థల నుంచి ప్రభుత్వం ప్రతి నెలా అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్పష్టం చేసింది.2022-23 మధ్య ఓడి( ఓవర్ డ్రాఫ్ట్) కింద ఏపీ ప్రభుత్వం రూ.57,066 కోట్లు అప్పులు తీసుకుందని తన నివేదికలో కాగ్ వెల్లడించింది.కాగ్ ఏపీ సంక్షేమ పథకాలు అమలు కారణంగానే అప్పులు చేస్తోందనే అభిప్రాయాన్ని కాగ్ వ్యక్తం చేసింది.ఈ క్రమంలో జగన్ సంక్షేమ పథకాలుఅమలు కారణంగా రాష్ట్రం ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటుందని విపక్షాలు తీవ్రవిమర్శలు చేస్తూ వస్తున్నాయి.ఈ క్రమంలో కాగ్ నివేదికను వారుప్రస్తావిస్తూ ప్రభుత్వంపై విరుచుకుని పడు తున్నారు. అయితే కాగ్ నివేదికంశాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు.

# హైతీలో అత్యవసర పరిస్థితి విధింపు!

**పోర్ట్ ఔ ప్రిన్స్,మార్చి4:** హైతీలో సాయుధ ముఠాలు చెలరేగిపోయాయి. వారిని అదుపు చేయడం కోసం దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. కరెనియన్ దేశమైన హైతీలో 72 గంటలపాటు అత్యవసర పరిస్థితిని విధించారు. రాత్రివేళల్లో కర్ఫ్యూ అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పోర్ట్ ఔ ప్రిన్స్ జైలు నుంచి నిన్న వేలసంఖ్యలో కరడు గట్టిన నేరగాళ్లు పారిపోయారు. ఇప్పటి వరకు అక్కడ జరిగిన ఘర్షణల్లో 12 మంది మృతి చెందగా 4,000 మంది ఖైదీలు ఉడాయించారు. వీరిని గుర్తించి అదుపులోకి తీసుకోవడానికే ఈ చర్యలు చేపట్టారు. 2021లో దేశాధ్యక్షుడు జువెనల్ మోయిసె హంతకులు కూడా ఇదే జైలులో ఉన్నారు. వారు తప్పించుకొన్నారా లేదా అనే విషయంపై స్పష్టత లేదు.ప్రధాని హెన్రీ రాజీనామా చేయాల్సిందేని అక్కడి సాయుధ మూలక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక గ్రూపులను సమన్వయం చేసు కొంటూ బార్బెక్యూ అనే నేరగాడు ఈదాడులు చేపట్టాడు.ప్రస్తుతంఆ గ్రూపులురాజధానిని 80 శాతంతమ ఆధీనంలోకి తీసుకొన్నాయి.

## వారం - వర్జ్యం

తేది: 05-03-2024,మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
నవమి ఉ 8:05 , మూల సా 3:59
వ,తె 01:08 -2:39, దు:ఉ 08:54 - 09:41
2) రా 11:07-11:54,
శుభసమయం – లేదు
రాహుకాలం - మ . 03:00-4:30 వరకు

# బిసిల సమగ్రాభివృద్ధే లక్ష్యం

>> జరగనున్న 'జయహో బీసీ'సదస్సును విజయవంతం చేయాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

**బీసిలకు న్యాయం జరగాలి: 'యనమల'**

తెదేపాసీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ, సమాజంలో బీసీల స్థానం, నేటితరుణంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు.. భారత రాజ్యాంగ లక్ష్యాల్లో ఒకటైన సామాజిక న్యాయం ఇంకా పూర్తిస్థాయిలో వారికి అందించాల్సి ఉందని అన్నారు నేటి టెక్నాలజీ యుగంలో ఎక్కువుగా చేతివృత్తులపై ఆధారపడే బీసీలు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటికి తగు పరిష్కారాలు చూపించాలని ఆయన అన్నారు. బీసీల సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం రాజకీయ సాధికారత, అధికారంలో భాగస్వామ్యం, ఆర్థిక పరిపుష్టి వీలైనంత త్వరలో తగుస్థాయిలో కల్పించాలని రామకృష్ణుడు అన్నారు. దేశంలో అమలులో ఉన్న ఆర్థిక విధానాలతో అసమానతలు పెరుగుతున్నాయి, దీనివలన బీసీలు ఎక్కువగా నష్టపోతున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.. పెరుగుతున్న అవసరాన్ని వివరించారు. వెనుకబడిన తరగతులవారికి ఆర్థిక స్థితిగతులను ప్రాధాన్యతా క్రమంలోవీలైనంత త్వరలో మెరుగుపరచాలని, అపుడే వారు రాజకీయాల్లో మరింత క్రియాశీలకం కాగలరని అన్నారు.. టెక్నాలజీ విస్తరణతో సంప్రదాయ చేతివృత్తులవారు ఉపాధి కోల్పోతున్నారని, దీనికి గతు పరిష్కార మార్గాలు కనుగొనాలని ఆయన సూచించారు.

**వివరణాత్మక 'బీసీ డిక్లరేషన్':**

పలు కులాలతో రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులవారి సమగ్ర ప్రగతి కోసం దారులు చూపే బీసీ డిక్లరేషన్ సుదీర్ఘంగా ఉండవచ్చని యనమల తెలిపారు.. వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కోసం రానున్న ఎన్నికల తర్వాత ఏర్పడనున్న తెదేపా-జనసేన కూటమి చేపట్టే సమగ్రచర్యల వివరాలు అందులో ఉంటాయని తెలిపారు.

**బీసీ కులగణన అత్యవసరం:**

1931లో బ్రిటీషు పాలకులు దేశంలోమొదటి జనగణనను చేపట్టినా, స్వాతంత్ర్యానంతరం బీసీల కులగణన కోసం పలు డిమాండ్లు వచ్చినా కొన్ని కారణాలతో అది జరగలేదని, ఇపుడు జరగాల్సిన తరుణం వచ్చిందని అన్నారు. ఈ అంశానికి తెదేపా ప్రాధాన్యత ఇస్తుందని యనమల పేర్కొన్నారు.

**బీసీలకు జగన్‌రెడ్డి మోసం:**

వైకాపా సిఎం జగన్‌రెడ్డి పాలనలో బీసీలు అన్నివిధాలుగా నష్టపోయారంటూ, బీసీ రిజర్వేషన్ల పట్ల జగన్‌రెరడ్డి వైఖరిని యనమల ఎత్తిచూపారు.. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్‌ను 24 శాతం నుంచి అప్పట్లో సిఎం చంద్రబాబునాయుడు 34 శాతానికి పెంచగా, దాన్ని జగన్‌రెడ్డి 24శాతానికి కుదించి బీసీల రాజకీయ సాధికారతకు తూట్లు పొడిచారని యనమల ఆగ్రహం వ్యక్తం చేశారు.. మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదు అన్న నియమాన్ని కేంద్ర ప్రభుత్వం ద్వారా సవరించేందుకు జగన్‌రెడ్డి చర్యలు చేపట్టలేదని ఎత్తిచూపారు.

**బీసీ డిక్లరేషన్ అంశాలు ఇవి:**

మంగళవారం విడుదల కానున్న బీసీ డిక్లరేషన్‌లో కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చేపట్టాల్సిన అంశాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అమలుచేయాల్సిన నిర్ణయాలు, వివిధ బీసీ కులాలవారీగా అందించాల్సిన మద్దతుకు సంబంధించిన వివరాలు ఉంటాయని తెదేపా బీసీ సాధికారత కమిటీ చైర్మన్ కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రస్తుతం రాజకీయ, సామాజిక, ఆర్థిక వ్యవస్థలో బీసలు ఎదుర్కొంటునన సమస్యలు, కులాలవారీగా ప్రజల ఆశలు, ఆకాంక్షలకు సంబంధించి విస్తృత చర్చ జరిగింది.. వీటి ఆధారంగా రూపొందించబడి మంగళవారం విడుదల కానున్న 'బీసీ డిక్లరేషన్' రాష్ట్రంలో వెనుకబడిన తరగతులవారికి సమగ్ర వికాసం దిశలో కొత్త అధ్యాయానికి తెరతీస్తుందని సదస్సులో పాల్గొన్న నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## వార్తాఫలం

**మేషం:** అనుకున్న కార్యక్రమంలో పురోగతి సాధిస్తారు . పోటీ పరీక్షల్లో విజయం .

**వృషభ:** ముఖ్యమైన పనులు ప్రయాసమీద పూర్తి చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ప్రయోజనకరమైన పనులు సాఫీగా సాగుతాయి.ఆర్థిక సహాయం చేస్తారు .

**కర్కాటకం:** దూరపు బంధువులను చేరా తీస్తారు. గోశాలలో గరిక దానం చేయండి.

**సింహం:** వాక్ చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుంటారు . ఋణ వత్తిడి పెరుగుతుంది.

**కన్య:** శారీరిక శ్రమ పెరుగుతుంది . స్వల్పమైన అనారోగ్యం .

**తుల :** మీ గురించి చెడుగా ప్రచారం చేసే వారు బంగపడతారు . ధన లాభం.

**వృశ్చికం:** ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి . వస్త్ర లాభం.

**ధనుస్సు:** లాటరి, చిట్లకు దూరంగా ఉండటం మంచిది. ఇల్లు మారతారు .

**మకరం :** మీకు సంబంధం లేని సమస్యల్లో చిక్కుకుంటారు. అప్పు తీసుకోవద్దు.

**కుంభం:** కొంత మందిని చేరదిస్తారు. శుభ వార్త వింటారు .

**మీనం :** ఆర్థిక వ్యవహారాలు పరిరక్షించుకోవడం కష్టం అవుతుంది .

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కాం, హైదరాబాద్

# అంగరంగవైభవంగా శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణం

**శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం**

**శ్రీకాళహస్తి, మార్చి 3 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో సోమవారం స్వామి ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ధ్వజారోహణం సోమవారం రావటంతో భక్తుల తాకిడి అధికంగా కనబడింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు విశేష సంఖ్యలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు ప్రయత్నించారు. ప్రతి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలు 13రోజుల పాటు జరుగుతాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం పట్టణంలో పంచమూర్తుల ఉత్సవం సాగింది. ఈ ఉత్సవంలో భోళాశంకరుడు శ్రీకాళహస్తీశ్వరుడు సోమా స్కంద మూర్తిగా (గంగాదేవి సమేతుడై) దేవేరి పార్వతి దేవి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారుగా పురప్రదర్శన జరిపిన తరువాత ఆలయంలో స్వామి వారి గర్భగుడి ఎదురుగా పంచమూర్తుల్ని నాలుగుదిక్కుల్లో ప్రతిష్టించారు. వెండిపల్లకిలో భోళాశంకరుని, దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని పడమటి ఉత్తరాభిముఖులై ప్రతిష్టించగా ఎదురుగా ధ్వజస్థంభం తూర్పు అభిముఖంగా దర్శన మిచ్చింది. అలాగే ఉత్తరాభిముఖంగా వల్లదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని దక్షిణాభిముఖంగా వినాయకుని ప్రతిష్టించారు. వేదపండితులు వేదమంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ ప్రధానాచార్యులు ఎస్ఎంకె స్వామినాధన్, ఎస్ఎంకె అచ్చితా గురుకుల్ శాస్త్రోక్తంగా హోమాలు, కలశాల్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజస్థంభంపై భక్తులు సమర్పించిన చీరల్ని అధిరోహించారు. ఈ ఏడాది మూడువేలకు పైగా చీరల్ని భక్తులు సమర్పించారు. ధ్వజా రోహణం కార్యక్ర మాల్లో ఆలయ ఇఇ వి.యస్ నాగేశ్వరరావు దంపతులు, బోర్డు మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, డెప్యూటీ ఇఒ ఏకాంబరం, ఎసి మల్లి కార్జున్ ప్రసాద్, ఆలయ ఎఇఒలు ధనపాల్, సతీష్ మాలిక్, లోకేష్‌రెడ్డి, విజయసారధి, నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, తదితరులు పాల్గొన్నారు. అర్చకులు వేదపండితులకు ఆలయ మర్యాదలతో 16మూరల పంచెలను అందించారు. ధ్వజా రోహణకు పట్టణానికి చెందిన మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఏర్పాట్లను ఇఇ నూకారత్నం డిఇఇ శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, నాగభూషణం, సతీ ష్‌మాలిక్‌లు పర్యవేక్షించారు.

**పట్టణంలో స్వామి అమ్మ వార్ల ఊరేగింపు:** శ్రీకా ళహస్తీశ్వరాలయంలో ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మో త్సవా ల్లో శివయ్య మొదటి పూ జలు తన భక్తుడు భక్త కన్నప్పకు అం దించి రెండవ పూజలను తాను అందు కున్నా రు. ఈ సందర్భంగా స్వామి ధ్వజారోహణం తరువాత పంచమూర్తుల్ని పట్టణం ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమాల్ని టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, నాగభూషణం పర్య వేక్షించారు. ఉత్సవాల ముందు సంప్రదాయ నృత్యాలు కోలాటాలు భక్తుల్ని ఆకట్టు కుంటున్నాయి.



శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణ దృశ్యం

# వెబ్‌సైట్‌లో టెన్త్ విద్యార్థులకు హాల్ టిక్కెట్లు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల హాల్ టిక్కెట్లును పరీక్షల నిర్వాహణ విభాగం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. సోమవారం మధ్యాహ్నం 12గంటల నుంచి పాఠశాలల లాగిన్‌తో పాటు విద్యార్ధులే నేరుగా డౌన్‌లోడ్ చేసుకోనే అవకాశాన్ని కల్పించారు. పరీక్షల ఈ నెల 18 నుంచి 30వ తేది వరకు జరుగనున్నాయి. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసు కొనేందుకు విద్యార్ది పేరు, జిల్లా పేరు, పాఠశాల పేరు, పుట్టిన తేది వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు.బిఎస్ఇ. ఎపీ.ఐఎన్ (ఆంగ్లంలో)అనే వెబ్‌సైట్ ద్వారా విద్యార్దులు హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. వెబ్‌సైట్‌లోకి వెళ్ళిన తరువాత హోమ్ పేజీలో ఎపీ ఎస్ ఎస్‌సి(ఆంగ్లంలో) టికెట్లు డౌన్‌లోడ్ లింకుపై క్లిక్ చేయాల్సి ఉంటుంది. అక్కడ అడిగిన అన్ని వివరాలను ఎంటర్ చేసి సబ్మిట్ చేయాలి. హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకుని ప్రింటవుట్ తీసి భద్రపరుచుకోవాల్సి ఉంటుందని టెన్త్ పరీక్షల నిర్వాహణ విభాగం అధికారి దేవానంద్‌రెడ్డి తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 6,232,092 మంది రెగ్యూలర్ విద్యార్దులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతారు. వీరిలో 3,17చ939 మంది బాలురు, 3,05,153 మంది బాలికలున్నారు. గత ఏడాది టెన్ తప్పి మళ్ళీ రాసున్న వారు 1,02,528 మంది రెగ్యూలర్ పరీక్షలు రాయనున్నారు. ఈ విద్యా సంవత్సరంలో మొత్తంగా 7,25,620మంది పరీక్షలకు హాజరుకానున్నారు.

# తిరుమల సమాచారం



## కల్యాణ వెంకన్నకు తిరుమలేశుని లక్ష్మీకాసుల హారం

### - శోభాయాత్రగా భక్తితో సమర్పణ

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి నిర్వహించిన గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు లక్ష్మీకాసులహారాన్ని ఊరేగింపుగా తీసుకెళ్ళారు. తిరుమల శ్రీవేంకటేశ్వరునికి లక్ష్మీకాసుల హారం ఎంతో విలువైనది...విశిష్టమైంది. ఈ లక్ష్మీకాసుల హారం స్వామివారికి ఏడాదిలో జరిగే బ్రహ్మోత్సవాలలో ఐదవరోజురాత్రి గరుడ వాహనసేవలో అలంకరింపజేస్తారు. ఈ హారాన్ని టిటిడికి అనుబంధంగా ఉన్న అన్ని ఆలయాల్లోనూ గరుడసేవ రోజు స్వామివారికి అలంకరింపజేయడం ఆనవాయితీ. సోమవారం రాత్రి శ్రీనివాసమంగాపురంలో జరిగిన గరుడసేవలో కల్యాణవెంకన్నకు లక్ష్మీకాసుల హారాన్ని అలంకరించేందుకు ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద నుండి ఊరేగింపుగా మంగళవాయిద్యాల నడుమ, చత్రచామరలతో అత్యంత భక్తిశ్రద్దలతో తీసుకెళ్ళారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, తిరుమల ఆలయ పేష్కార్ శ్రీహరి తిరుమల ఆలయం నుండి ఈ లక్ష్మీకాసుల హారాన్ని తిరుపతికి చేర్చారు. ఇక్కడ నుండి ఆలయ ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, ఆలయ సూపరింటెండెంట్ చెంగల్‌రాయలు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు శ్రీనివాస మంగాపురం తీసుకెళ్ళి స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు గోవిందనామస్మరణ చేసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

### కర్ణాటక మంత్రి రామలింగారెడ్డి



**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:**కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు, కర్నాకటవాసులు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు కర్నాటక మంత్రి రామలింగారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రూ.లక్ష విలువైన ఫోన్ తిరిగిచ్చేసిన టిటిడి సిబ్బంది నిజాయితీ

**తిరుమల,మార్చి 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనానంతరం అన్నప్రసాదం స్వీకరించిన హర్యానారాష్ట్ర భక్తులు హడావిడిలో వారి చేతిలోని విలువైన సెల్‌ఫోన్‌ను మరచి పోయారు. అన్నప్రసాదం స్వీకరించిన తరువాత వెలుపలకు వెళ్ళడంతో అక్కడే ఉన్న సిబ్బంది పి.వెంకటరమణ 1.20లక్షలు విలువైన సెల్‌ఫోన్‌ను గుర్తించారు. వెంటనే ప్రసాం సాధనం ద్వారా సమాచారం అందించి భక్తులకు అందజేయడంతో సంతోషం వ్యక్తం చేశారు.



# పిల్లల కోసం 'భారత రాజ్యాంగ ప్రవేశిక'

## ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి

**సచివాలయం. మార్చి 4. ప్రభాతవార్త.** శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు ప్రచురించిన బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక అనే పుస్తకాన్ని సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ ప్రవేశిక విశిష్టతపై బాలబలికల్లో అవగాహన కల్పించేందుకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రచురించగా దానిని ఎంఎల్సి లక్ష్మణరావు ఆధ్వర్యంలో తిరిగి ప్రచురించగా దానిని సిఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్సి లక్ష్మణరావుని ప్రత్యేకంగా సిఎస్ అభినందించారు. సిఎస్ మాట్లాడుతూ విద్యార్దులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. రాజ్యాంగ ప్రవేశికలో పొందు పరిచిన పలు ముఖ్యంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచారన్నారు. మన రాజ్యాంగ ప్రవేశికలో పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచనల్లోను, భావప్రకటనల్లోను, విశ్వాసంలోను, నమ్మకంలోను, ఆరాధనల్లోను, స్వేచ ్ఛల్లోను, అవకాశల్లోను, సమానత్వాని ్న చేకూర్చడానికి, అందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను, సంరక్షిస్తూ, సౌభ్రాతృ త్వాన్ని పెంపొందించడానికి 1949, నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్‌లో తీర్మాణం చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నామని రాజ్యాంగ ప్రవేశికలో పొందుపర్చడం జరిగిందని సిఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. ఈ పుస్తకంలో మన జాతీయ గీతం జనగన మన, జాతీయ చిహ్నం, జాతీయ పతాకం, మన జాతీయ జంతువు, జాతీయ పక్షి,

జాతీయ పుష్పం వంటివి చిత్రాలతో సహా ఉదహరించి ఈ పుస్తకంలో పొందుపరా ్చరని సిఎస్ పేర్కొన్నారు. శాసనమండలి సభ్యులు కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులో కి వచ్చి 74 ఏళ్ళు పూర్తి చేసుకొని 75వ వసంతంలోకి అడుగుడిన సందర్బంగా బాల బాలికల్లో మన రాజ్యాంగ ప్రవేశిక గొప్పదనాన్ని తెలియజేసి వారిలో రాజ్యా ంగం పట్ల అవ గాహనను పెంపొందించే లక్ష్యంతో ఈ బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక అనే పుస ్తకాన్ని రచించి ప్రచురించడం జరిగిందన్నారు. భిన్నత్వా నికి నిలయమైన భారతదేశం ఏకత ్వంలో కొన సాగడానికి రాజ్యాంగం దోహదపడిందన్నారు. భారత రాజ్యాంగ లక్ష్యాలను పరిరక్షించు కోవాలసిన భాద్యత

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి.. సంక్షేమం సాధ్యం



ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

### - కుప్పంలో లక్ష ఓట్ల మెజార్టీ సాధనకు కృషి !

### ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మార్చి 4 ప్రభాతవార్త** తెదేపా అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం కుప్పం, గుడుపల్లె మండలాల్లో ఆయన విస ్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలను నేరుగా కలసి గతంలో చంద్రబాబు పాలనలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. తెదేపా, జనసేన ప్రభుత్వం అధికారంలో రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పేరిట చదివే ప్రతి పిల్లాడికి 15వేలు, 18-59ఏళ్ల మహిళలకు ప్రతినెలా రూ 1500లు, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు ఏటా రూ 20వేల సాయం, నిరుద్యోగ యువతకు ప్రతినెలా 3వేల నిరుద్యోగ భృతితో పాటు ఏటా నాలుగు లక్షల ఉద్యోగాలు ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్లలో కలి ్పంచడం జరుగు తుందన్నారు. 2014-19మధ్య కాలంలో ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే దాదాపు రెండువేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మరలా చంద్రబాబు సిఎం కాగానే గతంలో కంటే రెట్టింపు అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కుప్పం ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కుప్పంలో చంద్రబాబుకు లక్ష మెజార్టీ వచ్చేందుకు ప్రజలు ఆదరించాలని కోరారు. ప్రజలు కూడా చంద్రబాబుపాలన, జగన్ పాలన బేరీజు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, నేతలు రామచంద్ర, బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు

### - టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు డూండీ రాకేశ్ ఆగ్రహం

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిది:** బాధలు పడుతూ, ఉదయం నుంచి రాత్రి వరకు నిజాయితీగా వ్యాపారంచేసుకునే వాణిజ్య వర్గాలపై పోలీసుల్ని ఉసిగొల్పటం ప్రభుత్వం కక్షసాధింపు చర్యలే అని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేశ్ దుయ్యబట్టారు. సోమవారం ఆయన టిడిపి కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు. నెల్లూరులో పెద్దారెడ్లు తనను ఛీకొట్టారన్న అక్కసుతోనే జగన్ టిడిపి సానుభూతిపరుల వ్యాపారులపై పోలీసులతో తనిఖీలు చేయించారన్నారు. తప్పుచేశారనే ఆధారాలు లేకుండా, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తనిఖీల పేరుతో ఇళ్లు కార్యాల యాల్లోకి వెళ్లమని పోలీసులకు ఎవరుచెప్పారు? అని ప్రశ్నించారు.. రాష్ట్రంలో వ్యాపార వర్గాలపై జరుగుతున్న దాడులు, అధికార పార్టీ వైధింపులపై ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించాలని కోరారు.. పాలకుల మాట విని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే పోలీసులు, ఇతర అధికారులు కోర్టుల్లో సమాధానం చెప్పక తప్పదని రాకేశ్ పేర్కొన్నారు. వ్యాపార వర్గాలపై దాడులు, వేధింపులు ఆపాలని గతంలోఎన్నోసార్లు వాణిజ్య సంఘాలు వైకాపా ప్రభుత్వాన్నికోరినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఎన్నికల తరుణంలో పార్టీకి అండగా నిలిచేవ్యాపారులపై పోలీసులను ఉసిగొల్పిందన్నారు.

# రాష్ట్ర టిడిపి అనుబంధ కమిటీల్లో నియామకాలు

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పార్టీ అనుబంధ కమిటీలో నూతననియామకాలు జరిగినట్టు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కమిటీ (అదనం) నియామకం చేపట్టినట్టు పేర్కొన్నారు. వీరిలో ఉమా సాయికుమార్ గుప్తా, లక్ష్మి బొంతు, కళ్లం ఫణికుమార్‌రెడ్డి, బొడ్డపాటి శ్రీనివాసరావు, దాది శ్రీనివాసులు, జుత్తూరు కుళ్లయ్యప్ప, ముదుమంచి రాంబాబు, షేక్ బాషా, చీమల రాంబాబు ఉన్నారు. తెలుగు మహిల రాష్ట్ర కమిటీలో అదనపు నియామకాలు జరిగినట్టు అచ్చెన్నా యుడు తెలిపారు. వీరిలో తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మన్నవ శారద దేవి (సత్తెనపల్లి), రాష్ట్ర అధికారప్రతినిధిగా అడారి జానకి (యలమంచిలి), రాష్ట్రకార్యదర్శిగా పోతుగంటి అలేఖ్య (కావలి), రాష్ట్ర కార్యదర్శిగా మెట్ల పద్మావతి (టెక్కలి) ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఐటిడిపి విజయవాడ పార్లమెంట్ అధ్యక్షునిగా చిరుమామిళ్ల కృష్ణారావు (నందిగామ), ఐటిడిపి విజయవాడ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా బుగత రవితేజ (విజయవాడ సెంట్రల్) నియమితులయ్యారు. నర్సాపురం తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షుడిగా పసుమర్తి వీరవెంకట లక్ష్మణ వర్మ (తాడేపల్లిగూడెం) నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తొగట, తొగటి సాధికార సమితి కన్వీనర్‌గా మడక చంద్రర్ (కడప) నియమితులయ్యారు.. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుర్ని, కరికాల, భక్తుల, నిస్సి కన్వీనర్‌గా టంకశాల హనుమంతప్ప (రాయదుర్గం), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అరెకటిక కన్వీనర్‌గా హనుమంత కారి హరికృష్ణారావు (తాడిపత్రి) ఎంపికయ్యారు. మొహమ్మదన అబ్దుల్ ఖలీల్ (ఉపాధ్యక్షుడు), షేక్ మొహిద్దీన్, సయ్యద్ మహబూబ్, పర్వీన్ భాను (జనరల్ సెక్రటీలు), హాజీ ముఖార్మమ్ హుస్సేన్, షేక్ మొహమ్మద్ అక్రమ్ (అధికారప్రతినిధులు), నియమితులయ్యారు.

# శృంగవరపుకోటలో వైఎస్సార్సీకి ఎదురుదెబ్బ

### -ఎమ్మెల్సీ రఘురాజు భార్య సుధారాణి సహా వైఎస్సార్సీ ముఖ్యనేతలు టిడిపిలో చేరిక -పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన లోకేష్



సోమవారం ఉండవల్లిలో లోకేష్ సమక్షంలో పార్టీలో చేరిన ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి సుధారాణి

**అమరావతి, మార్చి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార పార్టీలోఇమడ లేకపోతున్నామంటూ పలువురు నాయకులు తెదేపా చేరుతున్నారు.. తాజాగా శృంగవరపుకోట నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీమణి సుధారాణి నేతృత్వంలో వివిధ స్థాయిల వైకాపా నేతలు టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ సమక్షంలోసోమవారం టిడిపిలో చేరారు.. 15 మంది సర్పంచ్‌లు, 17 మంది ఎంపిటిసిలు, 5గురు కన్వీనర్లతో సహా 150 మంది పార్టీ ముఖ్యనేతలు భారీకాన్వాయ్‌తో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్దకు చేరుకున్నారు. వీరందరికీ లోకేష్ పసుపు కండువాలుకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.. రాష్ట్ర భవిష్యత్తుకోసం టిడిపితో కలిసి పనిచేసేవారికి ద్వారాలు తెరిచేఉంటాయని లోకేష్ పేర్కొన్నారు.. పార్టీలో ఇప్పటికే పనిచేస్తున్న సీనియర్లు కొత్తగా వచ్చినవారిని కలుపుకుని రాబోయే టిడిపి గెలుపుకోసం కృషిచేయాలని కోరారు.. పార్టీలో చేరిన వారిలోఎస్‌కోట ఎంపిపి సంది కోటేశ్వరరావు, ఎంపిటిసి లాగుడు లక్ష్మి ఎంపిటిసి మోసాద గైరీశ్వరి, ఎంపిటిసి-1 దారా గిరి, ఎంపిటిసి2 మజ్జి దేవి, ఎంపిటిసి 4 వాకాడ సింహాచలం, ఎంపిటిసీ5 మెపాడ సునీత, ఎంపిటిసి 6 బి.ఆదిలక్ష్మి , ఎంపిటిసి బోజంకి వెంకటలక్ష్మి, మండల కోఆప్షన్ మెంబర్ షేక్ బషీర్, సర్పంచ్‌లు సోలుబొంగు కనకం, రామకృష్ణ, సంతోషి కుమారి, వొచ్చిన త్రినాధమ్మ, లాగుడు సూర్యనారాయణ, ఎర్ర సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

**అందరం కలసి అభివృద్ధి చేసుకుందాం: లోకేష్ పిలుపు:** గత ఎన్నికల్లో జగన్‌ను ప్రజలు నమ్మి 151 సీట్లతో అధికారమిస్తే, కోట్లాది ప్రజల ఆశలు, ఆశయాలకు గండికొడుతూ, ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలనను ప్రారంభించారని లోకేష్ మండిపడ్డారు. యువగళం పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యానని, వారి కష్ట, సుఖాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని అనాననరు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తానని అనాననరు. చంద్రబాబు వస్తున్నామీ కోసం పాదయాత్రలో పేదలు పడుతున్న కష్టాలు, ఇబ్బందులు తెలుసుకుని 2014-19 మధ్య అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అనాననరు. పాదయాత్రచేసిన జగన్ ప్రజలకు మంచి చేస్తాడని అందరూ భావిస్తే ఆయన మాత్రం విధ్వంసం, వేధింపులు, కక్షసాధింపులకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. జగన్ తన పాలనలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారన్నారు.. టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చాక సర్పంచ్‌లు, ఎంపిపిలు, ఎంపిటిసీలు, జడ్పీటిసీలకు తగిన గౌరవంతోపాటు గౌరవ వేతనం పెంచుతామన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తామని లోకేష్ తెలిపారు. అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గానికి ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నానని లోకేష్ అన్నారు.

**ఎస్‌కోటను కబ్జాల కోటగా మార్చారు: సుధారాణి:** ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నియోజకవర్గాన్ని కబ్జాలకోటగా మార్చేశారని ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి సుధాకారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.. లోకేష్ సమక్షంలో టిడిపి చేరిన తర్వాత సుధారాణి మాట్లాడారు.. వైకాపాలో ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పారు. మాకు అక్కడ ఎలాంటి ఆత్మగౌరవం లేదని, మా సమస్యలనుజగన్‌రెడ్డి ఏనాడూ పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కబ్జాల కడుబండిగా పేరు గడించారని అన్నారు. తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమనినమ్మి ఇక్కడు వచ్చామన్నారు. రాబోయే రోజుల్లోచంద్రబాబు విజయానికి మనస్ఫూర్తిగా పనిచేస్తామని సుధారాణి తెలిపారు. కార్యక్రమంలో శృంగవరపు కోట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కోళ్ల లలితకుమారి, టిడిపి రాష్ట్రకార్యదర్శి గొంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగంలో అవార్డుకు ఎంపికైన ఎపిఎస్ఆర్‌టిసి డిజిటల్ టెక్నాలజీ

**సచివాలయం. మార్చి 4. ప్రభాతవార్త.** 2024వ సంవత్సరానికి గాను ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగంలో వరుసగా 6వ సారి ఏపిఎస్ఆర్‌టిసి డిజిటల్ టెక్నాలజీ సభ అవార్డుకు ఎంపికై 2.3.2024వ తేదిన కోల్‌కతాలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో వివిధ ప్రభుత్వ సంస్థదతలతో పోటీపడి అవార్డు గెలుచుకున్న సంస్థ ఐ.టి విభాగం అధికారులను, సిబ్బందిని ఆర్టీసీ ఎండి సిహెచ్ ద్వారకా తిరుమలరావు ప్రత్యేక ంగా అభినందించారు. ఈ సందర ్భంగా ఆర్టీసీ ఎండి తిరుమలరావు మాట్లాడుతూ దేశంలో ఏ ఇతర రాష్ట్ర రోడ్డు రావాణా సంస్థలలో లేని విధంగా ఏపిఎస్ఆర్‌టిసి మాత్రమే ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా నగదు రహిత లావాదేవీలు మరియు కాగిత రహిత టిక్కెట్లను సులభంగా జారీ చేసే సౌలభ్యాన్ని ప్రవేశపెట్టినందుకు ఈ అవార్డు గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మారు తున్న టెక్నాలజీకి అనుగుణంగా ఏపిఎస్ఆర్‌టిసి ముందుకు దూసుకెళ్తుందన్నారు. ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించేందుకు ఆర్టీసీ ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటుందన్నారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సొంతమయ్యేలా కృషి చేయాలన్నారు.

# బాబు గ్యారంటీలు చెత్తబుట్టదాఖలు జగనన్న పథకాలతో ఓట్ల జల్లులు

### ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి

**శ్రీకాళహస్తి,మార్చి 4 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలకు తెలుగుదేశం అధినేత నారాచంద్రబాబునాయుడు అరచేతిలో స్వర్గం చూపుతూ ఆరుపథకాలు, జాబ్ గ్యారంటీ ప్రజల మధ్యకు వస్తున్నారని అయితే ఆయన పథకాలను జనం నమ్మటం లేదని అయితే ముఖ్యమంత్రి జగనన్న ఐదేళ్ళుగా అందిస్తున్న పథకాలు ఓట్ల వర్షం కురిపిస్తాయని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. సోమవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి కుటుంబంతో వచ్చిన ఆయనకు దక్షిణ గోపురం వద్ద ఆలయాధికారులు, వైకాపా నాయకులు ఆలయమర్యాదలతో ప్రోటోకాల్ ప్రకారం వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకొనుటకు వైపాకా నాయకుడు అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం ఆయనకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి

**రాబోయేది జగనన్న పాలనే:రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు జరపాలి:** త్వరలో జరగనున్న ఎన్నికల్లో మళ్ళీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసేది జగనన్నయే అని నారాయణస్వామి తెలిపారు. ఐదేళ్ళ పాటు నవరత్నాలను ఆమలు చేసారని నిరుపేదలకు గూడు వసతి కల్పించారని అన్ని వర్గాల ప్రజల ఖాతాల్లో నగదు జమచేసి వారిని ఆర్థికంగా నిలబెట్టారని నారాయణ స్వామి అన్నారు. ఏ వర్గం కూడా ప్రభుత్వంపై వ్యతిరేకతతో లేదన్నారు. మరో పాతికేళ్ళు జగనన్నే రాష్ట్రాన్ని పరిపాలిస్తారన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీ ప్రజాసంక్షేమాన్ని కాంక్షించి ఆదుకుంటుందో ఆ పార్టీని జనం ఆదరిస్తారన్నారు. చంద్రబాబునాయుడు ఉమ్మడ పార్టీల అజెండాతో బిజెపితో పొత్తు పెట్టు కోవటానికి ఉవ్విళూరుతున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎవరి పొత్తు లేకుండా ప్రజలత సరా సరి పొత్తుపెట్టుకొని ముందుకు వెళుతున్నారని జనమే ఆయన బలమని నారాయణస్వామి అన్నారు

# గంజాయి అక్రమ రవాణాలో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

### - 16 కిలోల గంజాయి స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 4, ప్రభాతవార్త :** గోకవరం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు నార్త్‌జోన్ డిఎస్పి కే శ్రీనివాసులు, కోరుకొండ సిఐ అడపా మురళి, గోకవరం ఎస్సై కే. నాగరాజు గంజాయి అక్రమ రవాణా జరుగుతుందని సోమవారం ఉదయం రాబడిన పక్కా సమాచారంతో గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామం పెద్ద చెరువు వద్ద రామన్నపాలెం నుండి కొత్తపల్లి గ్రామానికి వచ్చే రోడ్డు వద్ద నిందితులు గంజాయిని తరలించడానికి ప్రయత్నిస్తుండగా వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఎనిమిదది ప్లాస్టిక్ సంచుల్లో ఉన్న 16.467 కేజీల గంజాయిని, మూడు సెల్‌ఫోన్‌లను, 830 నగదును స్వాధీనం చేసుకున్నారు. డిపూ ్యటీ తహసీల్దార్ సమక్షంలో జరిగిన ఈ దాడిలో నిందితులు ఒరిస్సాకు చెందిన అక్షయ్ రైటా, జి బిట్ రైటా అరెస్ట్ చేయడం జరిగింది. గంజాయి సరఫరా చేసిన మూడో నిందితుడు రవి, ముంబైకి చెందిన ఇద్దరు నిందితులు ఆచూకీ తెలియవలిసి ఉంది. అరెస్టు కాబడిన నిందితులను రిమాండ్‌కు పంపించినట్లు గోకవరం ఎస్సై నాగరాజు తెలిపారు.

వార్త

మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి. అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.

-విల్‌కిన్స్

# అవి'నీతి'ఎంపి, ఎమ్మెల్యేలకు కళ్లెం!

అవినీతి, ఆశ్రితపక్షపాతం, కుంభకోణాల్లో కూరుకున్న ప్రజాప్రతినిధుల స్వేచ్ఛావిహారానికి సుప్రీం కళ్లెం వేసింది. ఇప్పటివరకూ ఉన్న వారికి చట్టపరమైన భద్రతను సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. అవినీతి, లంచాల కేసుల్లో ప్రజాప్రతినిధులకు ఎలాంటి మినహాయింపు ఉండదని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. రాజ్యాంగంలోని 105, 194 అధికరణలను అనుసరించి ఎంపిలు, ఎమ్మెల్యేలకు ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపును ఇచ్చింది.అంతేకాకుండా వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా విధులు నిర్వహించుకునేందుకు వారికి ఈ అధికరణలు రక్షణ నిచ్చాయి. అయితే ఇకపై ఇలాంటి కేసులనుంచి ఎంపి, ఎమ్మెల్యేలకు ప్రాసిక్యూషన్ నుంచి ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టంచేసింది. మహిళా,లేదా పురుషప్రజాప్రతినిధులు ఎవరైనా సరే చట్టసభలో ఓటువేసేందుకు లంచం తీసుకోవడం, లేదా సభలో ప్రసంగించడం, ప్రశ్నలు వేసేందుకు లంచాలు తీసుకున్న సంఘటనలపై విచారణలో ప్రాసిక్యూషన్ నుంచి ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టంచేసింది. సుదీర్ఘకాలంగా నలుగుతున్న ఈ వ్యవహారానికి సుప్రీం ధర్మాసనం ముగింపు చెప్పింది. రాజ్యాంగంలోని 105, 194 అధికరణ లు అవినీతి కేసుల్లో మాత్రం ప్రజాప్రతినిధులకు ఎలాంటి రక్షణ కల్పించవని స్పష్టంచేసింది. ఇప్పటివరకూ ఈ అధికరణలను అనుసరించి ఎంపికానీ, ఎమ్మెల్యేకాని ఎలాంటి పరువునష్టంకేసును ఎదుర్కొనే అవకాశం లేదు.ఎవరైనా ప్రజాప్రతినిధి అభ్యంతరకరమైన వ్యాఖ్యలుచేసినా స్పీకర్ తప్ప కోర్టులు ఎలాంటి చర్యలు తీసుకోలేవని ఈ అధికరణలు స్పష్టంచేస్తున్నాయి. సోమవారం సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు పాతతరం కోర్టు తీర్పును అనుసరించి భవిష్యత్తులో తీర్పులిచ్చే అవకాశం లేకుండా ఆ తీర్పును పక్కనపెట్టింది. 1998లో సుప్రీం కోర్టు పివి నరసింహారావు కేసులో సుప్రీం ఇచ్చిన మినహాయింపు పరిగణనలోనికి తీసుకోవడంలేదని వెల్లడించింది. 1993 జులైలో మాజీ ప్రధాని పివీ ఉన్న మైనార్టీ ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో ఓటు వేసేందుకు లంచాలు తీసుకున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఆయన ప్రభుత్వానికి 265 ఓట్లు రావాల్సి ఉండగా 251 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. ఏడాది తర్వాత జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రజాప్రతినిధులు ఓటువేసేందుకు లంచం తీసుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. సీతాసోరెన్ మరో నలుగురు లంచం తీసుకుని ఓట్లువేసారని సిబిఐ కేసులు నమోదుచేసింది. 1998లో ఈ కేసులో ఐదుగురు సభ్యుల ధర్మాసనం 3:2 మెజార్టీతో తీర్పు ఇచ్చింది. ఇలాంటి కేసుల్లో ఎంపి ఎమ్మెల్యేలకు చట్టపరమైన రక్షణ ఉందని ఆనాడు స్పష్టం చేసిన సుప్రీం నేటికేసులో ఎంపిలు,ఎమ్మెల్యేలు ఏమీ అతీతులు కారని స్పష్టంచేసింది. లంచం అనేది వ్యక్తిగత నేరం కిందకు వస్తుందని, ప్రజాప్రతినిధి లేదా ఎవ్వరైనా సరే అది వ్యక్తిగత నేరపూరిత వైఖరికి పాల్పడినట్లే అవుతుందని, రాజ్యాంగపరంగా ఉన్న రక్షణ ఇలాంటి కేసులకు వర్తింప చేయలేమని తెలిపింది. వాస్తవానికి 105, 194 అధికరణాలు లంచం కేసులనుంచి మినహాయింపు ఇవ్వలేదని, ఇలాంటి కేసుల్లో చట్టసభ్యులుగా వారి విధులకు సంబంధం ఉండదని అభిప్రాయం వ్యక్తంచేసింది. ఇలాంటి రక్షణవల్ల అవినీతి ప్రజాప్రతినిధులకు అప్రకటిత మినహాయింపును ఇచ్చినట్లవుతుందని, దీనితో మరింతగా రెచ్చిపోయే ప్రమాదం ఉందని వెల్లడించింది. అవినీతికర ప్రజాప్రతినిధులు ఉంటే భారతీయ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ చెడిపోతుందని స్పష్టంచేసారు. దీనితో ఇప్పుడు కేసులు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధుల గొంతుల్లో పచ్చివెలక్కాయ పడినట్లయింది. ఈతీర్పుప్రకారం ఇప్పుడు కేసులు విచారణచేస్తే దేశంలోని 60శాతానికి పైగా ప్రజాప్రతినిధులందరూ అవినీతికేసుల విచారణను ఎదుర్కొనాల్సిందే. సుదీర్ఘ కాలం తర్వాత ఎట్టకేలకు భారత ప్రజాస్వామ్య వ్యవస్థలు చరిత్రాత్మక తీర్పు వెలువడిందనే చెప్పాలి. కొన్ని దశాబ్దాలుగా ఓటుకు నోటు వ్యవస్థ నిరాఘాటంగా నడుస్తున్న సంగతితెలిసిందే. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన పవిత్రమైన తీర్పులకు ఈ వ్యవస్థ భంగం కలిగిస్తోంది. ఇప్పటివరకూ ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపును పొందేహక్కు ఉన్న ప్రజాప్రతి నిధులకు ఇప్పుడు ఈతీర్పుతో ఎలాంటి మినహాయింపు లేకుండాపోయింది. ఐదుగురు సభ్యులున్న ధర్మాసనం ఏకగ్రీవ అభిప్రాయంతో ఈతీర్పును వెలువరించి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల తీర్పుకు విలువఇంకా ఉందనే భావనను స్ఫూరింపచేసిందనే చెప్పాలి. ఎన్నికైన మరుసటిరోజు నుంచే ఎంతమేర సంపాదించాలి? ఎన్ని ఆస్తులు కూడబెట్టుకోవాలి అనే ధ్యాసతోనే ఉంటున్న ప్రజాప్రతి నిధులు సామాజిక ఆర్థిక అభివృద్ధికంటే, వ్యక్తిగత అభి వృద్ధి శ్రేయస్సు పైనే దృష్టిపెడుతున్నారు.అంతేకాకుండా చిత్తశుద్ధి, నిజాయితీ, అంకితభావం, రాజ్యాంగ పరిరక్షణతోను, దేశభక్తితోపనిచేసినా ఎంపిలకు రాజకీయ ప్రతీకారాలతో ఎదురయ్యే తీర్పులకు కూడా ఇలాంటి కేసుల్లో రక్షణ లభిస్తుందనే చెప్పుకోవచ్చు.ఇప్పటికే దేశంలో లెక్క లేనన్ని కేసులు ఎంపి, ఎమ్మెల్యేలపై నమోదైన సంగతి తెలిసిందే. కొందరు ఇప్పటికే జైళ్లలో కొనసా గుతుంటే మరికొందరు ముందస్తు బెయిల్‌తో కొనసాగుతున్నారు. ఇకపై భవిష్యత్తులో ఏప్రజాప్రతినిధికైనా ఇక లంచంతీసుకోవాలంటేనే వణుకుపుట్టించేదిగా వెలువరించిన ఈ తీర్పు రానున్నకాలంలో అయినా ప్రజాస్వామ్య వ్యవస్థలో అవినీతిని ప్రక్షాళనచేస్తుందని నిస్సంకోచంగా భావించవచ్చు.

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.



ఎడ్వర్డ్

ఎక్కువగా చదవడం కాదు. ఉపయోగకరమైన పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి శ్రేష్ఠతను సాధించగలడు.



వర్డ్స్‌వర్త్

## ప్రజావాక్కు



### చారిత్రక కట్టడాలను గుర్తించాలి

తెలంగాణలోని ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించింది. దీంతో ఈ దేవాలయానికి అంతర్జాతీయ గుర్తింపు లభించి, సందర్శకులు పెరిగారు. ఇటువంటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న కట్టడాలు ఆంధ్రప్రదేశ్‌లో 129 ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోని గుడిమల్లం దేవాలయానికి దాదాపు రెండువేల సంవత్సరాల చరిత్ర ఉందని చరిత్రకారులు చెప్తున్నారు. దీంతోపాటు గండికోట, లేపాక్షి,నాగార్జున కొండ తదితర కట్టడాలు, దేవాలయాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఇంకా ఉత్తరాంధ్రలో బొర్రాగుహలతోపాటు,పలుచారిత్రక కట్టడాలున్నాయి.వీటిలోకొన్నిశిథిలావస్థలోఉన్నాయి.అమరావతిలో వీటి గురించి తెలియాలంటే వీటినిరక్షించుకోవాలి. యునెస్కో వీటిలోకొన్నింటినైనా ప్రపంచవారసత్వ సంపదగాగుర్తించాలి.

-యం.రాం.ప్రదీప్, తిరువూరు

### దీక్ష వినియోగంలో ఎపి టాప్

విద్యాసంబంధిత అంశాల పోర్టల్‌దీక్ష వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో నిలిచింది. రాష్ట్రం నుంచి 67 లక్షల మందిఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ పోర్టల్ వినియోగించారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్, కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ సంయుక్తంగా రూపొందించిన డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ నాలెడ్జ్ షేరింగ్ దీక్ష యాప్ రూపొందించింది. ఇందులో అన్నితరగతులు, అన్నిపాఠ్యాంశాలకు సంబంధించి ఇ-కంటెంట్ అందుబాటులో ఉంచారు.వీడియో,ఆడియో, పిడిఎఫ్ రూపంలో పాఠాలు అందుబాటులో ఉన్నాయి. అలాగే దీక్ష ప్లాట్‌ఫామ్ ద్వారా ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ శిక్షణ అందిస్తున్నారు. లక్షలాది ఉపాధ్యాయులు దీక్షపోర్టల్ ద్వారా తమబోధనను మెరుగుపరుచుకున్నారు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సమయం ఇవ్వండి

డిఎస్సీ పరీక్షల సిలబస్ ఎక్కువ,పోస్టులు తక్కువ, పోటీ ఎక్కువ, సమయం తక్కువ. దీని కారణంగా అభ్యర్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వమూ టెట్, డిఎస్సీ వెంట వెంటనే సమయం ఇవ్వకుండా నిర్వహించలేదు.అభ్యర్థులకు న్యాయం చేసేలా సమయం పెంచండి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### ఒంటిపూట బడులు నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఈ యేడాది వేసవిలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణశాఖ తెలిపింది. అంతేగాక అనేక ప్రాంతాల్లో వడగాలులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అంచనా వేసి, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా ముందుగానే స్కూళ్లకు ఒంటిపూట బడులు ప్రకటించాలి. అంతేగాక స్కూళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాడు,నేడు విడత నిర్మాణపు పనులు చేపడుతున్నది.తరగతి గదుల్లో మరమ్మత్తులు చేస్తుండటం వల్ల విద్యార్థులు ఆరుబయట కూర్చోవడం జరుగుతున్నది. కొన్ని పాఠశాలల్లో కనీస వసతులు లేకపోవడం వల్ల ఎండ తీవ్రతకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పాఠశాలలకు ఒంటిపూట బడులు నిర్వహించేలా చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఏం చేసినా ప్రజలే

కాంగ్రెస్ ముక్త్ భారతే తన లక్ష్యమని నరేంద్రమోడీ 2014 నుంచి అంటూనే ఉన్నారు. అయితే ఆయన లక్ష్యం ఇంతవరకు నెరవేరలేదు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అవలేదు. అయితే ఏ పార్టీ అయినా ముక్తభారత్ చేసేవారు. ఓడించేవారు తుడిచి పెట్టేసేవారు నరేంద్రమోడీనో,రాహుల్‌గాంధీనో లేక మరో నాయకుడో కాదు ప్రజలు. ప్రజలే ఈ పనులు చేయగలరు. రాజకీయ పార్టీల భవిష్యత్తు మొత్తం ప్రజల చేతుల్లోనే ఉంటుంది. ప్రజాస్వామ్యదేశంలో ప్రజలే కర్త,కర్మ, క్రియ.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### బాండ్ల వివరాలు బయటపెట్టాలి

ఎన్నికల బాండ్ల వివరాలు బయటపెట్టాలి అని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషకరం అయితే అసలు బాండ్ల వివరాలు బయటపెడతారా అనేది అసలు ప్రశ్న. ఇటీవల రిజర్వుబ్యాంకు స్వయానా సమాచార కమిషనర్ ఇచ్చిన తీర్పుని బుట్టదాఖలు చేసి సమాచారం తొక్కిపెడుతున్న తరుణంలో ఈ బాండ్ల వ్యవహారం బయటకు వస్తే సంతోషంతోపాటు రాజకీయ పార్టీల్లో పారదర్శకత కొంతవరకు అయిన వచ్చే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఎరువుల కొరత ఎవరి పాపం!

సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ డిమాండ్‌కు తగ్గ సప్లయ్ లేక ప్రైవేట్ డీలర్లను రైతులు ఆశ్రయించి ఎక్కువ డబ్బులుపెట్టి రసాయన ఎరువులను కొంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్నటువంటి ప్రైవేట్ డీలర్లు సైతం జింక్ బస్తా లేదా ఘంట గోలీలు కొంటేనే యూరియా ఇస్తామని పెట్టడం, లేనిచో ఎక్కువ ధరకు యూరియాను మార్కెట్లో అమ్ముకోవడం చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో యూరియాకు లైన్లు కట్టి నిలుచునేటువంటి పరిస్థితి దాపురించింది.కేంద్రం పెట్టినటువంటి ఆదేశాలతో రాష్ట్ర వ్యవసాయశాఖ రసాయన ఎరువులలో చర్యలు చేపట్టాలని నిర్ణయించి, పచ్చరొట్ట, కంపోస్ట్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని భావించింది. ఇప్పుడు ఏర్పడినటువంటి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి, సకాలంలో రైతులకు ఎరువులు అందించి, రైతులకు అన్యాయం జరగకుండా అధిక దిగుబడి వచ్చేలా ఎరువుల కొరతను అధిగమించాలని ఆశిద్దాం.



మోటె చిరంజీవి

రాష్ట్రంలో ఎరువుల కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. ఉమ్మడి రాష్ట్రంలో అనుభవించినటువంటి రైతుల కష్టాలు స్వరాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ మొదలయ్యాయని చెప్పకనే చెప్పవచ్చు. యూరియా కోసం రైతులు బారులు తీరుతున్న పరిస్థితి రాష్ట్రంలో రానేవచ్చింది. సరిపడినంత యూరియా లేదని ఒక్కొక్కరికి కేవలం రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారు అధికారులు. రైతులు చేసేది ఏమీ లేక ప్రైవేట్ డీలర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురించింది. రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న ఎరువుల్లో కేంద్రం భారీగా కోత పెట్టింది. ఎంత తక్కువ ఎరువులు వాడితే అంత ప్రోత్సాహకాలు ఇస్తామంటూ స్పష్టంచేసింది. కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని భారీగా తగ్గించింది. నత్రజని, భాస్వరం, పొటాషియం,సల్ఫర్‌లకు కిలో గ్రాముకు ఇప్పుడు ఇస్తున్న సబ్సిడీకి భారీగా కోతలు పెట్టింది. 2023-24లో సబ్సిడీని తగ్గించడంతోపాటు 2023 జనవరి నుంచి ఏప్రిల్ కాలానికి సబ్సిడీని సైతం సవరించింది. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఎరువుల తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలు, ఇంధన ధరలు గణనీయంగా తగ్గడమే సబ్సిడీ కోతకు కారణమని పేర్కొంది. గత యేడాది యూరియా ధర టన్నుకు 627 డాలర్లు ఉంటే ప్రస్తుతం 339 డాలర్లుగా ఉంది. అదే విధంగా డిఎపి గత యేడాది 925 డాలర్లు కాగా, ఈ సంవత్సరం 450 డాలర్లకు తగ్గింది. నిరుడు కంటే ఈ యేడు 42 శాతం మేర తగ్గిందని చెప్పవచ్చు. డిఎపి ధర నిరుడు టన్నుకు 1030 డాలర్లకు పెరిగింది. ఫాస్పరిక్ యాసిడ్, అమోనియా ధరలు యేడాది వ్యవధిలో 35 శాతం తగ్గాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ యేడాది ఎరువులపై ఇచ్చే సబ్సిడీ నిధుల్లో కేంద్రం 22.25శాతం కోత విధించింది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రాలకు ఎరువుల కోటాను కుదించిన కేంద్రం రసాయనాల వాడకం తగ్గించాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఎంత తగ్గిస్తే అంత ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తామని తెలిపింది. అందుకే అటు కేంద్రం, ఇటు రాష్ట్రం రైతులను మోసం చేస్తుందని చెప్పొచ్చు. గత యాసంగి పంట సీజన్‌కు నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్ వంటి ఎరువులకు అక్టోబరు 1, 2022 నుండి మార్చి 31, 2023 వరకు సబ్సిడీ కింద రూ. 51,875 కోట్లను కేటాయిస్తే ఈసారి రూ. 22,303 కోట్లు కేటాయించింది. అనగా 57 శాతం కోత విధించింది. ఒకవైపు అంతర్జాతీయంగా ఎరువుల ధరలు తగ్గుతున్నప్పటికీ ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతున్నది. రైతుల్లో 95 శాతం చిన్న, సన్నకారు రైతులే ఉంటారు. వీరిపై ఎరువుల భారం పడకుండా చూసేందుకు ప్రభుత్వాలు ఎరువులను సబ్సిడీపై అందించాలి. కానీ కొన్ని సంవత్సరాలు పాలించినటువంటి కాంగ్రెస్ ఇప్పుడు పాలిస్తున్నటువంటి బిజెపి రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు. సబ్సిడీలను ఎత్తివేయడం జరిగింది.కొన్ని యేళ్లుగా దేశంలో సాగుభూమి విస్తీర్ణం పెరగడంతో వాణిజ్య పంటల సాగు కూడా పెరగడంతో రసాయన ఎరువుల వాడకం కూడా పెరిగింది. సేంద్రియ సాగును ప్రోత్సహించే పిఎం ప్రణామ్ పథకాన్ని తీసుకువచ్చి ఇందులో యాసంగి సీజన్‌కు 57 శాతం కోత విధించడం మూలాన రైతులు ఇబ్బందిపడుతున్నారు. 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై మొత్తంగా సబ్సిడీ రూ. 2.54 లక్షల కోట్లు ఉండగా, ఆర్థిక సంవత్సరం రూ.



1.75 లక్షల కోట్లకు తగ్గించినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కూడా సబ్సిడీని భారీగా తగ్గించింది. పి.ఎం ప్రణామ్ పథకం అమలు ద్వారా క్రమంగా ఎరువుల పంపిణీకి కోత పెట్టేందుకు ప్రోత్సాహిస్తుందనే ఆరోపణలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పరోక్షంగా సంకేతాలు ఇచ్చి ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సబ్సిడీ మొత్తాన్ని ఇతర అవసరాల కోసం కేటాయిస్తామని ఆశచూపింది. ఎక్కువ రాష్ట్రాలతో పోల్చినప్పుడు తెలంగాణలో భూగర్భ జలాలు పెరగడంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు కెసిఆర్ ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ చర్యలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తి బాగా పెరిగింది. గత ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ, వ్యవసాయానికి 24గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్, రైతు వేదికలు, రైతుబంధు సమితిలను ఏర్పాటు చేసి 75 సంవత్సరాల భారతదేశ చరిత్రలో 65 లక్షల మంది రైతులకు 65వేల కోట్ల రూపాయల భారీ మొత్తాన్ని పంట పెట్టుబడి సాయంగా అందించిన ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం. కాబట్టి రైతులకు కావలసినటువంటి ఎరువులను, విత్తనాలను సకాలంలో అందించి రైతులకు అన్ని విధాలుగా తోడుగా నిలిచింది. అందుకే పంట విస్తీర్ణం ఎప్పుడూ లేని విధంగా గణనీయంగా పెరిగింది. అలాగే రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రభుత్వం ముందస్తుగా మేలుకోలేదు. ముందుగానే ఎరువుల గురించి ఆలోచిస్తే రైతులకు ఈ ఇబ్బంది వచ్చేదికాదు. ఏదిఏమైనప్పటికీ కూడా లైన్లో నిలవడం గాని, చెప్పులు పెట్టి ఎరువుల కోసం ఎదురుచూడడం గత ప్రభుత్వ హయాంలో చూడలేదు. కానీ ఇప్పుడు రైతులు ఇబ్బందిపడుతున్నారు. ఇప్పుడున్న ప్రభుత్వ హయంలో బారులు తీరడం జరుగుతుంది. అందుకే అనుకూలంగా ఎరువుల వినియోగం కూడా పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచి రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పిఎం ప్రణామ్ పథకాన్ని అమలు చేస్తున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ఎరువుల ధరలు పెరుగుతున్నప్పటికీ ఆ భారాన్ని రైతులపై మోపట్లేదని, ఎరువుల ధరలు ఎంత మాత్రం పెంచట్లేదని అంటుంది కేంద్ర ప్రభుత్వం. గత యేడాదిలో ఎరువుల సబ్సిడీ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1.05 లక్షల కోట్లు కేటాయించగా రూ. 2.25 లక్షల కోట్లు సబ్సిడీ ఇవ్వాల్సి వచ్చింది. ఈ ఆర్థిక భారాన్ని తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగానే పిఎం ప్రణామ్‌ను తెరపైకి తీసుకొచ్చిందని వాదనలు వినిపిస్తున్నాయి.ఫలితంగా ఎరువుల ధరలు తగ్గడంతో రైతులకు చేరాల్సిన ఆర్థిక ప్రయోజనం కేంద్ర ఖజానాకు మళ్లుతున్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారతీయ రైతులకు ఎరువుల ఉత్పత్తులు ప్రభావితం చేస్తున్న సమయంలో ఈ కోతలు వచ్చాయి. సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ డిమాండ్‌కు తగ్గ సప్లయ్ లేక ప్రైవేట్ డీలర్లను రైతులు ఆశ్రయించి ఎక్కువ డబ్బులుపెట్టి రసాయన ఎరువులను కొంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్నటువంటి ప్రైవేట్ డీలర్లు సైతం జింక్ బస్తా లేదా ఘంట గోలీలు కొంటేనే యూరియా ఇస్తామని పెట్టడం, లేనిచో ఎక్కువ ధరకు యూరియాను మార్కెట్లో అమ్ముకోవడం చేస్తున్నారు. అందుకే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో యూరియాకు లైన్లు కట్టి నిలుచునేటువంటి పరిస్థితి దాపురించింది.కేంద్రం పెట్టినటువంటి ఆదేశాలతో రాష్ట్ర వ్యవసాయశాఖ రసాయన ఎరువులలో చర్యలు చేపట్టాలని నిర్ణయించి, పచ్చరొట్ట, కంపోస్ట్ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని భావించింది. ఇప్పుడు ఏర్పడినటువంటి ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి, సకాలంలో రైతులకు ఎరువులు అందించి, రైతులకు అన్యాయం జరగకుండా అధిక దిగుబడి వచ్చేలా ఎరువుల కొరతను అధిగమించాలని ఆశిద్దాం. ●

# వినికిడి పట్ల అవగాహన అవసరం

**రామ కిష్టయ్య సంగన భట్ల**

మాట్లాడడానికి, వినికిడికి అవినాభావ సంబంధముంది. చెవులు వినిపిస్తేనే మాటలు వస్తాయి. మనకు వినిపించే శబ్దాలు మెదడులోకి వెళ్లి నిక్షిప్తం అవుతాయి. ఆయా మాటలను వినటం, వాటిని అనుకరించడం ద్వారానే మాటలు నేర్చుకుంటామనే సంగతి చాలా మందికి తెలియదు. పుట్టిన వెంటనే ఏడుపుతోపాటు చుట్టుపక్కల శబ్దాలనూ వినటం జరుగుతుంది. తద్వారా పరిసరాలను, ప్రపంచాన్ని అర్థం చేసుకోవటం మొదలెడతాం.మాటలు రావడానికి వినికిడి అత్యంత కీలకం. అన్నింటికీ వినికిడే మూలం. వినికిడి లేకపోతే జీవితమే నిశ్శబ్దంగా మారిపోతుంది. దీన్ని సకాలంలో గుర్తించలేకపోవడం మూలంగానే ఎంతోమందిచెవిటి, మూగ పిల్లలుగా మిగిలిపోతుండటం విషాదం. పిల్లలు తల్లి కడుపులో ఉండగానే 16 వారాల గర్భం సమయంలోనే శబ్దాలను వినగలుగుతారు. పుట్టిన వెంటనే తల్లి గొంతును గుర్తించగలుగుతారు కూడా.అయితే కొందరుపిల్లలకు పుట్టుకతోనే వినికిడి లోపం ఉంటుంది.కొందరికి మాటలు వచ్చిన తర్వాత రకరకాల సమస్యలతో వినికిడి దెబ్బతినొచ్చు. దురదృష్టవశాత్తు మనదేశంలో ప్రతివెయ్యి శిశువుల్లో 5-6మంది వినికిడి లోపంతో పుడుతున్నారని వీరిలో తీవ్ర వినికిడి లోపం గలవారు 1-2 మంది ఉంటున్నారని అంచనా. గర్భిణులు వేసుకొనే కొన్నిరకాల యాంటీబయాటిక్ మందులతోనూ పిల్లల్లో వినికిడి లోపం తలెత్తొచ్చు. పుట్టిన వెంటనే ఏడ్వకపోవటం వల్ల మెదడుకు తగినంత ఆక్సిజన్ అందక మాటలు, వినికిడికి సంబంధించిన భాగాలు దెబ్బతినవచ్చు. వినికిడి లోపానికి దారితీయొచ్చు. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 46.6 కోట్ల మంది పిల్లలు, పెద్దలు 110కోట్ల మంది యువత వినికిడి లోపంతో బాధపడుతున్నారు. దీంతో ఎంతో మంది శారీరకంగా, మానసికంగా సామాజికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. వినికిడి లోపాన్ని సరిదిద్దడానికి ఇప్పుడు మంచి చికిత్సలు, సాధనాలు అందుబాటులో ఉంటున్నాయి.సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే చాలావరకు ఇబ్బందుల పాలుకాకుండా చూసుకోవచ్చు. అందువల్ల వినికిడి లోపం గురించి తెలుసుకొని ఉండటం, అవగాహన కలిగుండడం ప్రతి ఒక్కరిబాధ్యత. పుట్టిన వెంటనే శ్రవణ పరీక్ష చేయడం ద్వారా సమస్యను ముందే గుర్తించే వీలుంది. అవసరమైన చికిత్స చేయడానికి వీలుంటుంది. ప్రతి శిశువుకూ పుట్టిన వెంటనే వినికిడి పరీక్ష చేయించాలి. ప్రతి బిడ్డకూ పుట్టగానే ఆటోఎకోస్టిక్ ఎమిషన్ పరీక్ష చేసి, వినికిడి సామర్థ్యాన్ని గుర్తించడం తప్పనిసరి.సమస్య 30డెసిబెల్స్ కన్నా ఎక్కువ ఉంటే వినికిడి లోపం ముప్పు ఉందనే అర్థం. ఇలాంటి వారికి బ్రెయిన్‌స్టెమ్ ఎవకోడ్ రెస్పాన్స్ ఆడియోమెట్రీ పరీక్ష ద్వారా వినికిడి లోపం ఎంతఉందని తెలుసుకోవాల్సి ఉంటుంది.తీవ్రతను బట్టి చికిత్స తీరు తెన్నులను నిర్ధారిస్తారు. వినికిడి లోపాన్ని ముందే గుర్తించి వినికిడి సాధనాలను, కాక్లియర్ ఇంప్లాంట్లను అమర్చగలిగితే వీరిని అందరి పిల్లలా ఎదిగేలా చేయొచ్చు. చక్కటి జీవితాన్ని అందించవచ్చు. వినికిడి లోపం ఒక మాదిరిగా ఉన్న పిల్లలకు వినికిడి సాధనాలు బాగా ఉపయోగపడతాయి.ఇవి శబ్దాలు పెద్దగా వినిపించేలా చేస్తాయి.అనంతరం పిల్లలకుస్పీచ్ థెరపీ చేయడం ద్వారా మాటలు బాగా వచ్చేలా చేయొచ్చు సమస్యనుఎంత త్వరగాగుర్తించి చికిత్సచేస్తే అంత త్వరగామాటలు వస్తాయి. తీవ్రం,మరీ తీవ్ర సమస్య గలవారికి కాక్లియర్ ఇంప్లాంట్‌ను అమర్చాల్సి ఉంటుంది. వీరికి ఆడిటర్ వెర్బల్ థెరపీ కూడా అవసరం. శబ్దాలు వినిపించడం,అవి మెదడులో నిక్షిప్తమయ్యేలా చూడడం, తిరిగి మాట్లాడేలా చేయడం దీనిలోని ముఖ్యాంశం. దీన్ని కూడా వీలైనంత త్వరగానే చేయాలి. ఆలస్యమైనకొద్దీ మాటల స్పష్టత దెబ్బతినే ప్రమాదముంది. వయసు తోపాటు వచ్చే మార్పుల్లో ఎలాంటి తేడా కనిపించినా వినికిడి లోపాన్ని అనుమానించాల్సి ఉంటుంది. మళ్లీ మళ్లీ చెప్పమని అడుగుతుండడం, టీవీసౌండ్ పెంచుతుండటం,చదువులో వెనుకబడిపోతుండడం, ప్రవర్తన సమస్యలు కనిపిస్తుండటం, చెవిలో చీము కారుతుండటం, చెవి నొప్పితో జ్వరం వంటివి ఉన్నా వినికిడి లోపాన్ని అనుమానించాలి. భారత ప్రభుత్వం 2000 ఫిబ్రవరి 14న శబ్దకాలుష్యం చట్టం తీసుకువచ్చింది.నిశ్శబ్దప్రాంతాల్లో వైద్యశాలలు, విద్యాసంస్థలు, న్యాయస్థానాల వద్ద వాటికి వంద మీటర్ల దూరం వరకూ నిశ్శబ్ద జోన్లుగా ప్రభుత్వం తీర్మానించింది. ●

# గాజాలో నరమేధాన్ని నిలువరించాలి

**జె.జె.సి.పి బాబూరావు**

గత ఐదు నెలలుగా ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజానీకంపై నరమేధాన్ని నిరాటంకంగా కొనసాగిస్తూనే ఉంది. గాజాలో భీకరపోరు సాగిస్తూ భారీగా పౌర మరణాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే ఉంది. యుద్ధ నేరాలకు పాల్పడుతోంది.యావత్ ప్రపంచం ఆక్షేపిస్తున్నా కూడా ఏకపక్షంగా ముందుకెళుతోంది. హమాస్ అంతమే లక్ష్యమని మారణహోమాన్ని సమర్థించుకుంటోంది. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద బాంబుదాడులతో నేడు గాజా ఒక 'మృత్యుకూపం'గా మారిపోయింది. లక్షలాది మంది ప్రజానీకం అనేక సమస్యలతో విలవిల్లాడుతుండడం హృదయవిదారకం. శాంతిభద్రత పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కడు విషాదకరం. గాజాలో 2023, అక్టోబరు7 నుండి నేటి వరకు ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 30వేల మందికిపైగా పాలస్తీనియన్ ప్రజలు చనిపోగా 70వేల మందికిపైగా ప్రజలు గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మాదానికి నిదర్శనంగా నిలుస్తుంది. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు, బాలలు ఉండడం గమనార్హం. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద క్రూరత్వాలకు గాజా ప్రజలు బలికావడం కడు విషాదకరం. గాజాలో చాలా మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అనేకం మంది ప్రజలు తప్పిపోయారు. గాజా స్ట్రిప్ అంతటా తీవ్రమైన పోషకాహార లోప సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. గాజా భూభాగం చాలావరకు నాశనం చేయబడింది. ఇప్పుడు అంతిమంగా గాజా డెత్‌జోన్‌గాను మారింది అని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఒ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఆవేదనను వ్యక్తం చేయడం గమనార్హం. అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ మరింతగా పేట్రేగిపోయి గాజాను 'డెత్‌జోన్'గా మార్చడం అత్యంత హేయమైన చర్యగా పేర్కొనవచ్చు. ఈ రకంగా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో రగిలిపోతూ గాజాను 'డెత్‌జోన్'గాను మార్చడం ఏమాత్రం సహేతుకం కాదు. ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం మూలంగా నేడు గాజాలో పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉన్నాయి. అక్కడ సాగుతున్న విధ్వంసకాండ వల్ల మరణాలు ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్నాయి. ఈ యుద్ధం సరిహద్దులు దాటి కూడా విస్తరిస్తోంది. అంతిమంగా గాజాలో సాగుతున్న నరమేధం చిన్నాభిన్నమైన ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్తుంది అని ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటానియో గుటెరస్ మ్యునిక్ భద్రతా సమావేశంలో ప్రస్తావించడం గాజా కడు దుర్భర పరిస్థితులకు అద్దం పడుతుంది అని చెప్పవచ్చు. ఇజ్రాయిల్ యుద్ధం నుండి వెనక్కు తగ్గకపో



వడంతో మిలియన్ల మంది శరణార్థులు తీవ్ర విపత్తుకర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావడం కడువిచారకరం. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలి అని కోరుతూ ఇటీవల అరబ్ దేశాల మద్దతుతో అల్జీరియా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మండలిలోని మెజార్టీ దేశాలు బలపరచగా అమెరికా తన వీటో అధికారాన్ని ఉపయోగించి అడ్డుకోవడం అంతర్జాతీయ సమాజాన్ని తీవ్ర నిరాశకు గురి చేసింది అని చెప్పవచ్చు. ఈ రకంగా అమెరికా వైఖరి అంతిమంగా అంతర్జాతీయ వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బకొట్టింది అని చెప్పవచ్చు. ఒక రకంగా ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధంలో అమెరికా కూడా ఒక పాత్రధారి అని నిస్సందేహంగా చెప్పవచ్చు.అమెరికా వీటో చర్యను ఫ్రాన్స్, నార్వే, రష్యా, ఖతార్, సౌదీ అరేబియా, ఈజిప్టు, సిరియా, జోర్డాన్, తదితర దేశాలు తీవ్రంగా విమర్శించడానికి స్పష్టంగా గమనించవచ్చు. యుద్ధోన్మాదాన్ని నరనరాన జీర్ణించుకున్న బైడెన్ ప్రభుత్వం.భద్రతా మండలిలో ఈ తీర్మానాన్ని అడ్డుకోవడం ద్వారా తన యుద్ధోన్మాద రక్కసిని బహిర్గతపరచుకుంది అని చెప్పవచ్చు. గాజాపై ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధం ప్రకటించినప్పటి నుండి కాల్పుల విరమణ తీర్మానాన్ని అమెరికా ఇలా అడ్డుకోవడం ఇది మూడవసారి కావడం గమనార్హం. ఐక్యరాజ్యసమితి 1945లో స్థాపించబడినప్పటి నుండి భద్రతామండలి నుండి ఇజ్రాయిల్‌ను రక్షించడానికి యునైటెడ్ స్టేట్స్ 40కంటే ఎక్కువసార్లు వీటోను ఉపయోగించడాన్ని సైతం సునిశితంగా గమనించవచ్చు. కాల్పుల విరమణని పాటించి నరమేధాన్ని ఆపాలి అని అంతర్జాతీయంగాను ఒత్తిడి వస్తున్ననూ కూడా వాటన్నింటిని తోసిపుచ్చుతూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దుందుడుకుగా వ్యవహరించడం ఏమాత్రం సరైనది కాదు.ఆవిధంగా ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు ఒకపక్క యుద్ధాన్ని కొనసాగిస్తూనే మరోపక్క యుద్ధానంతర ప్రణాళిక ప్రతిపాదించి వెస్ట్‌బ్యాంక్, గాజా, జోర్డాన్ పశ్చిమ భాగం తమ ఆధీనంలోకి వస్తాయి అని,గాజా-ఈజిప్టు సరిహద్దులోనూ ఇజ్రాయెల్ ఉనికిఉంటుంది అని, ఐరాస నేతృత్వంలోని పాలస్తీనా శరణార్థి ఏజెన్సీని కూడా మూసివేయాలి అని ప్రతిపాదించడం తద్వారా పాలస్తీనాను ప్రత్యక్ష దేశంగా గుర్తించేందుకు నిరాకరిస్తున్నాడు అని చాలా స్పష్టంగా వెల్లడి అవుతుంది అని చెప్పవచ్చు. పాలస్తీనా రాజ్యం ఏర్పాటును అడ్డుకునేందుకే నెతన్యాహు ప్లాన్‌చేసినట్లు పాలస్తీనాఆథారిటీ సైతంపేర్కొనడాన్ని స్పష్టంగా గమనించవచ్చు. గాజాలో మానవ హననానికి స్వస్తిపలకాలి అని అంతర్జాతీయ న్యాయస్థానం ఇజ్రాయిల్‌ను ఆదేశించిననూ ఆ దేశాన్ని పెడచెవిన పెట్టడం ఏమాత్రం సరైనదికాదు. పాలస్తీనా ప్రజలపై అన్యాయంగా నరమేధానికి పాల్పడుతూ దురాక్రమిస్తున్న ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని నిలువరించే లక్ష్యంగా ఇజ్రాయిల్‌కు మద్దతిచ్చే పశ్చిమ దేశాలపై ఒత్తిడిని పెంచేవిధంగా అంతర్జాతీయస్థాయిలో నిరసనలు చేపట్టడం యుద్ధ విరమణకు ఒక గొప్ప ముందడుగుగా చెప్పవచ్చు. ఏదిఏమైననూ అంతిమంగా గాజాలో నరమేధాన్ని నిలువరించేంత వరకు అంతర్జాతీయంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు నిరవధికంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. ●

# అంతటా 'మోడీకా పరివార్' ప్రచారం

## తామంతా ప్రధాని కుటుంబమే అన్న కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ, మార్చి 4:** ప్రధాని మోడీని ఉద్దేశించి ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి నేతలంతా ఏకమయ్యారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు అండగా నిలిచారు. బిజెపి నేతల ఎక్స్ (ట్విటర్) ఖాతాల్లో ఇప్పుడు 'మోడీ కా పరివార్' అనే పదం ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఆర్జేడి అధినేత, బిహార్ మాజీ సిఎం లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణమయ్యాయి. ఇంతకీ ఏం జరిగిదంటే..? బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ చేపట్టిన 'జన విశ్వాస యాత్ర'లో ఆయన తండ్రి లాలూ మాట్లాడుతూ ప్రధాని మోడీపై అనుచిత




వ్యాఖ్యలు చేశారు. 'ప్రధానికి కుటుంబం లేదు. అందుకే వారసత్వ, కుటుంబ రాజకీయాలపై విమర్శలు చేస్తున్నారు' అని అన్నారు. దీనికి బిజెపి నేతలు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ వంటి అగ్రనేతలతో సహా పలువురు తమ ఖాతాల్లో 'మోడీ కా పరివార్' అనే పదాన్ని జోడించారు. తామంతా మోడీ కుటుంబమే అంటూ ఆయనకు అండగా నిలిచారు.

2019 ఎన్నికల ముందు కూడా ఈ తరహాలో బిజెపి నేతలు స్పందించారు. అప్పట్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ.. 'కాపలాదారు ఓ దొంగ' అంటూ ప్రధాని మోడీని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానికి కౌంటర్‌గా కమలం పార్టీ నేతలంతా 'మై భీ చౌకీదార్' (మేం కూడా కాపలాదారులం) అంటూ తమ సోషల్ మీడియా బయోల్లో మార్పులు చేశారు.

ఇదిలా ఉంటే.. లాలూ ప్రసాద్‌యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోడీ స్పందించిన సంగతి విదితమే. '140 కోట్ల మంది భారతీయులు నా కుటుంబే. కోట్లాది మంది తల్లులు, కుమార్తెలు, సోదరీమణులు.. వీరంతా నా కుటుంబసభ్యులే. దేశంలోని ప్రతీ పేదవ్యక్తి నా కుటుంబమే. ఎవరూ లేనివారికి మోడీ ఉన్నారు. మోడీకి వారంతా ఉన్నారు. 'మేరా భారత్ - మేరా పరివార్' అనే భావనతోనే నేను జీవిస్తున్నా' అంటూ దీటుగా బదులిచ్చారు.

## కోర్టులో లొంగిపోయిన సీనియర్ నటి జయప్రద



**లక్నో, మార్చి 4:** సీనియర్ నటి బిజెపి మాజీ ఎంపి జయప్రద ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ కోర్టులో లొంగిపోయారు. గత ఎన్నికల సమయంలో ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించారంటూ జయప్రదపై రెండు కేసులు నమోదయ్యాయి. అయితే ఈ కేసుల విచారణకు ఆమె హాజరు కాలేదు. పలుమార్లు ఆమెకు కోర్టు నోటీసులు, నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ ఆమె స్పందించలేదు. దీంతో ఫిబ్రవరి 27న ఆమెకు సిఆర్పీసి 82 కింద మరో నాన్ బెయిలబుల్ వారెంట్‌ను రాంపూర్‌లోని ఎంపి, ఎమ్మెల్యే కోర్టు జారీ చేసింది. ఆమె ఎక్కడున్నా వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. జయప్రద పరారీలో ఉన్నట్లు కోర్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో జయప్రద కోర్టులో లొంగిపోయారు.

# ఢిల్లీలో మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి

## బడ్జెట్‌లో ప్రకటన

**న్యూఢిల్లీ, మార్చి 4:** ఢిల్లీ ఆర్థిక మంత్రి ఆతిశీ సోమవారం 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' పథకాన్ని ప్రకటించారు. దీనికింద 18 యేళ్లు నిండిన మహిళలకు ప్రతినెలా రూ.వెయ్యి అందించనున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రత్యేకంగా రూ.2వేల కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. 2024-25కుగానూ బడ్జెట్ ప్రవేశపెడుతూ ఈ ప్రకటన చేశారు. మొత్తం రూ.76వేల కోట్ల వార్షిక పద్దును అసెంబ్లీ ముందుంచారు. తమ ప్రభుత్వం రామ రాజ్యం ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందిం దన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో 'బిజినెస్ బ్లాస్టర్స్' అనే పథకాన్ని విశ్వవిద్యాలయాలు, ఐటిఐలకూ విస్తరిస్తున్నట్లు ఆతిశీ ప్రకటించారు. ఇప్పటివరకు దీన్ని స్కూళ్లలో మాత్రమే అమలు




చేస్తున్నారు. జి20 సన్నాహాల్లో భాగంగా గత యేడాది ప్రభుత్వం మొత్తం తొమ్మిది పథకాలను ప్రవేశపెడుతూ రూ.78,800 కోట్ల బడ్జెట్‌ను ప్రకటించింది. అంతకుముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఈ మొత్తం వరుసగా రూ.75,800 కోట్లు, రూ.69వేల కోట్లుగా ఉంది. గత యేడాది ఆర్థిక శాఖ బాధ్యతలు చేపట్టిన ఆతిశీ తొలిసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆమె విద్యాశాఖ మాజీ మంత్రి మనీశ్ సిసోడియా, ఆరోగ్య శాఖ మాజీ మంత్రి సత్యేందర్‌జైన్‌ను గుర్తు చేసుకున్నారు. విద్య, ఆరోగ్య రంగాలకు ఒక రూపునివ్వడంలో వారు విశేషంగా కృషి చేసినట్లు తెలిపారు. విద్యారంగానికి తాజా బడ్జెట్‌లో రూ.16,396 కోట్లు కేటాయించారు. ఆరోగ్యశాఖకు రూ.8,685 కోట్లు ప్రకటించారు. సాంఘిక సంక్షేమం, మహిళ-శిశు అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ, ఒబిసి విభాగాలకు రూ.6,216 కోట్లు, ఢిల్లీ జల బోర్డుకు రూ.7,195 కోట్లు కేటాయించారు. ఢిల్లీలో ఓటు ఉండి ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందని మహిళలకు మాత్రమే 'ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' వర్తిస్తుందని ఆతిశీ స్పష్టం చేశారు. అలాగే ఆదాయ పన్ను చెల్లింపుదారులూ ఈ కొత్త పథకం ద్వారా లబ్ధి పొందలేరని తెలిపారు. ఈ యేడాది జనవరిలో వెలువడిన తుది ఓటర్ల జాబితా ప్రకారం ఢిల్లీలో 67,30,371 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

# హైకోర్టు స్థలంలో ఆప్ కేంద్ర కార్యాలయం

## జూన్ నాటికి ఖాళీచేయాల్సిందేనన్న సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 4:** ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలోని కేంద్ర కార్యాలయాన్ని వెంటనే తరలించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పార్టీ కేంద్రకార్యాలయం ఉన్న స్థలం హైకోర్టుకు కేటాయించిందని, జూన్15వ తేదీలోపు ఖాళీచేయాలని సూచించింది. ఒకవిధంగా చెప్పాలంటే ఆప్ హైకోర్టు స్థలాన్ని కబ్జాచేసినట్లుగానే భావించాల్సి ఉంటుందని, లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా జూన్‌వరకూ గడువు ఇస్తున్నట్లు వెల్లడించింది. ప్రత్యామ్నాయ స్థలం కోసం ఆమ్ ఆద్మీపార్టీ కేంద్ర భూమి అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని కోరింది. నాలుగువారాల్లోపు ఎల్‌అండ్ డిఒ కార్యాలయం కూడా ఆప్ దరఖాస్తునుపరిశీలించి తన నిర్ణయాన్ని తెలియజేయాలని కూడా చెపుతామని జస్టిస్ వైవిచంద్రచూడ్, జెబిపార్థీవాలా, మనోజ్‌మిశ్రాలతోకూడిన బెంచ్ స్పష్టంచేసింది. ఆభూమిలో ఇప్పటికీ కొనసాగేందుకుఆమ్ ఆద్మీపార్టీకి ఎలాంటి హక్కులు లేవని స్పష్టం చేసింది. ఫిబ్రవరిలో కోర్టు ఆప్ తమ భూమిని కబ్జాచేసినట్లు గుర్తించామని ఢిల్లీ హైకోర్టు విస్తరణ ప్రాజెక్టుకోసం ఈ స్థలాన్ని కేటాయించారని, అదనపు కోర్టు గదులు నిర్మించేందుకు నిర్ణయించారు. రౌస్ అవెన్యూ




కోర్టుకోసం కేటాయించిన స్థలం మౌలికవనరుల వేదికలను ఎలా తమ అధీనంలోకి తీసుకుంటారని,దేశవ్యాప్తంగా న్యాయవ్యవస్థ మౌలిక వనరులపైనా పరిశీలన చేస్తామని న్యాయ మూర్తులు పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులతో గతనెల 15వ తేదీ సమావేశం కూడా నిర్వహించింది. రెండునెలల్లోపు ఆ స్థలాన్ని ఖాళీచేస్తామని కూడా ప్రకటించింది. ప్రత్యామ్నాయ స్థలంచూపిస్తే వెంటనే ఖాళీచేస్తామని కూడా పార్టీపరంగా ప్రకటించింది. ఎవ్వరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోలేరని, ఒక రాజకీయ పార్టీ ఎలా ఇలా స్థలంలో కొనసాగుతుందని, అన్ని ఆక్రమణలను కూడా తొలగించాల్సిందేనని స్పష్టంచేసింది. హైకోర్టుకు వెంటనే ఈ స్థలాన్ని అప్పగించాలని, ప్రజాప్రయోజనాలకు ఈస్థలం వినియోగంలోకి రావాలని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు. అన్ని సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పిడబ్ల్యుడి కార్యదర్శి, ఆర్థికశాఖ కార్యదర్శులు హైకోర్టు రిజిస్ట్రార్‌జనరల్‌తో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని ఆదేశించారు. సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా ఈ సందర్భంగా ఆప్‌కు ప్రత్యామ్నాయ స్థలం ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. ఖాళీచేయాలంటే చేయమనండి మళ్లీ ఈ షరతులేమిటని ప్రశ్నించారు. దేశ రాజధానిలో ఆరు జాతీయ పార్టీలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించిందని, ఆప్ కూడా స్థలం పొందే హక్కు ఉందని పార్టీ తరపున వాదించిన అభిషేక్‌మనుసింఘ్వి స్పష్టంచేసారు. అంతకుముందు వాదనల్లో సర్వోన్నత న్యాయస్థానం ఢిల్లీప్రభుత్వ వైఖరిని తప్పుపట్టింది. 2021 మార్చినెలలోనే మూడునాలుగుప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేసామని, అయితే వీటికి నిధులు విడుదల కావాల్సి ఉందన్నారు.

# ఉదయనిధి స్టాలిన్‌పై సుప్రీం కోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ,మార్చి4:**తమిళనాడు మంత్రి ఉదనియధి స్టాలిన్‌పై సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల కేసుకు సంబంధించిన ఆయన వేసిన ఓ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపింది కోర్టు. ఆ సమయంలో ఆయన తీరును తీవ్రంగా తప్పుబట్టిన సర్వోన్నత న్యాయస్థానం..పరిణామాలు ఎలా ఉంటాయో తెలిసి కూడ అలా మాట్లాడడం ఏంటి? అని ప్రశ్నించింది.తమిళనాడు సహా దేశ వ్యాప్తంగా ఆరు రాష్ట్రాలోలన తన వ్యాఖ్యలపై నమోదైన కేసులన్నింటిని ఒకేచోట విచారించేందుకు అనుమతించాలంటూ ఉదయనిధి స్టాలిన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే స్టాలిన్ పిటిషన్‌పై విచారణ చేపట్టి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన బెంజ్ ఉదనిధి స్టాలిన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది.



'రాజ్యంగం మీకు అందించిన ఆర్టికల్ 19(1)(ఎ)ను మీరే అగౌరవపర్చుకున్నారు. అలాగే.. ఆర్టికల్ 25 మతస్వేచ్ఛను కూడా మీరే ఉల్లంఘించుకు న్నారు. ఇప్పుడు మీ హక్కును రక్షించాలనంటూ మీరు ఆర్టికల్ 32 ప్రకారం హక్కులు భంగం కలిగినే సుప్రీం కోర్టును ఆశ్రయించడం.మీరు చేసిన వ్యాఖ్యలకు ఎలాంటి పరిణామాలు ఉంటాయో మీకు తెలియందా. మీరు సామాన్యులే కాదు. మీకు ఒక మంత్రి జరగబోయే పరిణామాలన్నీ కూడా మీకు తెలిసే ఉంటుంది' అని మందలించింది.ఎఫ్ఐఆర్‌లను ఒకే చోట విచారించే అంశంపై ఆయా రాష్ట్రాల హైకోర్టులను ఆశ్రయించాలని ఉదయనిది స్టాలిన్ తరఫు వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వికి బెంచ్ సూచించి. అయితే..సింఘ్వి వాదనలు విని పిస్తూ.. ఇప్పటికే ఆయా హైకోర్టులను ఆశ్రయించామని గతంలో అమిష్ దేవగన్, అర్నాబ్ గోస్వామి, సుపూర్‌శర్మ,మొహహమ్మద్ జుబెర్' కేసుల్లో నిందితు న్యాయస్థానాలు ఊరట కలిగించే అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఉదయనిది స్టాలిన్ పిటిషన్ పరిశీలిస్తామని చెబుతూ మార్చి 15కి వాయిదా వేసింది సుప్రీం కోర్టు.

# తమిళనాడులో రెండు స్కూళ్లకు బాంబు బెదిరింపులు

**కోయంబత్తూరు, మార్చి 4:**పద్మశేషాస్త్రి బాలభవన్ మిల్లీనియమ్ స్కూలుకు బాంబు బెదిరింపు వచ్చిందని పోలీసులు తెలిపారు. వాడవల్లి ప్రాంతంలో ఉన్న పిఎస్‌బిబి స్కూలుతోపాటు మదిపక్కమ్‌లో ఉన్న మరో ప్రైవేటు స్కూలుకు కూడా బాంబు బెదిరింపు వచ్చిందని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఆదివారంరాత్రి పిఎస్‌బిబి మిల్లీనియమ్ స్కూలుకు ఈమెయిల్‌ద్వారా ఈ బెదిరింపు వచ్చింది. ఇదే ఈమెయిల్‌లో రెండో పాఠశాల పేరును కూడాప్రకటించింది. పిఎస్‌బిబి స్కూలుకు ఇటీవలి కాలంలో రెండోసారి బాంబు బెదిరింపు హెచ్చరికలు వచ్చాయి. కోయంబత్తూరుపోలీసులు ఇందుకోసం స్కూలు ప్రాంతానికి ఒక ప్రత్యేక బృందాన్ని పంపించారు. తెల్లవారుఝామున రెండు గంటలనుంచి కూడా తనిఖీలుప్రారంభించారు. అయితే ఎలాంటి అనుమానిత వస్తువులు లభించలేదు. ఈ సంఘటనతో విద్యార్థులు, తల్లితండ్రులు కూడా భయాందోళనలకు లోనయ్యారు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయి. 11వ తరగతి పరీక్షల సందర్భంగా ఇప్పటికే విస్తృత తనిఖీలుచేస్తున్నారు. గతనెలలో కూడా పరీక్షల సమయంలోనే 13 స్కూళ్లకు బాంబు బెదిరింపులు ఈమెయిళ్లద్వారానే వచ్చాయి. పోలీస్




బృందాలు, బాంబు తనికీ స్క్వాడ్‌లు పోలీస్ జాగిలాలను కూడా పాఠశాలలకు పంపించి తనిఖీలు చేయించారు. తర్వాత ఇది కేవలం బోగస్ బెదిరింపు కాల్ అని తేలింది. అయితే గ్రేటర్‌చెన్నై పోలీస్‌సైబర్‌క్రైమ్ విభాగంలో ఇందుకు సంబంధించి కేసును నమోదు చేసారు.

# తృణమూల్ కాంగ్రెస్‌కు 'తపస్‌రాయ్' గుడ్‌బై!

**కలకత్తా, మార్చి 4:** మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బత గిలింది. ఆ పార్టీ సీనియర్ నేత 'తపస్ రాయ్' ఈ రోజు లోక్‌సభ ఎన్నికల షెడ్యుల్ ప్రకటనకు ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. జనవరిలో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ తన నివాసంపై దాడి చేసినప్పుడు పార్టీనాయకత్వం తనకు అండగా నిలవలేదని, పార్టీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.తపస్‌రాయ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, తన రాజీనామాను అసెంబ్లీ స్పీకర్‌కు సమర్పించానని,ఇప్పుడు నేను 'ఫ్రీబర్డ్' అని అన్నారు.తపస్ రాయ్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన బీజేపీలో చేరతారా? లేదా మరేదైనా ప్రతిపక్ష పార్టీలో చేరతారా అనే దానిపై తీవ్రమైన ఊహాగానాలు వస్తున్నాయి.

# ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌కు కేన్సర్!

## ఆదిత్యఎల్-1 ప్రయోగించిన రోజునే ఆయన రుగ్మత వెల్లడైనట్లు సమాచారం



**శ్రీహరికోట (తడ), మార్చి 4 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ ఎస్. సోమనాథ్ క్యాన్సర్ బారిన పడ్డారా ? ప్రసార మాధ్యమాలలో సోమవారం ఈ ఆసక్తికర సంఘటన వెలుగులోకి వచ్చింది. గత ఏడాది సెప్టెంబర్ 2న శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని ప్రయోగించిన రోజే సోమనాథ్‌కు క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు చెప్పున్నారు. తొలి సోలార్ మిషన్ చేపట్టిన రోజు సోమనాథ్ ఆరోగ్య సమస్యలతో చెన్నైకి వెళ్లి అక్కడ స్కానింగ్ చేయించుకున్నట్లు సమాచారం. ఆయన కడుపులో కణితి పెరిగినట్లు డాక్టర్లు తెలిపారని, రెండు రోజుల్లో నిర్ధారణ కావడంతో నెలరోజుల వ్యవధిలో ఆపరేషన్ కీమో థెరపి చేయించుకున్నట్లు సోమనాథ్ ఇటీవల తన సొంత మళయాళ ప్రాంతానికి చెందిన తార్మాక మీడియా హౌస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అయితే ఆదిత్య ఎల్1 ప్రయోగం తర్వాత సోమనాథ్ ఆరోగ్యం కొంత దెబ్బతిన్నట్లు ఇస్రో వర్గాల్లో ప్రచారం ఉంది. అధికారికంగా ప్రస్తుతం ఆయనే నిర్ధారించారు. గత ఏడాది ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 ప్రాజెక్టు ప్రారంభం అనంతరం అనేక రోజుల పాటు ఆ పరిశోధనలతో ఒత్తిడికి గురైన సమయంలోనే సోమనాథ్ ఆరోగ్యం దెబ్బతిన్నట్లు పేర్కొంటున్నారు. అప్పట్లో ఆయన అనేక ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. చంద్రయాన్-3 ప్రపంచ రికార్డు సాధించడం, అనంతరం ఆదిత్య ఎల్1, ఇతర రాకెట్ల ప్రయోగాలను విజయవంతంగా చేపట్టిన ఇస్రో ఛైర్మన్ ఈ సంచలన నిజాన్ని ఇప్పుడు ప్రస్తావించారు. తమిళనాడులో మరో రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన అనంతరం భారీ ఇస్రో ప్రాజెక్టులకు శ్రీకారంచుడుతున్న సమయంలో ఇస్రో వర్గాల్లో ఇది కలకలం రేపింది. ఆయన ప్రస్తుతానికి కోలుకున్నారని, అయితే పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతులు కావాలని దేశ ప్రజలు కూడా ఆశిస్తున్నారు.

# అమెరికాలో విచక్షణా రహితంగా కాల్పులు: నలుగురు మృతి

**వాషింగ్టన్,మార్చి 4:** అమెరికాలోని కాలిఫోర్నియాలో బహిరంగంగా జరుపుకుంటున్న వేడుకగుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో నలుగురు మృతి చెందారు.మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసుల వివరాల ప్రకారం సెంట్రల్ కాలిఫోర్నియాలోని కింగ్ సిటీలో ఏర్పాటు చేసిన ఓ అవుట్‌డోర్ పార్టీకి పలువురు హాజరయ్యారు. అంతలోనే ముసుగులు ధరించి, కారులో చేరుకున్న ముగ్గురు దుండగులు ఒక్కసారిగా వారిపై కాల్పులకు తెగబడ్డారు.ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు.తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఓ మహిళ మృతిచెందారు. అనంతరం దుండగులు అదే కారులో పరారయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. నిందులను పట్టుకునే దిశగా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# నిక్కీ హేలీకి తొలి విజయం

## డిసి ప్రైమరీలో ట్రంప్‌పై గెలుపు

**వాషింగ్టన్, మార్చి 4:** అమెరికాలో రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న భారత సంతతి నాయకురాలు నిక్కీ హేలీ ఎట్టకేలకు తొలి విజయం సొంతం చేసుకున్నారు. డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా ప్రైమరీ ఎన్నికల్లో ఆమె గెలుపొందారు. దీంతో రేసులో దూసుకుపోతున్న డొనాల్ట్‌ట్రంప్ విజయ పరంపరకు బ్రేక్ పడినట్లయింది. అయితే ఆయన్ను అధిగమించడానికి వచ్చే మంగళవారం జరగనున్న పలు ప్రైమరీల్లో నిక్కీ భారీ గెలుపు నమోదు చేయాల్సి ఉంటుంది. సొంత రాష్ట్రమైన దక్షిణ కరోలినాలోనూ నిక్కీ ఓడిపోయిన విషయం తెలిసిందే. అయినప్పటికీ రేసు నుంచి వైదొలగడానికి నిరాకరించారు. ఓ వైపు ట్రంప్ ఆధిపత్యం కొనసాగుతున్నప్పటికీ ఆయనకు ప్రత్యామ్నాయం తానేనంటూ నిక్కీ ప్రచారం చేస్తున్నారు. డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియా డెమొక్రాట్లకు కంచుకోట. అక్కడ నమోదిత రిపబ్లికన్ల సంఖ్య 23,000 మాత్రమే. 2020లో అధ్యక్షుడు జో బైడెన్ తమ పార్టీ ప్రైమరీలో 92



శాతం ఓట్లు పొందారు. మరోవైపు ట్రంప్ మసోరి, మిషిగన్, ఐడహో ప్రైమరీల్లోనూ నిక్కీపై ఘన విజయం సాధించారు. ఆయన నెగ్గిన ప్రతినిధుల సంఖ్య 244కు చేరుకుంది. హేలీ ఖాతాలో 24 మంది మాత్రమే ఉన్నారు. నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా నిలవాలంటే 1,215 మంది ప్రతినిధులను సొంతం చేసుకోవాలి. ప్రస్తుతం ట్రంప్ దూకుడు చూస్తుంటే ఈ సంఖ్యను ఆయన మంగళవారం జరిగే 15 రాష్ట్రాల ప్రైమరీల్లో సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ పదవీ స్వీకారం

**ఇస్లామాబాద్,మార్చి 4:** పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేశధ్యక్షుడు అరిఫ్ అల్వీ ఆ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి నవాజ్ షరీఫ్, మాజీ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, పీపీపీ ఛైర్మన్ బిలావాల్ భుట్టో హాజరయ్యారు. అధ్యక్ష భవనంలో ఈ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.



పీఎంఎల్-ఎన్,పీపీపీ మధ్య అధికారం కోసం డీల్ జరిగిన తర్వాతే ప్రధానికిగా షెహభాజ్ ప్రమాణం చేశారు.కొత్తగా దేశాధ్యక్ష బాధ్యతలను అసిఫ్ అలీ జర్దారి చేపట్టనున్నారు. గతంలోనూ షెహబాజ్ పాక్ ప్రధానిగా చేశారు. ఏప్రిల్ 2022 నుంచి ఆగస్టు 2023 వరకు ఆయన తొలిసారి ప్రధాని బాధ్యతలు నిర్వర్తించారు.

గతనెలలో జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరిగిన నేపథ్యంలో ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టే ముందు షెహబాజ్‌క గార్డ్ ఆఫ్ హానర్‌ను ఇచ్చారు.

# నితిన్‌గడ్కరీకి తొలిజాబితాలో నో ఛాన్స్

## బిజెపిపై ఉద్ధవ్‌ఠాక్రే మండిపాటు

**ముంబై, మార్చి 4:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే 195 మంది అభ్యర్థుల్లో బిజెపి ప్రకటించిన తొలి జాబితాలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేరు లేకపోవడంతో బిజెపిపై శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్‌ఠాక్రే మండిపడ్డారు. నితిన్ గడ్కరీ 2014 నుంచి నాగపూర్ లోక్‌సభ స్థానానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. తొలిజాబితాలో నితిన్‌గడ్కరీకి చోటు కల్పించకపోవడం పట్ల కాషాయ పార్టీ తీరును ఠాక్రే ఎండగట్టారు. తొలి జాబితాలో గడ్కరీ పేరు లేకపోవడం తనను విస్మయానికి గురిచేసిందని అన్నారు. ఇక తన తండ్రి బాల్‌ఠాక్రే తలపెట్టిన ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం పూర్తి చేయడంలో గతంలో నితిన్ గడ్కరీతో తాను పనిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఉద్ధవ్‌ఠాక్రే గుర్తు చేసుకున్నారు. ప్రతిపక్షాలను అణిచివేసే రాజకీయాలు తగవని ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర



హోంమంత్రి అమిత్‌షా తీరును ఉద్ధవ్‌ఠాక్రే ఎండగట్టారు. నకిలీ హామీలకు గ్యారంటీ అనే పేరు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.

మరోవైపు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి నేత కృపాశంకర్ సింగ్‌ను అందలం ఎక్కించారని, మహారాష్ట్ర ప్రభుత్వం నేతలను ప్రాసిక్యూట్ చేసే తీరును ఇది ఎత్తిచూ పుతున్నదని శివసేన (యుబిటి) ఎంపి సంజయ్‌రౌత్ ఎద్దేవా చేశారు.



# సంక్షోభంలో నేపాల్ ప్రభుత్వం

## మాజీ ప్రధాని ఓలీతో కలిసి కొత్త ప్రభుత్వం: ప్రధాని ప్రచండ

**కాఠ్మండు, మార్చి 4:** భారత్ పొరుగుదేశమైన నేపాల్‌లో రాజకీయ సంక్షోభం కొనసాగుతోంది. ఈ క్రమంలో నేపాల్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. నేపాల్ ప్రధాని ప్రచండ నేపాలీ కాంగ్రెస్ నుంచి విడిపోయిన తర్వాత మాజీ ప్రధాని ఓలీ పార్టీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఓలి నేతృత్వంలోని సిపిఎన్- యుఎంఎల్ పార్టీతోపాటు, రబీ లామిచానే పార్టీ ఆర్‌ఎస్‌పి, జెఎస్‌పి, జన్మత్ పార్టీ ప్రచండ ప్రభుత్వంలో చేరనున్నాయి.

నేపాలీ ప్రధాని ప్రచండ నేపాలీ కాంగ్రెస్‌తో కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాస్త హెచ్చుతగ్గులు వచ్చినా ప్రభుత్వం పడిపోవచ్చు. ఇప్పటివరకు, నేపాల్‌లో మావోయిస్టు సెంటర్, నేపాలీ కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ఉంది. జాతీయ అసెంబ్లీ ఛైర్మన్ ప్రశ్నపై దేశంలోని రెండు ప్రధాన పార్టీల మధ్య దూరం పెరగడం ప్రారంభమైంది. ఫలితంగా ఈ కూటమిలో కొనసాగడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రధానమంత్రి ప్రచండ నేపాలీ కాంగ్రెస్ నుంచి విడిపోయి మాజీ ప్రధాని ఓలీ పార్టీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారని సమాచారం. నేపాల్‌లో సాధారణ ఎన్నికలను నవంబరు 2022లో నిర్వహించారు. ఆ తర్వాత పుష్ప కమల్ దహల్ 'ప్రచండ' డిసెంబరు 26, 2022న కఠ్మాండులో ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత 2020, 2023 జనవరిలో రెండు కమ్యూనిస్ట్ ప్రార్టీలు విచ్ఛిన్నమైన తర్వాత భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవడం ఇది మూడోసారి కావడం విశేషం.

# రామేశ్వరం కెఫే పేలుడు కేసుపై ఎన్ఐఎ దర్యాప్తు!

**బెంగళూరు, మార్చి 4:** బెంగళూరు బ్రూక్‌ఫీల్డ్‌లోని 'రామేశ్వరం కెఫె పేలుడు' కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. తాజాగా ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)కు హోంశాఖ అప్పగిస్తూ సోమవారం నిర్ణయం తీసుకొంది. మరోవైపు బెంగళూరులో పోలీసు దర్యాప్తు బృందాలు నిందితుడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు. బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లిపోయాడు అనే అంశంపై దృష్టిపెట్టాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలోని దుకాణాలకు అమర్చిన సిసికెమేరాల రికార్డులను సేకరించాయి. అనుమానితుడు టోపీ పెట్టుకొని, కళ్లజోడు, కర్చీఫ్‌తో ముఖాన్ని కవర్ చేసుకొన్నట్లు గుర్తించారు. అతడు కెఫే సమీపంలోని రూట్ నంబర్ 500-డి బస్సు దిగినట్లు సిసి



కెమేరా దృశ్యాలను సంపాదించారు. పేలుడుకు దాదాపు గంట ముందు 12.56 సమయంలో అతడి కదలికలను గుర్తించారు. శనివారమే కెఫేలోని ఉన్న డిజిటల్ వీడియో రికార్డర్‌ను కూడా స్వాధీనం చేసుకొన్నారు. తాజాగా ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ మాట్లాడుతూ నిందితుడిని గుర్తించినట్లు వెల్లడించారు. అతడి వయస్సు 28-30 మధ్యలో ఉంటుందని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. శివమొగ్గ, మంగళూరు పేలుళ్లకు దీనికి సంబంధం ఉండే అవకాశాలున్నాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# మహిళా నడక పోటీలు

**అమలాపురం,మార్చి4,ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అమలాపురంలో మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు అంశాలపై పోటీలు నిర్వహించారు.కోనసీమ మహిళా మండలి ప్రాంగణంలో స్త్రీలకు నడక పోటీలు,ఒక నిమిషం ఆటల పోటీలు నిర్వహించారు.మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు పుత్సా రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 60 సంవత్సరాల లోపు మహిళలకు, 60 సంవత్సరాలు దాటిన మహిళలకు వేరువేరుగా ఆటల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో నూలు వాణి, పచ్చిగోళ్ళ రత్నమాల,ఎక్కల సాయి లక్ష్మి, సింగంశెట్టి సుధ, బొంతు వరలక్ష్మి, మహమ్మద్ రజియా విజేతలుగా నిలిచారు.విజేతలకు జోన్ చైర్ పర్సన్ పచ్చిగోళ్ళ సత్యకుమారి, యర్రమిల్లి సత్యనారాయణమూర్తి, గవర్నర్ ఎలెక్ట్ సప్పా నాగేశ్వరరావు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి యర్రమిల్లి అనంతలక్ష్మి, కోశాధికారి విజయలక్ష్మి, రామ తులసి, దువ్వూరి సుబ్బలక్ష్మి, శ్రీగిరి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



# మన గ్యాస్ మనకే దక్కాలని
# అఖిలపక్షం పోరాటం

**మత్స్యకారులకు**
**నష్టపరహారం చేయవలసిందే !**
**లేకుంటే పనులు జరగనివ్వం..**
**అఖిలపక్ష నాయకుల డిమాండ్**
**జిల్లా కలెక్టర్ కు**
**అఖిలపక్షం వినతి**

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో మార్చి 4, ప్రభాతవార్త**

కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో పడిన చమురు గ్యాస్ మన ఆంధ్రప్రదేశ్ కే దక్కాలని గ్యాస్ వెలికితీత కారణంగా నష్టపోతున్న మత్స్యకారులకు నష్ట పరిహారం అందించాలని కోరుతూ కాకినాడ జిల్లా అఖిలపక్ష పార్టీల బృందం సోమవారం జిల్లా కలెక్టర్ కృత్రికా శుక్లా కు కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.అనంతరం పాత్రికేయాలను ఉద్దేశించి కాకినాడ జిల్లా అభివృద్ధి పోరాట కమిటీ చైర్మన్ , సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో ఓఎన్జిసి చమురు గ్యాస్ నిక్షేపాల కోసం సముద్ర గర్భంలో ప్రతిపాదించిన సీసీ మిక్ సర్వే కాకినాడ మత్స్యకారులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఈ సర్వే జరిగే సమయంలో కాకినాడ మూడు దిక్కుల 500 చదరపు కిలోమీటర్ పరిధిలో మత్స్యకారులు వేటకు వెళ్ళనివ్వకుండా నియంత్రించాలని ఇప్పటికే ఓఎన్జిసి సంస్థ మత్స్యకారులకు లేఖ ఇచ్చిందన్నారు సముద్రన్నే నమ్ముకున్న మత్స్యకారులు వారి జీవన ఉపాధి దెబ్బ తింటుందని వారన్నారు ఇలాంటి సమయంలో మత్స్యకారులకు నష్ట పరిహారం అందజేయాలని వారన్నారు. గంగమ్మ తల్లిని నమ్ముకున్న మత్స్యకారులకు ప్రభుత్వం తగిన నష్టపరహారం చెల్లించాలని ఆయన అన్నారు. ఓఎన్జిసి ద్వారా చమురు గ్యాస్ తీసి పైప్ లైన్ ద్వారా తరలిస్తే మరలా తీసుకువెళ్తే ఆంధ్ర ప్రజలు తీవ్ర నష్టపోతారని, ప్రమాదాలు జరిగితే ఆంధ్ర ప్రజలకు నష్టం అని లాభాలు మాత్రం బడా కార్ప్ రేట్ లకని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారు కుటుంబాలకు న్యాయం చేయక పోయినా, ఆంధ్రప్రదేశ్కు రావాల్సిన వాటా దక్కక పోయినా ఒక్క పైపులైను పనులు ప్రారంభం కాకుండా అఖిలపక్ష అధ్వర్యంలో అడ్డుకుంటామని మధు అన్నారుటిడిపి నగర అధ్యక్షులు వీరేంద్ర, తుమ్మలపల్లి బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లిపూడి రామ చంద్రమూర్తి, జనసేన నాయకులు సుంకర సురేష్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కృష్ణమోహన్, ఆర్పిఐ జాతీయ కార్యదర్శి పిట్ట వరప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ మాట్లాడుతూ కేజీ బేసిన్ చమురులో 12వ ఆర్థిక సంఘం సిఫార్సు వరకు 50 శాతం వాటా ఇవ్వాలని కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో గ్యాస్ వెలికి తీత కారణంగా వేట నిషేధానికి గురై నష్టపోతున్న మత్స్యకారులకు నష్టపరిహారం అందించి ఉపాధి కల్పించాలని కాకినాడ ప్రజలకు అతి తక్కువ ధరకు ఇంటింటా గ్యాస్ సరఫరా చేయాలని వారన్నారు. కాకినాడ 30 కిలోమీటర్ల దూరంలో సముద్ర గర్భం నుండి 2024 జనవరి 7 న ముడి చమురు ఉత్పత్తి ప్రారంభమైందని ఈ విలువ సుమారు కొన్ని లక్షల కోట్లు మించి ఉంటుందని వారన్నారు. ఈ చమురు నిక్షేపాలు మన రాష్ట్రానికి 50% వాటా ఇస్తే రాష్ట్రం సర్వముకాభివృద్ధిగా మారుతుందని ముఖ్యంగా కాకినాడ జిల్లా రూపురేఖలు మారిపోతాయని అదే విధంగా లీటర్ పెట్రోల్ పది రూపాయలు గ్యాస్ సిలిండర్ వంద రూపాయలకే ఇవ్వచ్చని ఇంటింటికి గ్యాస్ సరపరా చేయవచ్చని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మత్స్యకార సంఘం జేఏసీ చైర్మన్ సైకం రాజశేఖర్, పిసిసి మెంబర్ ఆకుల వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాట్ల గాంధీరాజు, తాళ్లూరి రాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ పెద్దిరెడ్ల సత్యనారాయణ, పిఎస్. నారాయణ, టిఎన్ టియుసి నాయకులు గదులు సాయిబాబా, ఏటిమొగమత్స్యకార నాయకులు అద్దటి శివ, వలమాటి పెద్ద ధర్మారావు, సంగడి వీరబాబు, ఈ కార్యక్రమానికి పౌరు సంక్షేమ సంఘం కన్వీనర్ దుసర్లపూడి రమణ రాజు సంఘీభావం తెలియజేశారు.





# సముద్ర తీర ప్రాంతంలో మత్స్యకారులకు నష్టపరిహారం అందించాలి

: ఓఎన్జిసి అధికారులకు వినతి పత్రం అందజేసిన

ఎంపీ గీత, ఎమ్మెల్యే కన్నబాబు ,చంద్రశేఖర్ రెడ్డి

**కాకినాడ రూరల్, మార్చి 4 (ప్రభాతవార్త):**



కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో గ్యాస్ వెలికితీత కారణంగా నష్టపోయిన మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని ఓఎన్జిసి అధికారులకు కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత ,ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. జగన్నాధపురం ఎంఎస్ఎన్ చార్టిస్ ముందు పెద్ద ఎత్తున మత్స్యకారులు బైక్ ర్యాలీగా బయలుదేరి వాకలపూడిలో ఓఎన్జిసి ఆఫీసులో ఉన్నత అధికారులకు వినతిపత్రం అందజేసి చేపల వేట పై ఆధారపడి నివసిస్తున్న కుటుంబాలను తక్షణం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చమురు తవ్వకాల వలనసముద్ర తీర ప్రాంతంలో మత్స్యకారుల కుటుంబా లకు జీవనభృతి భంగం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ, కాకినాడ సిటీ వైసిపి పట్టణ అధ్యక్షురాలు సుంకర ప్రసన్న అధిక సంఖ్యలో వైసీపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరుపుల రాజా మొదటి వర్ధంతి

**- హాజరయిన ప్రముఖ నాయకులు.**

**సత్యప్రభ ఎమ్మెల్యే టికెట్ విషయంలో జాప్యం ఎందుకంటూ అభిమానుల నిరసన..**

**నాయకుల స్పష్టమైన హామీ..**

**ప్రత్తిపాడు,మార్చి 4 ప్రభాత వార్త:**

తెదేపా నేత వరుపుల రాజా ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్యప్రభ రాజా ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడిలో రాజా ఘాట్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి రాజాకి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ప్రత్తిపాడులో రాజా అభిమానులు ఏర్పాటు చేసిన రాజా విగ్రహన్ని మాజీ మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, సుజయ్ కృష్ణ రంగారావు కాకినాడ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి సానా సతీష్,యనమల కృష్ణుడులతో కలిసి నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ ఆవిష్కరించారు.అనంతరం మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.సుమారుగా 1000 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసారు.అలాగే పేదలకు వస్త్రాలు పంపిణీ చేసని 20 వేల మందికి పైగా అన్న దానం చేసారు.అనంతరం జరిగిన రాజా సంస్మరణ సభలో ప్రముఖ నాయకులందరూ రాజా సేవలు,రాజాతో వారికి ఉన్న అనుబంధం గుర్తు తెచ్చుకొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ నాయకులు ప్రసంగిస్తుండగా కొందరు అభిమానులు సత్య ప్రభకు సీటు కేటాయించడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారంటూ ప్రసంగం మధ్యలో నినాదాలు చేశారు. స్పష్టమైన హామీని ఈ సందర్భంగా ఇవ్వాలని కోరగా,నాయకులు వివరణ ఇస్తూ త్వరలోనే మీరు శుభవార్త వింటారని, నూటికి నూరు శాతం ప్రతిపాడు టికెట్ వరుపుల.

సత్యప్రభకే అని పార్టీ అధినేత నుంచి తమకు స్పష్టమైన సాంకేతాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నిమ్మకాయల చినరాజప్ప,సుజయ్ కృష్ణ రంగారావు,నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి,సానా సతీష్,యనమల కృష్ణుడు, తోట నవీన్,వరుపుల తమ్మయ్య బాబు,తుమ్మల బాబు, సుంకర పావని, వత్సవాయి సూర్య నారాయణ, మరియు పెద్ద సంఖ్య లో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.





# నగరంలో సీ ఆర్ పి ఎఫ్ జవాన్ల తో కవాతు ప్రదర్శన

సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో

సంభందిత ఏర్పాట్లను చెయ్యడం జరుగుతోంది

- కలెక్టర్ మాధవీలత- ఎస్పి పి. జగదీష్



**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, మార్చి 4, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించే క్రమంలో కవాతు ప్రదర్శన నిర్వహించడం జరుగుతున్నట్లు కలక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం నగరంలో కంబాల చెరువు ప్రాంతం దండి మార్చ్ నుంచీ లాలా చెరువు వరకూ నిర్వహించిన సీ ఆర్ పి ఎఫ్ పోలీసింగ్ కవాతు ప్రదర్శన లో కలెక్టర్ మాధవీలత, ఎస్పి జగదీష్, మునిసిపల్ కమీషనర్ కె. దినేష్ కుమార్, సీ ఆర్ పి ఎఫ్ జవాన్లు, జిల్లా పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, సార్వత్రిక ఎన్నికల కు సంబందించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ఎన్నికల ఏర్పాట్ల ప్రక్రియని ప్రారంభించడం జరిగిందన్నారు. ఓటర్ల నమోదు , అవగాహన కల్పించడం, ఎన్నికల సిబ్బంది నియామకం, శిక్షణ, వివిధ బృందాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, వంటి కార్యచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ను ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరగకుండా చూడడం లో పోలీసింగ్ చాలా ముఖ్య భూమిక పోషించనున్నట్లు మాధవీలత తెలియ చేశారు. అందు కనుగుణంగా జిల్లా ఎస్పి పి. జగదీష్ ఆధ్వర్యంలో జిల్లా సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ను గుర్తించడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో స్వేచ్చాయుతంగా నిర్వహిం చేందుకు కేంద్ర బలగాలు రావడం జరిగిందనీ, ఎస్పి సూచనల మేరకు రానున్న రోజుల్లో మరిన్నీ రాష్ట్ర, కేంద్ర బలగాలు జిల్లాకి రానున్నట్లు తెలిపారు. పోలీసింగ్ కవాతు ప్రదర్శన జరపడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం లో భాగంగా జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో పోలీసింగ్ కవాతు ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కునేందుకు పటిష్టమైన భద్రతా చర్యలలో భాగంగా కవాతు ప్రదర్శన నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు.జిల్లా ఎస్పి పి.. జగదీష్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికలను అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎటువంటి శాంతి భద్రతలకు విఘాతం కలుగ కుండా జిల్లా ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని తెలియ చేశారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించడం అవసరం అని స్పష్టం చేశారు. కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు మధ్య సమన్వయం పై దిశా నిర్దేశనం చేశామన్నారు. కేంద్ర బలగాలు చెయ్యవలసిన విధులు పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ కె..దినేశ్ కుమార్, జిల్లా అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) పి. అనిల్ కుమార్ , అడిషనల్ ఎస్పి (ఏ.ఆర్) ఎల్. చెంచి రెడ్డి, డి.ఎస్.పి.(ఎస్ బి) డి. ప్రభాకర్ , ఇన్స్పెక్టర్( ఎస్ బి) సూరి అప్పారావు, జోనల్ డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాలో ఇద్దరు వ్యక్తులు అరెస్టు.

## ... 16 కేజీల గంజాయి స్వాధీనం.

**గోకవరం మార్చి 4. ప్రభాత వార్త**



గోకవరం.తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు నార్త్ జోన్ డిఎస్పి కే శ్రీనివాసులు, కోరుకొండ సిఐ అడపా మురళి, గోకవరం ఎస్సై కే నాగరాజు గంజాయి అక్రమ రవాణా జరుగుతుందని సోమవారం ఉదయం రాబడిన పక్కా సమాచారంతో గోకవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామం పెద్ద చెరువు వద్ద రామన్నపాలెం నుండి కొత్తపల్లి గ్రామానికి వచ్చే రోడ్డు వద్ద నిందితులు గంజాయిని తరలించడానికి ప్రయత్నిస్తుండగా వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఎనిమిది ప్లాస్టిక్ సంచల్లో ఉన్న 16.467 కేజీల గంజాయిని, మూడు సెల్ ఫోన్ లను, 830 నగదును స్వాధీనం చేసుకున్నారు. డిప్యూటీ తాసిల్దార్ సమక్షంలో జరిగిన ఈ దాడిలో నిందితులు ఒరిస్సా కు చెందిన అక్షయ్ రైటా, జి బిట్ రైటా అరెస్ట్ చేయడం జరిగింది. గంజాయి సరఫరా చేసిన మూడో నిందితుడు రవి, ముంబై కి చెందిన ఇద్దరు నిందితులు ఆచూకీ తెలియవలసి ఉంది. అరెస్టు కాబడిన నిందితులను రిమాండ్ కు పంపించినట్లు గోకవరం ఎస్ఐ నాగరాజు తెలిపారు.

# సరస్వతిదేవి అనుగ్రహం విద్యార్థులకు కలగాలి..

## హెచ్ఎం సాయిరామ్..

అంబాజీపేట,మార్చి 4, ప్రభాతవార్త..

సరస్వతిదేవి అమ్మవారి అనుగ్రహం విద్యార్థులకు కలగాలని,రానున్న పదవతరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని హెచ్ఎం కడలి సాయిరామ్అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో సరస్వతి దేవి పూజను సోమవారంఘనంగా నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఈపూజలో పాల్గొన్నారు. స పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతిదేవి విగ్రహంముందు పరీక్ష అట్టలు, పెన్నులను ఉంచి అత్యంత భక్తితో అర్చకులుమర్ల శ్రీనివాస శర్మ పర్యవేక్షణలో సరస్వతి అమ్మవారికి పూజను నిర్వహించారు. తమ విద్యార్థులకు అత్యుత్తమ మార్కులు రావాలని ఉపాధ్యాయులంతా విద్యార్థులనుదీవించారు. అనంతరం సరస్వతి దేవి విగ్రహ దాత కొర్లపాటి సుబ్రహ్మణ్య వరప్రసాదరావు కుమార్డు కొర్లపాటి కోటబాబు సమకూర్చిన పెన్నులను అమ్మవారి వద్ద పూజించి, విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే ప్రసాదాలను పంపిణీ చేశారు. ఉపాధ్యాయురాలు ఎస్ అరుణ జ్యోతి సమకూర్చిన పెన్నులు, పెన్సిళ్లను విద్యార్థులకు అందజేసి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి కొర్లపాటి వెంకటేశ్వరరావు (డిల్లీ),స్టాఫ్ సెక్రటరీ వి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు బి. వెంకటేశ్వరరావు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# యానం ఐటిఐ జాబ్ మేళాలో 32 మంది ఎంపిక

యానం మార్చ్ 4, ప్రభాతవార్త:

యానం నియోజకవర్గం యానాం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ లో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నిర్వహించిన జాబ్ మేళాలో 60 మంది హాజరు కాగా 32 మంది ఎంపికయ్యారని ఐటిఐ ఇంచార్జ్ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణ సుధాకర్ తెలిపారు. రాబోయే మూడు నెలల్లో మరిన్ని కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించుటకు ఏజెన్సీస్ సమ్మతించాయని తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఓరియంట్ ఎలక్ట్రానిక్స్, ప్రీమియర్ ఎనర్జి ప్రైవేట్ లిమిటెడ్ ,జి ఆర్ అసోసియేట్స్, రుచిత అసోసియేట్, హైదరాబాద్ ఏజెన్సీలు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు.




# పేద ప్రజలను మెరుగైన వైద్య విద్య సదుపాయాలు కల్పనే రిఫరల్ లక్ష్యం

## చైర్మన్ స్లేస్సర్ బాబు

### ఆర్ ఆర్ ఆసుపత్రి నందు నేత్ర మరియు ఎముకల విభాగం ప్రారంభం

శంఖవరం, మార్చి 4 ప్రభాతవార్త



పేద ప్రజలకు మెరుగైన విద్య వైద్య సదుపాయాలు కల్పించాలని ధ్యేయంగా రిఫరల్ సంస్థ కృషి చేస్తుందని రిఫరల్ చైర్మన్ ఎన్ స్లెస్సర్ బాబు అన్నారు.మండలంలోని లోని సీతంపేట గ్రామంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలందించాలనే లక్ష్యంతో విద్య వైద్య రంగాలలో గత 30 ఏళ్ళ గా సేవలందిస్తున్న రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్ మెంట్ ట్రస్టు ఆవరణలో ఆర్ ఆర్ ఆసుపత్రి నందు నుతనంగా ఏర్పాటు చేసిన నేత్ర మరియు ఎముకల విభాగమును ఆర్ఐఎస్డిటి సంస్థ వ్యవస్థాపకులు బ్రూనో మరియు మెటీనా చేతులు మీదుగా ప్రారంబించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి నివారణకు రిఫరల్ చేసే సేవలు మరువలేనివని,అలాగే టి బి , హెచ్ ఐ వి రోగులకు కుడా తనదైన శైలిలో ఎన్నో సేవలు అందించి ఎంతో మందిని ఆదుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆర్ఆర్ ఆసుపత్రి ద్వారా సాధారణ వైద్య సేవలతో పాటు నేత్ర మరియు ఎముకల విభాగమును ప్రారంభించడం గొప్ప శుభప్రదం అని ఈ సేవలు పరిసర ప్రాంత ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిఫరల్ చైర్మన్ స్లెస్సర్ బాబు మాట్లాడుతూ రిఫరల్ ట్రస్టు ద్వారా ఇప్పటికే క్షయ,హెచ్ ఐ వి, కుష్ఠరోగులకు సేవలందించడంలో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిందని,వీరితో పాటు మానసిక స్థితి సక్రమంగా లేని రోగులకు సేవలందించాలనే ఆశయంతో మానసిక వైద్యశాల ఏర్పాటు చేసామని, ఇప్పుడు కొత్తగా గ్రామ ప్రజలను దృష్టిలో పెట్టుకుని వారికి మెరుగైన వైద్యమును అతి తక్కువ ధరలకే అందించాలనే లక్ష్యంతో ఈ నేత్ర మరియు ఎముకుల విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని త్వరలోనే డెంటల్ విభాగం కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రిఫరల్ కో ఆర్డినేటర్ ప్రవీణ్ దాస్ , మేనేజర్ కేశవరావు, వైద్యులు ఎస్ఎస్ రాజీవ్ కుమార్ , మేనేజర్ ప్రసాద్ , తాతారావు పాల్గోన్నారు.

# రెండు రోజులలో ప్లెక్సీలు తొలగించండి..

యానం మార్చి 4, ప్రభాతవార్త:

యానం నియోజకవర్గం యానాం నియోజకవర్గంలో ఉన్న ప్లెక్సీలు,బ్యానర్లు,కటౌట్లను రెండు రోజుల్లో తొలగించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మునిస్వామి ఆదేశించారు. లోక్ సభ ఎన్నికలు జరగనున్న తరుణంలో యానాం నియోజకవర్గం అంతయు ఎన్నికల నియమావళి అమలులోకి రానున్నది. కావున ప్రజలందరూ తమ తమ నివాసములు, షాపులు మరియు బహిరంగ ప్రదేశాలలో ఉన్న ప్లెక్సీలు,బ్యానర్లు,కటౌట్లను ఈరోజు నుండి రెండు రోజులలోగా తొలగించాలని లేనియెడల వాటిని ప్రభుత్వ సిబ్బంది తొలగించి దాని నిమిత్తం అయ్యే ఖర్చును సంబంధిత వ్యక్తుల నుండి లేదా సంస్థల నుండి వసూలు చేస్తామన్నారు. తొలగించిన సామాగ్రిని వారికి తిరిగి ఇవ్వడం జరగదు అన్నారు.యానం ప్రజలందరూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

# వ్యూహం' సినిమా మొత్తం అబద్ధాలే!

## రాష్ట్ర టిడిపి ఎస్ఎస్ఎల్ కార్యదర్శి గునిపే భరత్

గోకవరం మర్చి 4ప్రభాత వార్త

గోకవరం.'వ్యూహం' సినిమా మొత్తం అబద్ధాలే! వచ్చే ఎన్నికలలో దీని ప్రభావం తెలుగుదేశం, జనసేన పార్టీపై ఏమాత్రం ఉండదు! గునిపే భరత్ .అన్నారు. భరత్ మాట్లాడు ఆర్జీవి ప్యాకేజీ తీసుకొని సొల్లు సినిమాలు తీస్తున్నాడు.' వ్యూహం' సినిమాని తిప్పి కొట్టిన ఏపీ ప్రజలు. 8 తారీఖున 'శపథం' సినిమాలో ఇంకెన్ని అబద్ధాలో ? ఆర్జీవి సినిమాలు నిర్భయంగా తీస్తాడు అంటారు. మరి 'వ్యూహం' సినిమాలోని అన్ని అబద్ధాలే ఎలా తీశాడు? గుండె ధైర్యంతో వ్యూహం సినిమా తీసాడా? కాదు జగన్ ఇచ్చిన డబ్బుతో తీశాడు .దీని ప్రభావం వచ్చే ఎన్నికల్లో టి.డి.పి, జనసేన పార్టీలపై ఏమాత్రము ఉండదని భరత్ ఎద్దేవా చేశాడు. ఇకపోతే సొంత పేపర్లు, సొంత చానల్లో మామూలుగానే వ్యూహం సినిమాని ప్రజలు ఆదరిస్తున్నట్టుగా, రిలీజ్ అవ్వడమే పెద్ద గొప్పగా, సూపర్ హిట్టుగా డబ్బా కొడుతున్నాయి. నెక్స్ట్ మార్చి 8 న "శపథం అనే మరొక సొల్లు సినిమా రిలీజ్ చేయడానికి ఆర్జీవి, జగన్ సిద్ధంగా ఉన్నారు. మీరు ఎన్ని సినిమాలు రిలీజ్ చేసిన ప్రజలు నమ్మరు. మీ సినిమా అయిపోయిందనీ, ప్రేక్షకులు వ్యూహం సినిమా అంతా అబూత కల్పనలని , వాస్తవాలు చూపించలేదని థియేటర్ల నుండి తల పట్టుకుని వచ్చేస్తున్నారు. థియేటర్లు అన్ని ఖాళీగా ఉన్నాయి . అయినా సరే బలత్కారంగా ఆడిస్తున్నారు. కరెంట్ బిల్లు లాసు . చెత్త పన్నులు, బస్సు చార్జీలు, పెట్రోల్, డీజిల్, కరెంటు, రిజిస్ట్రేషన్, పోలవరం నిలుపుదల, ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, 120 సంక్షేమ పథకాలు రద్దుచేసి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి మనుషులు రక్తం తాగిన రాక్షస పిశాచికి ఏమాత్రం తీసుపో కుండా ఔరంగజేబు కంటే దారుణంగా జగన్ రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేసిన విషయాలు ఏమీ ఆర్జీవికి కనబడలేదా? ప్యాకేజీ తీసుకొని సొల్లు వ్యూహం తీశాడు. శపథం కూడా ఇలాగే ఉంటాది! రావణాసురుడు లాంటి జగన్ ను అబూత కల్పనలతో రాముడు లా చూపించే ఆర్జీవి ప్రయత్నం బెడిసి కొట్టింది. ఆర్జీవికి సినిమాలు లేకపోతే మందు కొడుతూ మూలన కూర్చోవాలి అంతేగాని ఇలా సొల్లు సినిమాలు తీయకూడదు. ఏపీ ప్రజలు జగనన్న ను ఇంటికి పంపడానికి 'సిద్ధం'గా ఉన్నారు. ఇక వై.సి.పి పని అయిపోయింది. అధికారంలోకి రాబోయేది తెలుగుదేశం, జనసేన కూటమి మాత్రమేనని గునిపే భరత్ జోష్యం చెప్పాడు.



# పవన్ రావాలి - పిఠాపురం మారాలి

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ కావాలి**

**1008 టెంకాయలతో శ్రీపాద శ్రీ వల్లభ దత్తాత్రేయుని ఆలయంలో ప్రత్యేక పూజలు**

**విష్ణు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్**

పిఠాపురం, మార్చి 4, ప్రభాతవార్త :

వచ్చే ఎన్నికలలో జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని, పిఠాపురం మారాలని విష్ణు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ పేరు మీద దత్తాత్రేయుడు ప్రథమవతారమైన పిఠాపురం శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆశీస్సులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఉండాలని కోరుకుంటూ 1008 టెంకాయలు కొట్టారు. అదేవిధంగా పొత్తులో భాగంగా పోటీ చేస్తున్న 24 ఎమ్మెల్యే సీట్లు 3 ఎంపీ సీట్లలో పార్టీ అభ్యర్థులు గెలుపొందాలని పిఠాపురం ఇంచార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సూచనల మేరకు పిఠాపురం శ్రీపాద శ్రీ వల్లభ మహాసంస్థానంలో జరిగిన ప్రత్యేక పూజలలో డాక్టర్ పిల్లా దీపికా శ్రీధర్ దంపతులచే కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహిచారు. దీనిలో భాగంగా స్వామివారికి 1008 కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి సమర్పించారు. అనంతరం డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేయాలని గతంలో ఏ నాయకుడు సాధించని విజయాన్ని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపిస్తామన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన ముఖ్యమంత్రిగా జనసేన పార్టీ అధినాయకుడు కొణిదల పవన్ కళ్యాణ్ కావాలన్నదే రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అన్నారు. రాష్ట్రంలో 24 ఎమ్మెల్యేలు 3 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని శ్రీపాద శ్రీ వల్లభ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు అన్ని విధాల ఇబ్బందులు పడ్డారని, పవన్



పాలనలో ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. పిఠాపురం నియోజకవర్గం లో జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ పోటీ చేస్తే ప్రజలు బ్రహ్మరథం పడతారని, పవన్ గెలుపు తథ్యమన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని డాక్టర్ పిల్ల శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార నాయకులు కంబాల దాసు, కొలికొండ శశి యాదవ్, మాజీ సర్పంచ్ గరగా సత్యనందరావు , మత్స్యకార నాయకులు పల్లెటిబాపన్నదొర, ఇంటి వీరబాబు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జవ్వాది జోగేశ్వరరావు, ఉప సర్పంచ్ రంగనాథం నూకరాజు, దుడ్డు రాంబాబు, గేదెల వెంకటరావు, మాదేపల్లి శ్రీనివాస్, దానం లాజర్ బాబు, కంద చంద్రబాబు, బిజెపి నాయకులు పిల్లా ముత్యాలరావు, సనాపతి రాఘవ, దాసరి కిరణ్, కేతినీడి గౌరీ నాగలక్ష్మి , మొయిళ్ళ నాగబాబు, సైతన శ్రీను బాబు, పి ఎస్ ఎన్ మూర్తి, టైల్స్ బాబి, ముప్పానా రత్నం, వినకొండ అమ్మాజీ, జిల్లా కార్యదర్శి మొగిలి అప్పారావు, గంజి గోవిందరావు, కారణం వీరభాస్కర్ , తిరగతి పండు, చోడిశెట్టి బుర్రయ్యాకపు, వూట బాబ్జి, పిల్లా వీరబాబు, బిజెపి నాయకులు తోట ఏడుకొండలు, మోటూరి మహేష్ ,వూట అనిల్ కుమార్, పేర్నిడి చక్రి ,నాయుడు గోపీచంద్, బాదం చంటి బండి వాసుబాబు, మచ్చా రాజుబాబు,పినక వెంకటరావు, కుంపట్ల సత్యనారాయణ , భవిరిశెట్టి రాంబాబు, వాకపల్లి సూర్య ప్రకాష్ , పల్లేటి జాన్సన్, సోదే రవికిరణ్, జన సైనికులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా వైసీపీ పార్లమెంటరీ అభ్యర్థి సునీల్ జన్మదిన వేడుకలు

## : రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొన్న యువకులు





కాకినాడరూరల్, మార్చి 4(ప్రభాతవార్త):

కాకినాడ జిల్లా వైసీపీ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. వెంకట్ నగర్ పార్టీ కార్యాలయం నుంచి భారీ ఎత్తున అనుచరులతో ర్యాలీగా బయలుదేరి జేఎన్టీయు ఎదురుగా ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్ చేరుకున్నారు. జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలోసెంటర్, రోటరీ బ్లడ్ బ్యాంక్, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకులు ద్వారా సుమారు 200 మంది యువకులు స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. అనంతరం సునీల్ కు మంత్రి దాడిశెట్టి రాజా, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి,కాకినాడ ఎంపీ వంగా గీత, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబులతో పాటు పలువురు నాయకులు హాజరై పుష్ప గుచ్ఛాలిచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సునీల్ మాట్లాడుతూ తన జన్మదినోత్సవానికి రాష్ట్ర వ్యాప్తంగా విచ్చేసిన అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. అక్కడ అభిమానులకు భారీ ఎత్తున భోజన వసతి ఏర్పాట్లు చేశారు. వేదిక వద్ద ఏర్పాటుచేసిన కోలాటాలు, డప్పు వాయిద్యాలు, కొమ్ము నృత్యాలు పలువురుని ఆకర్షి ంచాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, జడ్పిటిసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ జంగా గగారిన్, పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెసు అభ్యర్థి దవులూరి దొరబాబు, రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న విద్యాసాగర్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ లు , మాజీ కార్పోరేటర్లు, వివిధ సంఘాల నాయకులు చలమలశెట్టి సునీల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పల్స్ పోలియోకు చేయూత గా ఎస్వీ డిగ్రీ కళాశాల

అమలాపురం టౌన్, మార్చి 04 ప్రభాతవార్త.

స్థానిక శ్రీ వేంకటేశ్వరా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్.లో బాగంగా అమలాపురం, రెడ్డిపల్లి పలు ప్రాంతాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.మనోహర్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.నరసింహారావు, సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్, ఎన్.ఎస్.ఎస్.యూనిట్ సభ్యులు యాలంగి వరప్రసాద్,జాన్ పాల్, శ్రీనివాస్, సంసోన్,వెంకటేశ్,సూరిబాబు,ఎండి కె.శ్రావణ్ దిలీప్,డా. కె. హేమవిజిత, విజయలక్ష్మి,భార్గవి, వీరవేణి తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవో కే వసంత పదవీ విరమణ వీడ్కోలు సభ

## ముఖ్య తిథులుగా ఎంపీపీ, జడ్పిటిసి

గోకవరం మార్చ్4 ప్రభాత వార్త

గోకవరం విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఉద్యోగుల సేవలు ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోతాయని గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు జెడ్పిటిసి దాసరి శ్రీ రంగా రమేష్ అన్నారు . సోమవారం గోకవరం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛందంగా పదవి విరమణ చేసిన ఎంపీడీవో కే వసంత పదవీ విరమణ వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు ఎటువంటి రిమార్కులు లేకుండా పాద దర్శకంగా పనిచేసిన ఎంపీడీవో వసంత సేవలు మరువ రావని అన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో వసంతను ఎంపీపీ శ్రీవల్లి , వీరబాబు జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు సొసైటీ చైర్పర్సన్ దాసరి చిన్నబాబు ఈ ఓ పి ఆర్ డి రాజేశ్వరరావు గోకవరం సెక్రటరీ టాంకాల శ్రీనివాస్ ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఎం అప్పలరాజు సీనియర్ వైసిపి నాయకులు సుంకర రమణ తదితరులు పాల్గొన్నారు.



# పల్స్ పోలియో నూరుశాతం పూర్తిచేసేందుకు కృషి..

## డిఎంహెచ్వో దుర్గారావు దొర..

**అంబాజీపేట,మార్చి 4, ప్రభాతవార్త..**

పల్స్ పోలియో కార్యక్రమంను నూరు శాతం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైద్యాధికారి ఎం.దుర్గారావు దొర తెలిపారు. అంబాజీపేట పిహెచ్సీ పరిధిలో పోలియో కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించి, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూజిల్లాలో 1,45,839 మంది ఐదేళ్ల లోపు చిన్నారులున్నట్లు గుర్తించామన్నారు. 56 ప్రాథమిక వైద్యకేంద్రాల పరిధిలో 983 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి 1850 టీంల ద్వారా 1,41,297 మంది చిన్నారులకుపోలియో చుక్కలు వేశామన్నారు. అలాగే వలస ప్రాంతాల నుంచి వచ్చిన 2459మందికి పోలియో చుక్కలను వైద్య సిబ్బంది వేశారన్నారు. జిల్లాలో 52 మొబైల్ టీమ్లుఏర్పాటు చేశామని,ఈ టీములలో మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్స్ పర్యవేక్షణలో మిగిలిన చిన్నారులను గుర్తించిపోలియో చుక్కలు వేస్తున్నామన్నారు. వైద్య సిబ్బంది రెండు రోజులపాటు ఇంటింటా సర్వే నిర్వహిస్తారన్నారు. గ్రామాల్లో పోలియో చుక్కలు వేయించుకొని చిన్నారులనుగుర్తించి వారికి చుక్కలు వేయనున్నామన్నారు. జిల్లాలో ని 22 మండలాలలో 432 ఆరోగ్య కేంద్రాలకు భవనాలను నిర్మిస్తున్నామని, 52 భవనాలు పూర్తయ్యాయని దుర్గారావు దొర తెలిపారు. సీసీఆర్ రామకృష్ణ, పీహెచ్ఎన్రత్నకుమారి, హెచ్వి శాంతకుమారి, హెల్త్ అసిస్టెంట్ ఎం.వెంకటేశ్వరరావు,ఎంఎల్ హెచ్పీ అనూష, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర ప్రధానమైనది

- ఆర్డీవో సత్యనారాయణ, డిఎస్పీ రమణ.

- ఘనంగా కొత్తపేట మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**కొత్తపేట మార్చి 4 (ప్రభాతవార్త)**



సమాజంలో ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర ప్రధానమైనదని కొత్తపేట ఆర్డీవో జి.వి.వి.సత్యనారాయణ, డిఎస్పీ కె.వి.రమణలు అన్నారు. కొత్తపేట మండలంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన (అక్రిడిటేషన్) విలేఖర్లతో ఏర్పడిన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కె.వాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య ఆర్డీవో సత్యనారాయణ , డిఎస్పీ రమణ, ఎంపీపీ మార్గన గంగాధరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ నూతన గౌరవ అధ్యక్షుడిగా జగతా రాంబాబు, అధ్యక్షుడిగా వేగిరౌతు శ్రీను, ప్రధాన కార్యదర్శి గా మట్టపర్తి జితేంద్ర కుమార్, ట్రెజరర్ గా శ్రీఘాకొల్లపు బాబీ, ఉపాధ్యక్షులుగా , నామాడి రాజేంద్ర ప్రసాద్, గడ్డం సురేష్, జాయింట్ సెక్రటరీలుగా అడపా ప్రసాద్, చోడపనీడి ఏసు, పలువురు కార్యవర్గ సభ్యుల చేత ఆర్డీవో సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గ సభ్యులను అధికారులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.ఎలీషా, ఎస్.ఐ ఎం.అశోక్, అదనపు ఎస్.ఐ జ్వాలా సాగర్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఎంఈఓ ఎం.హరిప్రసాద్, సిడిపిఓ పి.శారద, సబ్ రిజిస్ట్రార్, ఏఓ జి.పద్మలత, ఏపిఎం విశ్వనాథ్, ప్రెస్ క్లబ్ సభ్యులు దారపు రెడ్డి సాయి, తక్కెళ్ళ అర్జున్, బొరుసు జానకి రామయ్య, వాకాడ బాబులు,నామాడి శివాజీ, బొరుసు సాయి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలి

:ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే ద్వారంపూడి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి4 (ప్రభాతవార్త):**



కాకినాడ తీర ప్రాంతంలో నివసి స్తున్న మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని సిటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కోరారు. కాకినాడ సిటీ శాసనసభ్యులు ద్వారంపూడి సోమవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. కాకినాడ సిటీ నియోజక వర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై సీఎంతో చర్చించారు. ముఖ్యంగా ఓ ఎన్ జి సి కార్యకలాపాల కారణంగా ఇబ్బం దులు పడుతున్న మత్స్యకారుల సమస్యలను ఎమ్మెల్యే ద్వారంపూడి సీఎం దృష్టికి తీసుకువచ్చారు. నష్టపరిహారం కోసం మత్స్య కారులంతా శాంతియుత పోరాటం చేస్తున్న విధానాన్ని వివ రించారు. ఓ ఎన్ జి సి, రిలయన్స్ వంటి సంస్థల వల్ల ఉపాధిని కోల్పోతున్న మత్స్య కారులకు నష్టపరిహారం ఇవ్వాల్సిన ఆవశ్యకతను, ఉద్యమాన్ని ఆయన సీఎంకు వివరించారు. ఈ సమస్యపై ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సాను కూలంగా స్పందించారని, మత్స్యకారులకు న్యాయం చేసేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ద్వారంపూడి తెలిపారు.

# కామయ్యకోడుకు 'కోడ్' కంగారు..





**అసంపూర్తి నిర్మాణాలతో రక్షిత తాగునీటి పథకం**

**ప్రారంభానికి సన్నాహాలు..**

**రెండు దశాబ్దాలు పూర్తయినా పూర్తిస్థాయి నిర్మాణానికి నోచుకోని ప్రాజెక్టు..**

**మాచవరం ప్రజల దాహార్తి తీరేదెన్నడో?**

**అంబాజీపేట, మార్చి 4,ప్రభాతవార్త..**

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తే అంబాజీపేట మండలం మాచవరంలో ప్రజాప్రతినిధులు,అధికారులు పరుగులుపెడుతుంటారు. మాచవరం ప్రజలకు దీర్ఘకాలంగా ఉన్న ప్రధాన సమస్య తాగునీటి ఇబ్బందులను తీర్చేస్తున్నామని హడావిడి చేస్తుంటారు. ఎన్నికలయ్యాక ఆ సంగతి మర్చిపోతుంటారు. ఈ హడావిడులు మాచవరం గ్రామ ప్రజలకు అలవాటైపోయింది. 2003లో కొబ్బరికాయ కొట్టిన కామయ్యకోడు రక్షిత తాగునీటి పథకానికి రెండు దశాబ్దాలు దాటినా ఇప్పటికీ మోక్షం కలుగలేదంటే పాలకుల- వైఫల్యమా? అధికారుల నిర్లక్ష్యమా? స్థానిక ప్రజలు ప్రశ్నించలేని తనమా? ఎవరికీ అర్థంకాదు. సార్వత్రిక ఎన్నికలు వస్తే మాత్రం నియోజకవర్గప్రజాప్రతినిధులు రామయ్యకోడు రక్షిత తాగునీటి పథకం గుర్తొస్తాది. శిలాఫలకంపై పేరు చెక్కించుకునే శ్రద్ధ ప్రాజెక్టును పూర్తి చేయాలనుకుంటే ఈ ప్రాజెక్ట్ ఎప్పుడో పూర్తి అయ్యేదని ప్రజలు అనుకుంటున్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామపంచాయితీ పరిధిలోని కామయ్యకోడులో 2003లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో సుమారు రూ.7 కోట్ల అంచనాతో రక్షిత తాగునీటిపథకంను నిర్మించేందుకు భూమిపూజ చేసారు. స్థానిక రైతులనుండి భూమిని సమీకరించడంతో పాటు,పలు కారణాలతో నిర్మాణం వాయిదా పడుతూ వచ్చింది. ప్రభుత్వాలు మారినా తాగునీటి పథకం నిర్మాణ పనులు నత్తనడకనే అనుసరిస్తున్నాయి. 2014లో ఏర్పడిన టీడీపీప్రభుత్వంలో ఎట్టకేలకు అసంపూర్తిగా నిర్మాణం పూర్తి చేసుకున్న తాగునీటి పథరంను 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు పి.గన్నవరంఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి ఆధ్వర్యంలో అప్పటి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. అయినా మాచవరం గ్రామ ప్రజలకు తాగునీరు అందలేదు. నీటిని శుద్ధిచేసే యంత్రం( రాపిడ్ శాండ్ ఫిల్టర్)ను ఏర్పాటు చేయకుండా సాధారణ ఫిల్టర్(మైక్రో ఫిల్టర్) ను ఏర్పాటు చేసారని, దీనివలన నీరు శుద్ధికాదని ప్రజలనుండి అభ్యంతరాలు వ్యక్తం కావడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఆసంగతిని పక్కన పెట్టేసారు. దీనికి అనుసంధానంగా మరో రెండు వాటర్ ట్యాంక్లు నిర్మించాలని, రూ.2.50కోట్లతో ట్యాంక్లు నిర్మించి తాగునీటి అందిస్తామని అప్పట్లో అధికారులు చెప్పారు. 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కామయ్య కోడు రక్షిత తాగునీటి పథకంను పూర్తిచేసి మాచవరం గ్రామ ప్రజల దాహార్తిని తీరుస్తామని హామీనిచ్చారు. అప్పటినుండి రెండు వాటర్ ట్యాంక్ ల నిర్మాణం పూర్తయినా, పైపులైను పూర్తి కాకపోవడంతో త్రాగునీరు అందించలేదు. రాష్ట్రంలో మళ్ళీ సార్వత్రిక ఎన్నికల ' కోడ్' కోచే సమయం సమీపిస్తుండడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. కామయ్యకోడు రక్షిత తాగు నీటి పథకంను మరో సారి ఈనెల 6న పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ప్రారంభిస్తారని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. ఇంతకుముందు ప్రభుత్వంలో ప్రారంభించిన తాగునీటి పథకంను మళ్ళీ ప్రారంభించడం ఎందుకని, ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మారినప్పుడల్లా ప్రారంభించుకుంటూ పోతే మాచవరం గ్రామ ప్రజలు దాహార్తిని ఎప్పుడు తీరుస్తారని ప్రశ్నిస్తున్నారు. తాగునీటి చెరువును చుట్టూ రక్షణ చర్యలు చేపట్టలేదని, చెరువులో పడి ఇద్దరు మృతి చెందారని, గేదెలు, జంతువులు పడి మృతి చెందాయని, ఆ నీటిని అలాగే ఉంచి పథకమున ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

## రూ. కోటి50 లక్షలతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం మార్చి 4, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాంలో పలు అభివృద్ధి పనులుకు సోమవారం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిద్రావిడ సంక్షేమశాఖ నిధులు రూ.కోటి 55 లక్షల ఖర్చుతో చేపట్టే డ్రెయిన్లు, సిసి రోడ్లు లకు ఆయన భూమిపూజ నిర్వహించారు. ముందుగా బెజవాడగార్డెన్స్లో మొదటి వీధిలో రూ.17 లక్షల9వేలతోను, మూడవవీధిలో రూ.23 లక్షల87 వేలతోను, భీమ్నగర్లో రూ.6లక్షల66వేలతోను, మెట్టకూరు ఆదిఆంధ్రపేటలో రూ. లక్షా 54వేలతోను, వాసవీనగర్లో రూ.11లక్షల88వేలతోను, నవాజార్డెన్స్లో రూ.21లక్షల తోను, రాజరాజేశ్వరీనగర్లో రూ.21లక్షల96వేలతోను, కమిడి అండ్ చెల్లె గార్డెన్స్లో రూ.16 లక్షల41వేలతోను, త్యాగరాజవీధిలో రూ.10లక్షల80వేలతోను, దొమ్మేటిపేటలో రూ.4లక్షల 12వేలతోను, దరియాలతిప్పలో రూ.20లక్షల3వేలతోను చేపట్టే పలు కార్యక్రమాలకు ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ఛార్జి పరిపాలన అధికారి కె రామకృష్ణ, ప్రజా పనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖరన్, మున్సిపల్ ఏఇ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ పోలిశెట్టి ఆదినారాయణ నాయకులు పండు సిద్ధార్థ కుమార్, లంకే లోవరాజు, గుండబత్తుల ప్రసాద్, పెట్టా హరి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు చిట్టబ్బాయి విగ్రహా ఆవిష్కరణ

**అమలాపురం,మార్చి4,ప్రభాతవార్త.**

స్థానిక సూర్యనగర్ లోని రాష్ట్ర దృశ్య కళల అకాడమీ చైర్మన్ కుడుపూడి సత్యశైలజ భరత్ ఇంటివద్ద పట్టణ వైసీపీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. పట్టణ పార్టీ అధ్యక్షుడు సంసాని బులినాని అధ్యక్షత న జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ రేపు జరగనున్న దివంగత కుడుపూడి చిట్టిబ్బాయి కాంస్య విగ్రవిష్కరణ ను విజయవంతం చెయ్యాలని పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ సమావేశమై చర్చించారు. మాజీ ఎమ్మెల్యేగా ,వైఎస్సార్ సీపీ జిల్లా మొదటి అధ్యక్షులు గా చేసిన సేవలు గుర్తింపు గా ఈ కార్యక్రమం ను విజయవంతంకి అందరూ కృషి చేయాలని కోరారు. ఇందులో మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, నాయకులు మట్టపర్తి నాగేంద్ర,వాసంశెట్టి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.



## నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చంటిబాబు.

**గోకవరం మార్చి 4 .ప్రభాత వార్త**

గోకవరం మండలంలోని కొత్త పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ను సోమవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ కొత్తపల్లిలో నిర్మించిన నూతన సబ్ స్టేషన్ వల్ల ఈ ప్రాంతంలోని కొత్తపల్లి ,కామరాజుపేట మల్లవరం, గంగంపాలెం, తదితర గ్రామాల్లో విద్యుత్ కొరత తీరడం తోపాటు మెరుగైన విద్యుత్తు అందజేయడం జరుగుతుంది అన్నారు. కావున ఈ ప్రాంత ప్రజలందరూ ఈ విద్యుత్ సబ్ స్టేషన్ ను వినియోగించుకొని సత్ఫలితాల పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు ,ఎంపీటీసీ మజ్జూరి బాబ్జి ,గ్రామ సర్పంచ్ కాటమస్వామి ,వైసీపీ నాయకులు కర్రి సూరారెడ్డి ,వర్షాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




## 'బలమైన ప్రజాస్వామ్యం కోసం యువత భాగస్వామ్యం'కావాలి

### గ్రేడ్ వన్ కార్యదర్శి చక్రవర్తి

**శంఖవరం మార్చి 4 ప్రభాతవార్త**

ప్రజాస్వామ్య వ్యవస్థలో బలమైన ప్రజాస్వామ్యం ద్వారా అభివృద్ధి సాధించవచ్చని, ప్రజాస్వామ్యం కోసం యువత విద్యార్థులు భాగస్వాములు కావాలని కత్తిపూడి గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి కోరారు. మండలంలోని కత్తిపూడిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో సిస్టమాటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ ఓటరు విద్య, ఓటరు అవగాహనను వ్యాప్తి చేయడం మరియు ఓటరు అక్షరాస్యతను ప్రోత్సహించడం కోసం భారత ఎన్నికల సంఘం యొక్క ప్రధాన లక్ష్యమని , ఓటర్లను సిద్ధం చేయడానిక ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానాన్ని వారికి అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. సమాజంలో నిజమైన భాగస్వామ్య ప్రజాస్వామ్యాన్ని నిర్మించడం, అర్హులైన పౌరులందరినీ ఓటు వేయమని ప్రోత్సహించడం మరియు ఎన్నికల సమయంలో ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు ఓటు హక్కు గల ప్రతి ఒక్కరికి ఓటు విలువ తెలియజేసి ఓటు హక్కు వినియోగించుకునేలా కృషి చేయాలని ఆయన కోరారు. పంచాయతీ కార్యాలయంలో పారం6,7,8 లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం 2 కార్యదర్శి వీరబాబు వి ఆర్ ఓ శ్రీనివాస్ పాఠశాలప్రధానోపాధ్యాయురాలు సిబ్బంది పాల్గొన్నారు



## దేశ భవిష్యత్తుకు యువత భాగస్వామ్యం కీలకం

**యు.కొత్తపల్లి, మార్చి 4 ప్రభాతవార్త ::**

దేశ భవిష్యత్తుకు యువత భాగస్వామ్యం కీలకమని ఎంపీడీవో వెంకటనారాయణ అన్నారు. మండల కేంద్రం లో ఉన్న వీవీఎస్ విద్యా సంస్థలలో సోమవారం సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా యువత తమ ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలన్నారు. విజ్ఞతతో తమ ఓటు హక్కును వినియోగించుకుని దేశ భవిష్యత్తులో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఓటు హక్కును సమర్థంగా వినియోగించుకుంటేనే దేశ భవిష్యత్తుకు పునాది ఉంటుందన్నారు. కార్యక్రమంలో వాకతిప్ప పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కొత్తపల్లి, వాకతిప్ప సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# సమర్ధవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

## :ఈఆర్వో జె.వెంకటరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 2 ప్రభాతవార్త,:**

రానున్న సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో వివిధ విభాగాల్లో నియామకమైన ఎన్నికల సిబ్బంది సమర్ధవంతంగా పనిచేయాలని కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్వో, కార్పొరేషన్ కమిషనర్ జె.వెంకటరావు కోరారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో శనివారం సాయంత్రం మోడల్ కోడ్‌ఆఫ్ కాండక్ట్, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిస్టిక్స్ సర్వేలైన్స్ బృందాలు, వీడియో సర్వేలైన్స్ బృందాలు, పోలీస్ సెక్టార్ ఆఫీసర్లు, ఐటి బృందాలకు ఎన్నికల విధులపై శిక్షణనిచ్చారు. డిఎస్పీ కె.హనుమంతరావు, డిఎల్‌డీవో ప్రసాదరావు తోపాటు సెక్టోరల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమితులైన సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లు శిక్షణ నిర్వహించారు. ఎన్నికలు జరిగే రోజున, అంతకుముందు చేపట్టాల్సిన విధులు, బాధ్యతలను వివరించారు. ఈ సందర్భంగా ఈఆర్వో వెంకటరావు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా విధినిర్వహణలో ఉండే సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎటువంటి లోటుపాట్లు, సమస్యలకు ఆస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని, సూచించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఏఈ ఆర్వోలు హరిదాసు, నాగశాస్త్రులు, ఆర్వో డిటి నాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా త్రయంబకేశ్వర స్వామి కళ్యాణం రుద్ర హోమం

## -శ్రీ నవశక్తి క్షేత్ర విశ్వ ధర్మ పరిరక్షణ వేదిక

## పూజ్య శ్రీశ్రీశ్రీ భవాని శంకరానంద స్వామి

**జగ్గంపేట/గండేపల్లి మార్చి 4 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూ కుటుంబం ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం 8వ రోజు విగ్నేశ్వర పూజ, పరిషత్ పంచగవ్య ప్రాసన, గోపూజ, మహా వ్యాసము రుద్రాభిషేకము, బిల్వార్చన, కుంకుమార్చన, రుద్ర హోమం ,వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ మణి, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు పీటలపై కూర్చుని త్రయంబకేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్థివలింగ మహా రుద్రాభిషేకంలో పాల్గొన్న శ్రీ నవశక్తి క్షేత్ర విశ్వ ధర్మ పరిరక్షణ వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ భవాని శంకరానంద స్వామి హాజరై మహా రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. వేలాదిగా భక్తులు పాల్గొని తమ స్వహస్తాలతో కోటిపార్థివలింగాలకు అభిషేకం నిర్వహించారు. గోకవరం గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక ధార్మిక సేవకులు కంబాల శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు. పులిహోర, చక్కర పొంగలి, దద్దోజనం ప్రసాదం భక్తులందరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భవాని శంకరానంద స్వామి మాట్లాడుతూ సృష్టికి మూలం ఓంకార శబ్దమని ముక్కోటి దేవతలను మనం దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేసిన జ్యోతుల నెహ్రూ కైలాసమే ఇక్కడ నిర్మించారన్నట్టుగా ఇంతటి చక్కని దేవాలయాలు నిర్మించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలను ప్రతిష్టించారు. మహా రుద్రాభిషేకం కార్యక్రమం చేయడం అనితర సాధ్యమని అన్నారు. సాయంత్రం ప్రవచనాల సందర్భంగా శివతత్వం గురించి వివరించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాదిగా భక్తులు వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.





# వర్మ వెంటే మేము

**పిఠాపురం, మార్చి 4, ప్రభాతవార్త :**



పిఠాపురం నియోజవర్గం ఉన్న కాపులందరూ వర్మ వెంటే ఉన్నామని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సకుమల్ల గంగాధర్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం నాయకులతో కార్యకర్తలతో, కాపు సోదరులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మూడు మండలాలు రెండు మున్సిపాలిటీలకు సంబంధించిన కాపులందరికీ గత 20 సంవత్సరాలుగా అన్ని విధాల వెన్నుదన్నుగా నిలుస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కు రానున్న ఎన్నికల్లో తమ మద్దతును ఇస్తున్నట్లు తెలిపారు. ఎస్విఎస్ఎన్ వర్మ కుల పరంగా కాపు సామాజిక వర్గం కాకపోయినా నియోజకవర్గంలో ఉన్న కాపులందరికీ వర్మ పరిపాలనలో అందించిన సంక్షేమ పథకాలు, కాపులకు ఇచ్చిన ప్రత్యేక ప్రాధాన్యతలను గురించి వివరించారు. ఇందుకోసం గురువారం కాపుల ఐక్యతను తెలిపేలా కాపు సంఘం ఐక్యవేదిక ద్వారా కాపు సమన్వయ సమావేశం స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా పాత టిడిపి కార్యాలయంలో నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథి, ప్రత్యేక ఆహ్వానితులుగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్ వర్మ విచ్చేస్తారన్నారు. నియోజకవర్గంలో ఉన్న కాపు సోదరులందరూ వర్మకు మద్దతు తెలిపేందుకు కాపు సోదరుల సంఘటితను, సత్తాను చూపించేందుకు ప్రతి ఒక్కరు తప్పక హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాపు సామాజిక వర్గ నాయకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇల్లు-రిజిస్ట్రేషన్ విప్లవాత్మక నిర్ణయం

## :సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 2(ప్రభాతవార్త):**

రాష్ట్రంలో అర్హత ప్రామాణికంగా పేదలందరికీ ఇళ్ల స్థలం పట్టాలతో పాటు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసి అప్పగించి ఇవ్వడం ఒక విప్లవాత్మక చర్యని సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. స్థానిక ఉప్పాడ కొత్తపల్లిలో 10,11,12 డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు సుమారు 23 ఎకరాల లేఅవుట్‌లో 889 మంది కి శనివారం ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలు, కొమరగిరిలో నిర్మిస్తున్న ఇళ్ళను బస్సులలో తీసుకువెళ్ళి చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది అక్కాచెల్లెమ్మలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్ళ స్థలాలను జారీ చేస్తున్నారన్నారు. పట్టాలు పొందిన మహిళలందరికీ తమ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే శరవేగంగా గృహనిర్మాణాలు చేపట్టి 18 నెలల వ్యవధిలో స్వగృహప్రవేశం చేయించి సొంతింటికలను నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, కార్యదర్శి ఎం.ఏసుబాబు, మాజీ మేయర్, వైఎస్‌ఆర్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎఎంసీ ఛైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్, ఐటిసెల్ ఛైర్‌పర్సన్ కృష్ణప్రియ, పలువురు మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో మళ్లీ అన్న క్యాంటీన్ లు

## గండేపల్లి మండల వైస్ ఎంపీపీ కుంచే రాజా

**జగ్గంపేట/గండేపల్లి మార్చి 4 (ప్రభాతవార్త):**

స్థానిక ఎన్.టి.ఆర్ కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నారు. గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన స్వర్గీయ కుంచే సత్తిబాబు జ్ఞాపకార్థం వారి కుమారుడు గండేపల్లి వైస్ ఎంపీపీ కుంచే రాజా ఆర్థిక సహాయంతో అన్న క్యాంటీన్ లో అన్నదానం నిర్వహించారు. ఆయనే స్వయంగా పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో 13 నెలలుగా దాతల సహకారంతో పేదలకు ఉచితంగా అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి అన్నదానం నిర్వహించడం ఒక గొప్ప కార్యక్రమం అని ఈ కార్యక్రమంలో నేను కూడా భాగస్వామి అవ్వడం ఎంతో ఆనందంగా ఉందని రేపు రాబోయే రోజుల్లో టిడిపి జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ అన్న క్యాంటీన్ తెచ్చుకుని పేదలకు ఐదు రూపాయలకే అన్నం అందించడం జరుగుతుందని ప్రతి మండలంలో కూడా ఈ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా వచ్చే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు, సూరంపాలెం బాలు, కుంచే రామకృష్ణ, దాపర్తి సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో ఎక్కడా లేని విధంగా రిజిస్ట్రేషన్లు పట్టాలు పంపిణీ

## -మాజీ మంత్రి తోట నరసింహం

**గండేపల్లి మార్చి 4 (ప్రభాతవార్త):**

మండల కేంద్రమైన గండేపల్లి లో ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం జగనన్న ఇల్లు పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జగ్గంపేట వైసిపి ఇన్చార్జ్ తోట నరసింహం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోని లేనివిధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అర్హులకు నేరుగా రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను పంపిణీ ఘనత ముఖ్యమంత్రికి దక్కిందని అన్నారు రాబోయే ఎన్నికల్లో ఇటువంటి కార్యక్రమాలు మరియు ముఖ్యంగా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని అందరూ ఆశీర్వదించాలని ఆయన ముఖ్యమంత్రి అవ్వాలంటే ఇక్కడ జగ్గంపేటలో ఎమ్మెల్యే గా నన్ను ఎంపీగా సునీల్ ను మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించవలసిన బాధ్యత మీకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు 990 పట్టాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగల్ల దొరబాబు, వైస్ ఎంపీపీ బిట్రావెంకటలక్ష్మి రమణ, రామకుర్తి మూర్తి, పరిమి వెంకటేశ్వరరావు,మద్దిపట్ల రామకృష్ణ,తాళ్లూరి మధు కుమార్, పాలచర్ల వెంకన్న చౌదరి, ములంపాక సురేష్, సానిపిని తారకం, నిమ్మలపూడి శ్రీహరి,ఎంపీడీవో హనుమంతరావు, తహాసిల్దార్ చిరంజీవి, డిటి దివ్యభారతి, ఈవోపీఆర్టి మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ బాటలో మేమంతా నడుచుకుంటాం

## -గండేపల్లి మండల జనసేన సైనికులు

**గండేపల్లి మార్చి 4 (ప్రభాతవార్త):**

పవన్ కళ్యాణ్ తోనే మేమంతా నడుచుకుంటామని గండేపల్లి మండల జనసైనికులు తెలిపారు. గండేపల్లి మండలం మల్లేపల్లి లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి, సూరంపాలెం గ్రామ ఉప సర్పంచ్ సూరంపాలెం బాలు, జన సైనికులు ఏర్పాటుచేసిన సమావేశంలో బాలు మాట్లాడుతూ ఇటీవల పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయానికి మన రాష్ట్రంలో ఎంతోమంది ఇన్చార్జులు మనస్థాపన చెందిన మాట వాస్తవమే. కేవలం రెండు రోజులలోనే ఆలోచించి సర్దుకుపోయి తాడేపల్లి గూడెం సభని విజయవంతం చేసామన్నారు.అలాగే గండేపల్లి మండలం లో పాటంశెట్టి సూర్య చంద్ర గత ఆరు సంవత్సరాలుగా పార్టీలో ఉంటూ కష్టపడుతూ వచ్చారు. ఆయన కూడా మనస్థాపించారు.దానికి మద్దతుగా జనసేన సైనికులు నిలిచారు. కానీ దాన్ని ఆయుధంగా తీసుకొని ఆయన పవన్ కళ్యాణ్ నిర్ణయానికి వ్యతిరేకంగా దీక్ష చేపట్టి ఆయన ఆవేశపూరితంగా నేను ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని చెప్పి, స్వచ్ఛందంగా దీక్ష విరమించడం జరిగిందన్నారు.నిన్న జగ్గంపేట మండలం రాజుపూడి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి నియోజకవర్గ నాలుగు మండలాల నుంచి కూడా జనసేన సైనికులు పిలిచి మీ అభిప్రాయాలు తెలియజేయండి దాన్నిబట్టి నిర్ణయం తీసుకుందాం మన భవిష్యత్ కార్యక్రమం రాజకీయ భవిష్యత్తు గురించి మాట్లాడుకుందాం అని చెప్పేసి ఆయన పిలుపునిస్తే, వందలాది మంది జనసేన సైనికులు ఆ సభలో పాల్గొని కొంచెం మంది మీరు పార్టీలో ఉండాలి మీ కష్టానికి తగిన ఫలితం వస్తుందని సలహాలు చెప్పిన ఆయన ఏ మాత్రం పట్టించుకోకుండా ఆయన సొంత నిర్ణయం ఇండిపెండెంట్ గా పోటీ చేసి సామాన్యుడిగా నేను అసెంబ్లీకి వెళ్తాననీ, నన్ను పవన్ కళ్యాణ్ నమ్మలేదని ఆవేదంతోనే మాట్లాడారు.ఆయన జనసేన పార్టీలోనే ఉంటూ జనసేన జెండాతోటే ఉంటూ నేను ఇండిపెండెంట్గా పోటీ చేస్తానని చెప్పారన్నారు.మభ్య పెట్టే మాటలు మాట్లాడి జనసేన సైనికుల్ని మోసం చేస్తున్నారని తెలియజేశారు.ధైర్యం ఉంటే పార్టీ కండువా తీసి పక్కనపెట్టి పవన్ కళ్యాణ్ బొమ్మ పక్కనపెట్టి ఆయన నిర్భయంగా ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగి గెలిచి అసెంబ్లీకి వెళ్లాలని అని హెచ్చరించారు. అంతేతప్ప మోసపూరితమైన మాటలతోటి అమాయకులైన జనసేన సైనికుల్ని మోసగించే విధంగా నేను జనసేన పార్టీలోనే ఉంటాను, పవన్ కళ్యాణ్ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేస్తానని మాయ మాటలు చెప్పి జనసేన సైనికులు ఎవరు నమ్మవద్దని మనందరం పవన్ కళ్యాణ్ ని చూసి ఆయన సిద్ధాంతా లు విధానాలు నచ్చి పార్టీలోకి వచ్చినవాళ్ళాం అని అన్నారు. పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్న మన రాష్ట్ర శ్రేయసు కోసం పనిచేద్దాం.పార్టీలో పని చేసే వాళ్ళందరికీ న్యాయం చేసే విధంగా పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో కార్యాచరణ చేస్తారని పూర్తి విశ్వాసంతో మాట్లాడారు. అలాగే జనసేన పార్టీలో మొదటి నుంచి కష్టపడిన ప్రతి ఒక్కరు కూడా జనసేన పార్టీ అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసమే పని చేస్తారని స్వార్థానికి స్వలాభానికి చూసుకోరని అలాంటి జనసేన సైనికులే పార్టీలో ఉన్నారని నేటికీ నాటికి ఏనాటికి కూడా పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని శిరసా వహిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీలో కొనసాగుతానని మోసపూరిత మాటలు చెప్పే పాఠంశెట్టి సూర్యచంద్రకి ఇక్కడ జనసైనికులు ఇచ్చే సందేశం ఒకటే మీరు మీ మీద ఉన్న ఆరోపణలు నిజం అవుతాయని మీ మీద ఇంకా వ్యతిరేకత పెరుగుతుందని భయంతోటి నెపంతోటి ఇంకా జనసేన పార్టీలోనే కొనసాగుతాను అని మాయమాటలు చెబుతున్నారని అది సబబు కాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల జనసైనికులు పాల్గొన్నారు.



## నేడు ఐసెట్ నోటిఫికేషన్ జారీ

### 7 నుంచి ఏప్రిల్ 30 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్ నేడు(మంగళవారం) జారీ కానుంది. ఇందుకు సంబంధించిన దరఖాస్తు లను మార్చి 7 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఐసెట్- 2024 ను కాకతీయ యూనివర్సిటీ నిర్వహిస్తుంది. టీఎస్ ఐసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్ నరసింహచారి. నేడు నోటిఫికేషన్ జారీ కాగానే ఈ నెల 7 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30 వరకు అప రాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించ నున్నారు. అపరాధ రుసుం రూ. 250, రూ. 500తో మే 17 నుంచి 27 వరకు దరఖాస్తు లను స్వీకరిస్తారు. పరీక్షలను జూన్ 4, 5 తేదిల్లో రెండు సెషన్‌లలో నిర్వహి స్తారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు.

## 14 కేంద్రాల్లో ప్రారంభమైన ఇంటర్ సంస్కృతం మూల్యాంకనం

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమై కొనసాగుతున్నాయి. ఐదు రోజులుగా పరీక్షలు కొనసాగుతున్నాయి. పరీక్షలు కొనసాగుతున్నప్పటికీ.. ఎక్కువ జవాబు పత్రాలు ఉన సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం నుంచి ప్రారంభ మైంది. రాష్ట్రంలోని 14 కేంద్రాల్లో సంస్కృతం మూల్యాంకనం ప్రారంభం అయింది. రాష్ట్రంలోని 15 మూల్యాంకన కేంద్రాలు ఉండగా.. వాటిలో హైదరాబాద్‌లోని ఎంఏఎంలో ఒకేషనల్ విద్యార్థులకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం జరుగుతుంది. దీంతో రాష్ట్రంలోని 14 మూల్యాంకన కేంద్రాల్లో సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం ప్రారంభమయింది. సంస్కృతం జవాబు పత్రాలు రాష్ట్రంలో 7.60 లక్షల వరకు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఇక ఈ నెల 16 నుంచి విడతలవారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాం కనాన్ని ప్రారంభించనున్నారు. మొత్తం 4 విడ తల్లో మూల్యాంకనాన్ని కొనసాగిస్తారు.

## రాజకీయాలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు

### రామగుండం మేయర్, 20 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరిక

### పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, మార్చి 4,ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరి వద్దకు అభివృద్ధి సంక్షేమం పథకాలు తీసుకెళతామని ఇప్పటికే నాలుగు గ్యారెంటీలు అమలు పరిచామని మిగితావి కూడా అమలు పరుస్తామని పరిశ్రమలు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో రామగుండం మునిసిపల్ మేయర్ బంగి అనిల్‌కుమార్‌తోపాటు కార్పొరేషన్‌లో 20 మంది బిఆర్ఎస్‌కు చెందిన కార్పొరేటర్లు గాంధీభవన్‌లో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఏఐసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్‌మున్షి, రోహిత్‌చౌదరి, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ చేరిన ప్రజాప్రతినిధులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ వచ్చేఎన్నికలలో ఎంపి సీటు గెలిపించుకోవడానికి పాత కాంగ్రెస్‌వాళ్ళం కొత్తవాళ్ళను కలుపుకొని ముందుకు వెళ్తామని ఆయన చెప్పారు.అభివృద్ధి విషయంలో ఏలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటాం అని తెలిపారు.ప్రజలలో కాంగ్రెస్‌పార్టీ పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తో సాధ్యమన్నారు. ప్రతినియోజకవర్గంకు నిధులు అందిస్తామని ఆయన తెలిపారు.

## నీటి వాటా తేల్చకుండా ఓట్లడికే హక్కు ప్రధాని మోడీకి లేదు

### కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై ఎందుకు విచారణ చేయలేదు? :మంత్రి జూపల్లి కృష్ణారావు



సోమవారం సచివాలయంలోని మీడియా సెంటర్‌లో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాన్ని బట్టి తెలంగాణ వాటాను తేల్చడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నీటి వాటా తేల్చకుండా తెలంగాణ ప్రజల ఓట్లడిగే నైతిక హక్కు ప్రధాని నరేంద్ర మోదీకి లేదని వ్యాఖ్యానించారు. సోమవారం తెలంగాణ సచివాలయంలోని మీడియా సెంటర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ హడావుడిగా పార్లమెంటులో బిల్లు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను ఏపీలో క లిపిన బీజేపీ ప్రభుత్వం కృష్ణా జలాల్లో నీటి వాటాను ఎందుకు తేల్చడం లేదని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఎందకు జాతీయ హోదాను కల్పించడం లేదనీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది అవినీతి, బంధుప్రీతి అని ప్రధాని మోదీ విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కల్వకుంట్ల కుటుంబానిది అవినీతి, బంధుప్రీతి అంటే ఒక అర్థం ఉందనీ, కానీ, గాడిదను గుర్రాన్ని ఒకే గాటన కట్టడం సరికాదని వ్యాఖ్యానించారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణలర్పించారన గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని తెలిసి కూడా ఎందకు దర్యాప్తు చేయించలేదో సమాధానం చెప్పాలని మోదీని డిమాండ్ చేశారు. తెలంగాణపై కక్ష సాధింపు చర్యలలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కేటాయింపులో తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారనీ, రానున్న లోక్‌సభ ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీకి రెండు సీట్లు గెలవడం కూడా కష్టమే అని సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు.

## రేపటి నుంచి ఎడ్‌సెట్-2024 దరఖాస్తుల స్వీకరణ

### నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2024కి సంబంధించిన దరఖాస్తులను రేపటి(బుధవారం) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించను న్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. ఇందకు సంబంధించిన దరఖాస్తులను రేపటి నుంచి మే 6 వరకు అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 23న పరీక్షను నిర్వహించనున్నారు. ఎడ్‌సెట్-2024 పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. కన్వీనర్‌గా ప్రొఫెసర్ మృణాళిని నియమించారు. ఈ నెల 6 నుంచి ఎడ్‌సెట్ మే 6 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 13 వరకు స్వీకరిస్తారు. మే 23న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు.

### రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసు..

## హైకోర్టులో డైరెక్టర్ క్రిష్ పిటిషన్ ఉపసంహారణ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన గచ్చిబౌలిలోని రాడిసన్ హోటల్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసులో సోమవారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తనను అన్యాయంగా ఇరికిస్తున్నారని ఆరోపిస్తూ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జా గర్లమూడి పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. క్రిష్‌కు పోలీసులు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహింగా నెగెటివ్ రిపోర్టు రావడంతో ఆయనకు ఊరట లభించింది. ఆయన పోలీసుల ఎదుట విచారణకు హాజరై నాలుగు గంటలపాటు వారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం ఆయన తన న్యాయవాదితో చర్చించి హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

## ముగ్గురు కుమారులకు ఉరివేసి తండ్రి ఆత్మహత్య

### నలుగురుని మింగిన డబ్బు అత్యాశ

### రంగారెడ్డి జిల్లాలో దారుణం

**శంకర్‌పల్లి, మార్చి 4, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం టంగు టూరులో ఘోరం జరిగింది. స్కీంల పేరుతో ధనం సంపాదించాలనే అత్యాశ ఆ కుటుంబాన్ని మింగేసింది. ముగ్గురు కుమారులకు ఉరివేసి తానూ వ్యవ సాయ క్షేత్రంలోని షెడ్డువద్ద ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం టంగుటూరు గ్రామానికి చెందిన నీరటి రవికుమార్ (35) భార్య శ్రీలత, ముగ్గురు కుమారులు సాయికిరణ్ (13), మోహిత్‌కుమార్ (12), ఉదయ్ కిరణ్ (6)తో కలిసి జీవిస్తున్నాడు. రెండేళ్ల కిందట ఎపిలోని విజయనగరం జిల్లా రాజాంలో ఉన్న జీఎస్ఎస్ ఫౌండేషన్ నడిపే వ్యక్తులతో రవికుమార్‌కు పరిచయం ఏర్పడింది. ఆ ఫౌండేషన్ ద్వారా స్కీంల పేరిట పలువురుతో పెద్ద మొత్తంలో డబ్బులు కట్టించాడు. లక్ష రూపాయలు కడితే నెల తర్వాత ఆ మొత్తం కట్టిన వ్యక్తికి రూ.50 వేలు ఇవ్వడం, ఇంకా ఇటువంటి పలు ఆకర్షణీయమైన స్కీంల ద్వారా పరిచయాలు ఉన్న ప్రతిచోట డబ్బులు కట్టించాడు. ఇలా రూ.75 కోట్ల వరకు ప్రజల నుంచి ఆ ఫౌండేషన్‌కు అందినట్లు తెలుస్తోంది. కొన్ని రోజులుపాటు తిరిగి చెల్లింపులు బాగానే జరిగినా గత ఏడాది డిసెంబర్ నుంచి డబ్బు కట్టివారికి నగదు చెల్లింపు జరగకపోవడంతో వారు ఒత్తిడి చేయడం ప్రారంభించారు. పైగా గత యేడాది డిసెంబర్‌లో ఫౌండేషన్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితిలో ఏం చేయాలో తెలియని రవికుమార్ బలవన్మరణానికి ఒడిగట్టాడు. రవికుమార్ కుటుంబంతో కలిసి శంకర్‌పల్లిలో ఇల్లుఅద్దెకు తీసుకుని ఉంటున్నాడు. కుమారులు సాయికిరణ్, మోహిత్‌కుమార్ చిలుకూరులోని గురుకుల రెసిడెన్సియల్ పాఠశాలలో చదువుకుంటున్నారు. మూడో కుమారుడు ఉదయ్‌కిరణ్ శంకర్‌పల్లిలోని రేవతి స్కూల్లో యుకెజి చదువుతున్నాడు. రవికుమార్ భార్య శ్రీలత ఈ నెల 3న తల్లిగారి ఇంటికి బుల్కాపూర్ వెళ్లింది. రవికుమార్ మూడో కుమారుడు ఉదయ్‌కిరణ్‌ను వెంటబెట్టుకుని చిలుకూరు గురుకుల రెసిడెన్సియల్ స్కూల్‌కు వెళ్లి మిగతా ఇద్దరు కుమారులను ఆదివారం సాయంత్రానికి ఇంటికి తీసుకువచ్చాడు. అదే రాత్రి ముగ్గురు పిల్లలకు ఉరివేసి, ఆ తర్వాత రవికుమార్ కూడా అర్థరాత్రి తన పొలం వద్దకు వెళ్లి ఉరేసుకున్నాడు. సోమవారం ఉదయం పక్కింటి వారు ఇంట్లోకి వెళ్లి గమనించి మోకిల పోలీసులకు సమాచారం అందించారు. నలుగురు మృతదేహాలను పోస్టుమార్టంకు పంపించి క్లూస్ టీంతో దర్యాప్తు చేపట్టారు. నార్సింగ్ ఏసిపి రమణగౌడ్, మోకిల సిఐ వీరబాబు, శంకర్‌పల్లి సిఐ వినాయక్‌రెడ్డి, శంకర్‌పల్లి డిఐ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్ఐలు కోటేశ్వరరావు, సంతోష్‌రెడ్డిలు సంఘటన ప్రదేశానికి చేరుకుని వివరాలు సేకరించారు.

## విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

### ముషీరాబాద్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మార్చి 4, ప్రభాతవార్త:** ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా విద్య, వైద్యంకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని బీసీ సంక్షేమం, రవాణాశాఖామంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన ముషీరాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, భోలక్‌పూర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని ఆయన స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్‌లతో కలసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో మన బస్తీ, మన బడి కార్యక్రమంలో భాగంగా అనేక పాఠశాలలను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కార్పోరేట్ పాఠశాలలో ఉండే విద్య కన్నా మెరుగైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫీజులు కట్టలేని తల్లి తండ్రులకు ఆసరాగా ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఒక విద్యార్థి నాయకునిగా పేదలకు అందించే విద్య, వైద్యంలో ఎటువంటి రాజకీయాలకు తావివ్వబోమని, ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫౌండేషన్, బిఈ కంపెనీ యాజమాన్యం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మానవతా దృక్పథంతో మూడు కోట్ల రూపాయలు నూతన భవన నిర్మాణానికి ఇవ్వటమే కాకుండా ఆసుపత్రిలో ఎక్విమెంట్స్ కోసం మరో 12 లక్షలు ఇవ్వటం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి స్వచ్ఛంధ సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వానికి, ప్రజలకు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా పాఠశాల భవనం, ఆసుపత్రి భవనాలను నిర్మాణం చేసుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు ప్రజల అవసరాలు తీర్చేందుకు సామాజిక బాధ్యతతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన నిర్మాణం కూడా త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటు లోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్ దాట్ల ఫైండేషన్ కమిటీ ఛైర్మన్ ఐ.వి.ఆర్.కృష్ణారావు, ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఇంద్ర, భోలక్‌పూర్ కార్పోరేటర్ గౌసుద్దీన్, ఎస్ఆర్‌డి సంస్థ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాళ్‌రెడ్డి, గోరక్‌నాథ్, మాజీ కార్పోరేటర్‌లు కల్పనాయాదవ్, వాజిద్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు పట్నం నాగభూషణం, ఆసుప్రతి ఎస్‌పీహెచ్‌ఓలు డాక్టర్ పద్మజ, హేమలత, వైద్యాధికారులు డాక్టర్ దీప్తి ప్రియాంక, డాక్టర్ అనిల్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**బ్యానర్‌పై ఫొటో లేదని కార్పొరేటర్ ఆగ్రహం:** ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రారంభ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన బ్యానర్‌పై తన ఫొటో లేదని భోలక్‌పూర్ కార్పొరేటర్ గౌసుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొటోకాల్ పాటించరా అంటూ అధికారులను నిలదీశారు. అధికారులు బ్యానర్ తీసివేసి, సర్దిచెప్పటంతో గొడవ సద్దుమణిగింది.

## ఇంటర్ పరీక్షల్లో 13 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

### సంగారెడ్డిలోనే 11 కేసులు నమోదు

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఫిబ్రవరి 29 నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం గణితం పేపర్-1ఏ, బోటనీ పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-1 పరీక్షలు జరిగాయి. రాష్ట్రంలో సోమవారం జరిగిన పరీక్షల్లో భారీగా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 13 కేసులు నమోదు కాగా.. ఒక్క సంగారెడ్డిలోనే 11 కేసులు నమోదయ్యాయి.. మరో రెండు కేసులు నిజామాబాద్‌లో నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం జరిగిన పరీక్షలకు 95.60 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రకటనలో తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షలకు 5,32,683 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా వారిలో 5,09,194 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 95.60 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా .. 23,489 మంది గైర్హాజరు అయ్యారు. ఇంటర్ పరీక్షల పరిశీలనకు ఇంటర్ బోర్డు నుంచి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు అబ్జర్వర్స్‌ను పంపించినట్టు బోర్డు కార్యదర్శి తెలిపారు.

## టెట్, డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

### 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 4, ప్రభాతవార్త:** టెట్ పాస్ కాకపోతే డిఎస్సీకి అర్హత లేదని, తక్షణమే టెట్ పరీక్ష నిర్వహించాలని, డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో టెట్ వేయాలని, 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 25వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పీఆర్‌సీ కమిటీ రిపోర్ట్‌లో ఉన్న తరువాత కేవలం 11 వేల టీచర్ పోస్టుల భర్తీకై డిఎస్సీ ప్రకటించటం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. టెట్ నోటిఫికేషన్ తక్షణమే ప్రకటించాలని, ఎయిడెడ్ పాఠశాలలో సంవత్సరాల తరబడి ఖాళీగా ఉన్న 4,900 పోస్టులు ఇప్పటికైనా భర్తీ చేయాలని సూచించారు. 25 సంవత్సరాలుగా జూనియర్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయటం లేదని, అదే స్వీపర్లు, అటెండర్లు లేరని, ఆ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో నాయకులు గువ్వల భరత్, నందగోపాల్, సుధాకర్, వేముల రామకృష్ణ, నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

## విత్తనాభివృద్ధి సంస్థ సేకరిస్తున్న ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి


### సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని లేఖ

**హైదరాబాద్, మార్చి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కొనుగోలు చేస్తున్న ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో పండిన వరి ధాన్యానికి సంబంధించి బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ధర పలుకుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా సేకరిస్తున్న ధాన్యానికి తక్కువ ధర చెల్లిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ రూ. 3200 చెల్లిస్తుండగా.. పౌరసరఫరాల శాక రూ. 2183 నుంచి రూ. 2203 మాత్రమే చెల్లిస్తున్నారని సీఎంకి రాసిన లేఖలో కూనంనేని పేర్కొన్నారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ వారు విత్తనాల కోసం సేకరిస్తున్న ధాన్యానికి కేవలం రూ. 2140 మాత్రమే చెల్లిస్తున్నారు. 20 శాతం కోతపెట్టి రైతులను నష్టపరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధర ప్రకారం క్వింటాల్‌కి రూ. 3200 చెల్లించాలని లేదా ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు క్వింటాల్‌కి రూ. 500 బోనస్ ఇచ్చేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

## లక్ష్యం.. పట్టుదలతో దూసుకెళ్తోన్న ప్రధాని మోడీ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### సైన్స్‌సిటీకి శంకుస్థాపనలు చేసిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, డా. జితేంద్రసింగ్



**హైదరాబాద్ (తార్నాక), మార్చి 4, ప్రభాతవార్త:** లక్ష్యం...గమ్యం... పట్టుదలతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశాన్ని అభివృద్ధి పథం లోకి తీసుకెళ్లుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొ న్నారు. తార్నాకలోని సీఎస్ఆర్ఆర్...ఐఐసీటీ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సైన్స్‌సిటీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డా.జితేంద్ర సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా కూడా దేశం ఎలాంటి అభివృద్ధి చెందలేదన్నారు. 140 కోట్ల మంది ప్రజల కోసం ప్రధాని నరేంద్రమోది వికసిత్ భారత్‌గా జెండాను పెట్టారని చెప్పారు. 2047 సంవత్సరం వరకు భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా కావాలని ప్రధాని కృషి చేస్తున్నారని చెప్పారు. నగరంలో ఎన్నో ఇనిస్టిట్యూట్‌లు ఉన్నాయని నేడు మరొక సైన్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో సైన్స్ సిటీగా అభివృద్ధి చెందాలన్నదే మాలక్ష్యం అన్నారు. సైన్స్ సిటి ఏర్పాటు కోసం మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ రాస్తే భూమి ఇవ్వలేదని ఆరోపించారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో మాట్లాడి నేడు కేంద్రానికి సంభందించిన భూమిలో సైన్స్‌సిటీని నిర్మించుకోబోతున్నామని చెప్పారు. యువశక్తి విజ్ఞాన సామర్థ్యానికి పదును పెట్టి ప్రపంచాన్ని జయించడానికి సైన్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు దేశంలో చాల అవసరం అన్నారు. న్యూఎడ్యూకేషన్ పాలసీలో కేంద్రం విధాన పరమైన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ఈ సెంటర్ తెలంగాణలో కీలక భూమిక పోషించబోతుందన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖ ఆద్వర్యంలో స్కీం ఫర్ ప్రమోషన్స్ ఆఫ్ కల్చర్ ఆఫ్ సైన్స్‌లో భాగంగా సీఎస్ఐఆర్...ఐఐసీటీతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిడా. జితేంద్ర సింగ్ మాట్లాడుతూ 2047 వరకు వికసిత్ భారత్ కావడమే లక్ష్యంగా నరేంద్రమోది పనిచేస్తున్నారని చెప్పారు. సైన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్లుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ డా.శేఖర్, ఎన్‌సీఎస్ఎం డైరెక్టర్ జనరల్ ఎ.డి చౌదరి, సీఎస్ఆర్ఆర్ ఐఐసీటీ డైరెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఒయుకు పూర్వవిద్యార్థి గోపాల్ టి.కె.కృష్ణ రూ.5 కోట్ల విరాళం

### వర్సిటీలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు పూర్వవిద్యార్థుల కృషి ప్రశంసనీయం: విసి ప్రొ.రవీందర్‌యాదవ్

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 4, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలను మెరుగు పరుచడంలో పూర్వవిద్యార్థుల కృషి ఎంతో గొప్పదని ఓ.యూ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.రవీందర్‌యాదవ్ పేర్కొన్నారు. ఓ.యూ పూర్వవిద్యార్థులు, సీఎస్ఆర్ కింద వచ్చిన నిధులతో మైనింగ్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ భవనాలకు సోమవారం వైస్‌చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ పూర్వ విద్యార్థి అమెరికాలో ఉండే గోపాల్ టి.కె కృష్ణ, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీ నారాయణతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఎలక్ట్రికల్ డిపార్ట్ మెంట్‌లో చదివిన పూర్వవిద్యార్థులు టి.కె.కృష్ణ ఇచ్చిన రూ. 5కోట్ల భారీవిరాళంతో తన గురువు ప్రొ.వై.నరసింహన్ పేరు మీద భవ నాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ అకాడమిక్ వాతావరణాన్ని మౌలికవసతులను బలోపేతం చేసేందుకు పూర్వవిద్యార్థులు కృషి చేయాలని కోరారు. రూ. 5కోట్ల విరాళంతో చరిత్ర సృష్టించిన గోపాల్ టి.కె.కృష్ణకు కృతజ్ఞతలన్నారు. పూర్వవిద్యార్థుల సంఘాలు, ఒయు ఫౌండేషన్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని కొనియాడారు. అనంతరం గోపాల్ టి.కె కృష్ణ మాట్లాడుతూ తాను చదివిన విద్యాసంస్థకు ఏదైనా చేయాలనే తన చిరకాల వాంఛ నెర వేరిందన్నారు. అందుకు అవకాశం కల్పించిన ఓ.యూకు కృతజ్ఞ తలన్నారు. నాటి పేదరికం వల్లే ఈరోజు ఇలా నిలబడగలిగానని చెప్పారు. 77 యేళ్ల వయసు ఉన్న తాను ఇంకా రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అలుమ్మీ అసోసియేషన్(యూసీఇ), ఓ.యూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఓ.యూ ఫౌండేషన్ సంయుక్తగా గోపాల్ టి.కె.కృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. పి.చంద్రశేఖర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేష్, ప్రొ.విద్యాసాగర్, ప్రొ.మంగు, పూర్వవిద్యార్థి సంఘం అధ్యక్షుడు విజయ్ దేవరకొండతోపాటు పలువురు పాల్గొన్నారు.



ఎలక్ట్రికల్, మైనింగ్ డిపార్ట్‌మెంట్ల నూతన భవనానికి శంకుస్థాపన చేస్తున్న విసి ప్రొ.రవీందర్ యాదవ్, విరాళాల దాత పూర్వవిద్యార్థి టి.కె.కృష్ణ దంపతులు

# అతిపెద్ద మహిళల మార్కెట్ !



ఇమా కైతల్.. ప్రపంచంలోనే అతిపెద్ద మహిళల మార్కెట్! మైతేయి భాషలో ఇమా కైతల్ అంటే.. అమ్మల మార్కెట్, ఇంఫాల్‌లోనే అత్యంత రద్దీగా ఉండే మార్కెట్ ఇది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ అమ్మే వారికి ఊపిరిసలపనంత బిజీ ప్రదేశమిది. మొత్తం మూడు అతిపెద్ద మల్టీ స్టోరీ భవనాల్లో 5వేలకు పైగా దుకాణాలతో నిత్యం కళకళలాడుతూ ఉంటుంది. దుకాణదారులందరూ మహిలలే అవడం ఇక్కడి ప్రత్యేకత. మగవారూ ఇక్కడికి రావొచ్చు. కానీ అమ్మడానికి కాదు, సరకులు కొనడానికీ, ఛాయ్ అందించడానికీ లేదా సెక్యూరిటీ గార్డ్స్‌గా మాత్రమే అయితే ఇక్కడి సంప్రదాయం ప్రకారం. పెళ్లయిన మహిళలకు మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. వాళ్లనూ, రిటైర్ అవబోతోన్న మరో మహళ నామినేట్ చేయాల్సి ఉంటుంది. అందుకు సాధారణంగా సోదరి, కూతురు, కోడలు వంటి కుటుంబ సభ్యులను వాళ్లు ఎంచుకుంటారు.

**ఎలా ఏర్పడిందంటే...** 16శతాబ్దంలో కుంగ్లీపక్ సామ్రాజ్యంలో ఇది బహిరంగ మార్కెట్‌లా ఉండేది. అయితే, 1533లో పొరుగుదేశాలతో యుద్ధం కారణంగా, రాజ్యాన్ని రక్షించుకోవడం కోసం మణిపుర్‌లోని మగవారందరికీ సైనిక శిక్షణను తప్పనిసరి చేశారు. దాంతో నగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అడవారిపైనే పడింది. అప్పుడే కూరగాయలు, చేపలు..ఇలా రకరకాల ఉత్పత్తులను వీరే అమ్మేవారు. అలా ఆ మార్కెట్ అనతి కాలంలోనే ఆ ప్రాంత ఎకనామిక్ హబ్‌గా మారింది. సామాజికంగా, రాజకీయంగానూ ఇలా కైతల్ మహిళలు మరింత ప్రభావవంతంగా మారారు. 500 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఇది. ప్రపంచంలోనే అతిపెద్దమహిళల మార్కెట్ !



**అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..**

# ఆడవారికి గౌరవమేది ?



**ఏటా మహిళా దినోత్సవం నాడు మహిళల గురించి, వారి స్థాయిని గురించి హోదా గురించి చాలాగట్టిగా చెబుతాం. అప్పటికే అది తర్వాత మహిళలు అంటే కించిత్తు గౌరవం కూడ చూపరు.** చాలా మంది మగవాళ్ళు ఆడవారిని ఏక సంభోదనతో మాట్లాడటంక్షమించరాని నేరం మన భారతీయ సంస్కృతిలో ఆడవారిని అమ్మ అనటం కద్దు. ఒక ఆడ మగ మాట్లాడుతున్నప్పుడు మంచి వాతావరణంతో వారి సంభాషణ సాగాలి. అగౌరవంగా మాట్లాడటం ఎవరికీ తగదు. వెకిలి చేష్టలి ద్వంద అర్థాలు వచ్చేటట్లుగా మాట్లాడటం ఏ స్థాయి వారికయినామంచిది కాదు. ముఖ్యంగా చదువుకుంటున్న అమ్మాయలు లైంగికంగా వివిధ వేధింపులకు గురి అవుతున్నారు. ఎక్కువగా అధ్యాపకుల అజమాయిషీ వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. వివిధ కోర్సులు అభ్యస్తితున్న అమ్మాయిల మార్కులు ఆయా అధ్యాపకుల చేతులలో అన్నప్పుడు అమ్మాయిలు పడే వేదన అంతా ఇంతా కాదు. చూపులతో, వెకిలి చేష్టలతో ఎంతో మంది అమ్మాయిలను పలువురు అధ్యపక బృందం వారు వేధించటం వార్త పత్రికలలో చూస్తున్నదే ఆడవారికి గౌరవం అన్నదీ కరువైయింది. ఎవరో మంచి అధ్యాపకులు కూడా ఉంటారు చాలామంది మడత పెట్టాలనే చూస్తారు ఇటువంటి వారిని ఏ విశ్వవిద్యాలయం అధికారులు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. కొన్ని రోజులు ధర్మాలు చేస్తారు అంతే తరువాత షరా మాములే. ఇంకా గుండెలను పిండి వేసే సంఘటనలు చుస్తే మనం ఎక్కడ ఉన్నాం అనిపిస్తోంది. అటు ప్రభుత్వ పాఠశాలు కావొచ్చు. కళాశాలలు కావొచ్చు ఇటు ప్రైవేట్ విద్యా సంస్థలు కావొచ్చు. చదువుకుంటున్న అమ్మాయిలపై లైంగిక వేధింపులకు గురి అవుతున్నారు. వారిని అధ్యాపక, ఉపాధ్యాయ వర్గాలు కూడ ఆ పిల్లలు తమ సొంత పిల్లల మాదిరి గుర్తించాలి. వారి గౌరవానికి భంగం కలుగనీయరాదు. తల్లితండ్రి తరువాత వారికి ఎక్కువ చనువు ఉండేది ఉపాధ్యాయులతోనే పూర్వం తల్లితండ్రి ఇంటి పట్టున ఉండని పక్షంలో వారిని గురువుల దగ్గర పెట్టవారు. గురువు అంటే వారికి అంత నమ్మకం ఉండేది. నేడు ఆ నమ్మకాలు పోయాయి. మంచి నైతికత ఉన్న అధ్యాపక, ఉపాధ్యాయులను కూడ నమ్మడం లేదు. దాంతో వ్యవస్థ భ్రష్టు పట్టి పొయింది. అమ్మాయిలు కాని వివిధ రంగాలలో మహిళల కాని ఎవరితోనైనా అగౌరవం పొందుతున్నాం వారి మాటలలోని సంభోదన పసి గట్టి దూరంగా ఉంటే మంచిది. మన సమాజంలో స్త్రీని గౌరవిస్తేనే దేశం ముందుకు వెళుతుంది. ఏ దేశపు స్త్రీల అయినా మనం వారిని గౌరవించాలి. మన సంస్కృతి నేర్పేది అదే. కాని ఇటీవల స్పేయిన్ దేశానికి చెందిన మహిళ, భారత్‌లోని కొంతమంది కామాంధుల చెరలో చిక్కి అత్యాచారం చేయబడటం విశ్వంలో మన దేశ పరువు పోయినట్లు అయింది. సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన మన దేశం. మన దేశ పౌరులు స్త్రీలను గౌరవించటం ముందు నేర్చుకోవాలి. స్త్రీలను అగౌరపరచిన వారు ఎంతటి వారైనా శిక్షకు గురి కావాలినఅనే సందేశం. ఏ దేశపు స్త్రీ అయినా వారికి గౌరవం ఇస్తే వారు ఇచ్చే కితాబు మాటలలో చెప్పలేనిది కనుక స్త్రీలు గౌరవించాలి అదే ప్రతి దేశానికి శ్రేయస్కరం.



అయితే ఏకంగా తొలగిస్తారు. అదే ప్రభుత్వ సెక్టార్‌లో అయితే సస్పెన్షన్, పలుకుబడి ఉంటే అది ఉండదు. ఇది జరగకూడదనుకుంటే విద్యార్థినిలకు కౌన్సిలింగ్ మేధావులతో ఇప్పించాలి. చెప్పారని స్థలాలలో తాకుతున్నారు. పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు. ఇంకా ఘోరం ఏమిటంటే వారిని గర్భిణీగా చేయడం దేనికి సాంకేతమో అర్థం కావడం లేదు. ఎందుకీ విపరీత బుద్ధులు, అటువంటి వారిని శిక్షించాలి అని కొంతమంది ఆడవాళ్లు మగవాళ్లు ఉద్యమాలు చేస్తుంటారు. అటువంటి మగవాళ్ళను ప్రైవేట్ సంస్థలలో

**- కనుమ ఎల్లారెడ్డి .**

బుజ్జాయిల కలల ప్రపంచాన్నంతా కళ్ల ముందు ఆవిష్కరించేలా చేస్తుందీ 'స్క్రాచ్ బుక్' ఇందులో పేజీపై పాపాయి గీసే ప్రతి గీత రంగుల వారివిల్లుగా ఆరిపోతుంది. కళాప్రపంచాన్ని వారెదుట ప్రత్యక్షమయ్యేలా చేసే ఈ బుల్ల పుస్తకం గురించి తెలుసుకుందాం..

# సృజనకు.. స్క్రాచ్ బుక్

ఆర్ట్.. చిన్నా, పెద్ద సైజుల్లో మార్కెట్‌లో లభ్యమయ్యే 'ఆర్ట్ స్క్రాచ్ బుక్‌లోవన్నీ నల్లని పేజీలే. ఈ డ్రాయింగ్ బుక్‌పై చెక్క. పెన్సిల్‌నే ఉపయోగించాలి. కందేలు, ఏనుగు, ప్రకృతిదృశ్యం, సూర్యచంద్రులు, అంతరిక్షమంటూ మనసుకు నచ్చినవాటిని పెన్సిల్‌తో ఈ పేజీలపై గీస్తే చాలు. రంగురంగుల బొమ్మలు ప్రత్యక్షమవుతాయి. చిన్నారుల సృజన్తామకతను వెలికి తీస్తాయి. పిల్లలు గీసే ఈ చినరతలేఖనాలను జ్ఞాపకాలుగా ఫ్రేమ్స్ చేసి వారి గదికి అలంకరణగా మార్చితే చాలు. వారి కళ్లల్లో ఆనందం ఇంటినంతటినీ కళకళలాడేలా చేస్తుంది.



**ప్రేమగా..** స్క్రాచ్ పేపర్‌నోట్ బుక్‌లో తమ మనసులోని మాటకు పిల్లలు రంగులద్దొచ్చు. ప్రత్యేక రోజుల్లో అమ్మానాన్నలకు, స్నేహితులకు ప్రేమగా ఈ పేజీలపై రంగురంగుల అక్షరాలతో శుభాకాంక్షలు రాయొచ్చు. ఆరి మనసులో భావాలను అందంగా తీర్చిదిద్ది మరీ కానుకగా అందించొచున. వీటిని తల్లిదండ్రులు ఫ్రేమ్‌లుగా మార్చి ఇంటి అలంకరణలోనూ భాగం చేసుకోవచ్చు.

**ఇంట్లోనే స్వయంగా..** చిన్నారుల ఆలోచనలను రంగులుగా మార్చే స్క్రాచ్ బుక్‌ను ఇంట్లోనూ తయారుచేసుకోవచ్చు. ముందుగా దళసరి షీట్‌ను సిద్ధం చేసుకొని దానిపై రంగురంగుల క్రేయాన్స్‌తో పేజి మొత్తంగా గీయాలి. రెండు చెంచాల సబ్బు నీటిలో నలుపు రంగు అక్రిలిక్ పెయింట్ గంటలు అరనిస్తేచాలు. ఆర్ట్ స్క్రాచ్ పేజీ సిద్ధమైనట్టే. ◻



# ఇవి తినొద్దు సుమీ !

ఇంటిల్లిపాదినీ చక్కబెట్టే మన ఆడాళ్లు ఏం తింటారో, ఎప్పుడు తింటరో తెలియదు. అలా ఎక్కువ కాలం వేళాపాళా లేకుండా తినడం, అసలు తినకపోవడం వంటివన్నీ తరువాత జంక్‌ఫుడ్ మీదకు మనసు మళ్లేలా చేస్తాయి. ఫలితంగానే అజీర్తి, మలబద్ధకం, గ్యాస్, బరువుపెరగడం వంటి సమస్యలన్నీ.. మరి అలాకాకుండా ఉండాలంటే వీటికి దూరంగా ఉండమంటున్నారు నిపుణులు.



✦. కొవ్వు శాతం ఎక్కువగా ఉండే అహారాలు జీర్ణవ్యవస్థను దెబ్బతీస్తాయి. ఇతర ఆహారాలతో పోలిస్తే కొవ్వు పదార్థాలు జీర్ణం కావడానికి ఎకునకవ సమయం పడుతుంది. వినియోగించే కొవ్వు రకాన్ని బట్టి, అవి అరిగే సమయం మారుతుంది. అధిక కొవ్వు పదార్థాలు గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకాలకి కారణవుతాయి. వీలైనంతవరకూ వీటికి దూరంగా ఉండటమే మంచిది. నట్స్, సీడ్స్, గుడ్లు, బీన్స్, చేపలు వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు దొరికే పదార్థాలను తీసుకోండి.

✦. కారంగా, ఘాటుగా ఉన్న పదార్థాలు రుచికి భలే ఉంటాయి. కానీ, అతిగా తింటే జీర్ణాశయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఇవి పొట్ట, పేగు లైనింగ్‌పై ప్రభావం చూపిస్తాయి. ఫలితంగా డయేరియా కడుపులో మంట, నొప్పి వంటి ఇబ్బందులను ఎదుర్కోవాలి. అతి ఏదైనా సమస్యే అది గుర్తుంచుకోవాలి.

✦ స్వీట్లు, కృత్రిమ స్వీటెనర్లు ఉన్న పదార్థాలను తీసుకోవడం అంత మంచిది కాదు. ఇందులో చక్కెరతో పాటు కెలోరీల మోతాదూ ఎక్కువే. ఇవి పేగుల్లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా సమతుల్యతను దెబ్బతీస్తాయి. ఫలితంగా గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి జీర్ణసమస్యలు రావచ్చు.

✦. బేకరీ ఐటెమ్స్ ప్రాసెస్ చేసిన పిండితోనే ఎక్కువగా చేస్తారు. వీటిని ఎక్కువగా తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి. ఇవి పేగుల వాపునకు కారణమవుతాయి. బరువు పెరగడంతోపాటు టైప్ 2 డయాబెటిసన రిస్క్‌నీ ఎదుర్కోవాల్సి వస్తుంది. బదులుగా చిరుధానానయలతో చేసిన చిరుతిళ్లు, పండ్ల ముక్కలు వంటివాటిని తీసుకోవచ్చు. ఇవి జీర్ణ ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు బరువూ, వాటి వల్ల వచ్చే ఇతరత్రా సమస్యల్నీ తగ్గిస్తాయి. ◻

# గోళ్లు పదిలమేనా ?

చర్మ ఆరోగ్యానికి ఎన్నో జాగ్రత్తలు పాటిస్తాం. మరి గోళ్ల మాటేంటి? అవి ఆరోగ్యంగా ఉంటేనే అందం పరిపూర్ణమైనట్టు. కాబట్టి, వాటినీ పట్టించుకోండి.



✦ పదే పదే విరగడం, పొట్టులా లేచిపోవడం జరుగుతోంటే వాటికీ శ్రద్ధ కావాలని అర్థం. పోషకాల సరిగా అందకపోయినా, రసాయనాలతో కూడిన నెయిల్ పాలిస్ వగైరా వాడుతున్నా ఇలా జరుగతుంది.

✦ పూజలు, వంట సమయాల్లో పసుపును ఎక్కువగా ఉపయోగిస్తుంటాం. అప్పుడు గోళ్ల పసుపు వర్ణంలోకి మారడం మామూలే అలాంటివేమీ లేకపోయినా రంగు మారుతోంటే ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు అయ్యుండొచ్చు.

✦ గోరు మధ్యలో విరగడం, చర్మంలోని చొచ్చుకు పోతున్నట్లుగా పెరగడం, పొడిబారి కళావిహీనంగా మారడం, ఎర్రబడటం, నొప్పి వంటివన్నీ గోళ్లకు సరైన పోషణ అందడం లేదన్న దానికి చిహ్నాలే అవి కనిపించినప్పుడు.

✦ముఖానికిలాగే వీటికీ తేమ కావాలి. కాబట్టి, రోజూ రాత్రి కొబ్బరి, బాదం, అలివ్ నూనెల్లో నచ్చినదాన్ని గోళ్లకు పట్టించి, మృదువుగా రుద్దితే సరి. ఇంటి పనులన్నీ నీటితో ముడిపడినవే. శుభ్రత కోసం వినియోగించే సబ్బులు, డిటర్జెంట్లు వీటిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి, శుభ్రత సమయంలో గ్లవుజులు వాడటం మేలు.

✦ ఎప్పటికప్పుడు గోళ్లను కత్తిరించుకోండి. మురికి వగైరా చేరదు. ఇంకా గోళ్ల రంగులు, నెయిల్ పాలిష్ రిమూవర్లను నాణ్యమైనవే ఎంచుకోవాలి. డబ్బాల మూతలు తీయడానికీ, స్టిక్కర్లు వగైరా తొలగించడానికీ గోళ్లనే ఉపయోగిస్తుంటాం కదా! అదీ మానుకోవాలి. వాటిపై భారం పడటమే కాదు. ఆ పదార్థాల తాలూకూ చిహ్నాలు గోళ్లలోకి చేరి అలర్జీలకు కారణమవుతుంటాయి. వీటితోపాటు విటమిన్లు, మినరల్స్‌తో కూడిన పోషకాహారానికీ చోటిసేనత అందమైన, ఆరోగ్యమైన గోళ్లు మీ సొంతం. ◻

# ఇంటి బడ్జెట్‌కు పంచ ప్రణాళికలు !

ప్రభుత్వ బడ్జెట్ సంగతెలా ఉన్నా.. మన ఇంటి పద్దు మాత్రం మనమే రాసుకోవాలి. సంపాదనకు తగ్గట్లు ఖర్చులకు కత్తెర వేసుకోవాలి. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల భారాన్నీ, నిత్యావసరాల ధరా ఘాతాన్నీ భరించాలి. ఆపదలూ, అవసరాల్ని సమన్వయం చేసుకుంటూ.. ఆ సెగ ఇంటిల్లిపాదికీ తగలకుండా చూసుకోవాలి. ఇంటి పద్దులు వేసే ఇల్లాళ్లకు ఆర్థిక క్రమశిక్షణ సూత్రాలివి..

**పొదుపు చేయాలి :** ఎంతసేపూ ఖర్చులేనా? ఏ నెల జీతం అప్పుడే ఖర్చయిపోతే భవిష్యత్తు ఎలా? అందుకే.. ఖర్చులు తగ్గించుకుంటూ కొంత పొదుపులకూ కేటాయించుకోవాలి. అలాగని నెలకు ఎంతో కొంత మొత్తాన్ని తీసి పొదుపు చేస్తే చాలు. అదే ఆర్థిక ప్రణాళిక అనుకుంటారు చాలామంది కానీ, కాదు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాల జాబితాను సిద్ధం చేసుకోవాలి. వచ్చే ఆదాయంలో కనీసం ముప్పై శాతమైనా పొదుపు కోసం కేటాయించుకోవాలి. మీ స్థాయికి తగ్గట్లు రూ.500 నుంచే క్రమానుగత పెట్టుబడులు పెట్టొచ్చు. ఏ యేటికేడు దీన్ని పెంచుకంటూ వెళ్లడం వల్ల ఆర్థిక స్థిరత్వమూ సాధ్యమవుతుంది. ఇలాకాకుండా అప్పు చేసి మదుపు చేయడం, అవసరానికి మించి ఖరీదైన వస్తువులు కొనడం వంటివి మీ జీవితాన్ని కల్లోలం చేస్తాయి. దాన్ని గుర్తించి లెక్కలు వేయండి.

**లెక్క తెలియాల్సిందే :** చాలామందికి డబ్బు లెక్కలు పెద్దగా పట్టవు. ఆదాయం, ఖర్చుల వివరాలు రాయడం అసలే ఇష్టం ఉండదు. విలాసాలు, అవసరాలకు మధ్య తేడానూ గుర్తించరు. ఇలాంటప్పుడే చిక్కుల్లో పడేది. మీ ఇంట్లోనూ అలాంటివారున్నారా? అయితే, ఆదాయం, వ్యయాల మధ్య సమతూకం కుదరాలంటే.. ప్రతీ ఖర్చు వివరమూ పద్దులో ఉండాలి.


**అవసరాలు-లక్ష్యాలు :** నేటి అవసరాలను తీర్చుకుంటూనే భవిష్యత్ వ్యయాలనూ అంచనా వేయాలి. ఉదాహరణకు ఇంట్లోకి కావాల్సిన వస్తువులు కొనడం స్వల్పకాలిక అవసరాలు. సొంతిల్లు, కారు కొనాలనుకోవడం మధ్యకాలిక లక్ష్యాలు. పదవీ విరమణ, పిల్లల వివాహం దీర్ఘకాలిక వ్యూహాలు. మీ ఇంటి పరిస్థితులకు అనుగుణంగా వాటిని మీరే నిర్ణయించుకోవాలి. వీటిపై స్పష్టత వస్తేనే.. మన దగ్గర ఉన్న వనరుల్ని ఎలా వినియోగించుకోవాలో తెలుస్తుంది. వాటిని ప్రతి రెండు నెలలకోసారి సమీక్షించుకోవాలి. ఖర్చుల నియంత్రణ సూత్రాన్ని ఇంట్లోని ప్రతి ఒక్కరూ పాటించేలా చూసుకోవాలి.



**అత్యవసర నిధి :...** ప్రణాళిబద్ధంగా పెట్టుబడులు పెట్టే క్రమంలో మధ్యలో ఏదో చిన్న కష్టమొచ్చిందని వాటిని వెనక్కి తీసుకుంటారు చాలామంది. అలా చేయొద్దు. ఈ తీరు మీ ఆర్థిక క్రమశిక్షణను దెబ్బతీస్తుంది. బదులుగా ఇలాంటి పరిస్థితుల్ని ముందుగానే ఊహించుకోవడం అలవాటు చేసుకోండి. వీటిని దాటేయడానికి కొంత అత్యవసర నిధిని ఏర్పరుచుకోండి. మీ కుటుంబ బడ్జెట్‌లో దీనికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వండి. దాన్ని ఆపత్కాలంలో ఆరునెలల పాటు రోజువారీ జీవితాన్ని గడపడానికీ, వాయిదాల చెల్లింపులకు ఉపయోగపడేలా సిద్ధం చేసుకోండి. అప్పుడే మీ లెక్క తప్పదు.

**ఖర్చుల నియంత్రణ :..** ఏ వస్తువు కొన్నా ఆచితూచి కొనడం మహిళలకు అలవాటే. కానీ, ఈ మధ్య ఆన్‌లైన్ షాపింగ్.. మనల్ని గాడి తప్పేలా చేస్తోంది. అవసరం లేకున్నా వస్తువుల్నీ దుస్తుల్నీ కొనేస్తున్నాం, ఇందుకు ఆకర్షణీయమైన చిత్రాలూ, ప్రకటనలూ, రాయితీలు వంటివి ఏవైనా కావొచ్చు. ఈ-వ్యాలెట్లలో డబ్బులు నింపి ఉంచడం, ఆయా షాపింగ్ వెబ్‌సైట్లలో కార్డుల వివరాలు నమోదు చేయడం ఆటోమేటిక్ డెబిట్ ఆప్షన్లు తీసుకోవడం వంటి సదుపాయం వల్ల కూడా త్వరపడి కొనేస్తుంటాం. వాటికి దూరంగా ఉండండి. ఒకవేళ ఏదైనా కొనాలనుకున్నా వాయిదాలు చెల్లించేలా కాకుండా పొదుపు చేసి కొనడానికి ప్రయత్నించండి. ఇవన్నీ మీ బడ్జెట్ పద్దుల్ని తలకిందులు కానివ్వవు. ◻

# శరీరాన్ని నిర్లక్ష్యం చేస్తే..




శరీరాన్ని నిర్లక్ష్యం చేస్తే.. ధర్మసాధనంబు తనువు అన్నారు. ఏ ధర్మాన్ని సాధించాలన్నా శరీరం ప్రధాన సాధనం. మోక్షం శారీరకమైంది కాకపోయినా దాన్ని సాధించటానికి శరీరం అవసరం. దేహం ఆరోగ్యంగా ఉంటే మనసు, హక్కు రెండూ నియంత్రణలో ఉంటాయి. ఈ మూడు కలిస్తేనే నరతికరణ శుద్ధి, యోగసిద్ధి ఇది మోక్షానికి మార్గం. కాబట్టి వీటన్నిటికీ మూలమైన శరీరాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. 'శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్' అని కదా ఆర్యోక్తి. అంటే ఏ ధర్మాన్ని సాధించాలన్నా ముందుగా శరీరాన్ని జాగ్రత్తగా పరిరక్షించుకోవాలి అని అర్థం. శరీర పోషణ, మనసు నిలకడగా ఉంచుకోవడం, ఆత్మ స్వరూపం, పరతత్వ సాధన ఈ నాలుగూ జీవితంలో క్రమంగా సాధించవలసిన అంశాలు. వాటిని ఎలా సాధించాలో అనుగీత చెబుతుంది. అందువల్ల మోక్షసాదనలో శరీర ప్రాధాన్యాన్ని అశ్రద్ధ చేస్తే వచ్చే అనార్థలను విపులంగా వివరించింది అనుగీత. ఒక వ్యక్తి అత్యుత్సాహంతో తన స్థాయికి మించి కానీ, అలసత్వంతో తన స్థాయికి తగ్గి కానీ ప్రవర్తించకూడదు. శరీర పోషణకు ఎంతో ముఖ్యమైన ఆహార స్వీకరణలో కూడా స్థాయి. కాలం, గుణాలను దృష్టిలో ఉంచుకోవాలి. ఎవరికి వారు తమ శరీరం-వాత, పిత్త,కఫ ప్రకృతుల్లో ఏదో గుర్తించి. దానికి అనుగుణమైన ఆహారం తీసుకోవాలి. అందుకు విరుద్ధమైన ఆహారం తీసుకోవడం, అతిగా తినడం, సమయానికి తినకపోవడం-ఈ మూడింటిపై ఎవరు శ్రద్ధ పెట్టరో. వారికి ఆహారమే శత్రువు అవుతుంది. రుతుచర్యను (రుతువును బట్టి జీవనశైలి) పాటించని శరీరంలో త్రిదోషాలు (వాత, పిత్త, కఫ) విజృంభించి ఆయా భాగాలను దెబ్బతీస్తాయి. ఆ బాధను కొంతకాలం భరించినప్పటికీ శరీరం రోగగ్రస్తంగానే జీవిస్తుంది. ఆ ఒత్తిడిని తట్టుకోలేని నాడు శరీరంలోని ప్రాణ శక్తులు తమ తమ స్థానాల్ని విడిచిపెట్టి వెళ్లిపోతాయి. అదే మరణమంటే ఇలా త్రివిధ దోషాలు, ఒక్కొక్కదాని లక్షణం, అది విజృంభించినప్పుడు శరీరంలో వచ్చే మార్పులు, దాని పర్యవసానాలు తదితర అంశాలతో ముక్తికి మూలమైన శరీర తత్వాన్ని విస్పష్టం చేస్తుంది అనుగీత. ◻

ఆధ్యాత్మికం

# కొవ్వును కరిగించాలా?

శొంఠి పొడి వేసి టీ కాస్తే.. ఆ రుచి భలే పసందుగా ఉంటుంది. జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కూడా. ఇవే కాదు శొంఠితో మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్!



❋ రోజూ కాసింత శొంఠిపొడిని ఆహారంలో చేర్చుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో బాధపడే వాళ్లకి చక్కని ఉపశమనం దొరుకుతుంది. మొదటి మూడు రోజులు శొంఠిపొడి వేసిన అన్నం 2తింటే నొప్పి కూడా తగ్గుతుంది.

❋ కాలి పిక్కలు పట్టేయడం, కండరాల నొప్పులతో బాధపడటం వంటి సమస్యలుంటే ఇది మంచి ఔషధం.

❋. కొవ్వుని కరిగించడంలో శొంఠి ముందుంటుంది. ట్రైగ్లిజరాయిడ్ సమస్యతో బాధపడేవారు. కొన్ని రోజులు శొంఠి టీ తాగితే చక్కని ఫలితం కనిపిస్తుందట.

❋ శరీరం లోపలి వాపులకి, కీళ్లదగ్గర పట్టేసిట్టుగా ఉన్నా ఇది మేలు చేస్తుంది. ◻

# ఐపిఎల్‌కుముందే డిఫెండింగ్ ఛాంపియన్‌కు షాక్



చెన్నై: ఐపిఎల్ 2024 మరికొన్నిరోజుల్లో ప్రారంభం కానుండగా చెన్నై సూపర్‌కింగ్స్‌కు షాక్ తగిలింది. మొదటి మ్యాచ్ సీఎస్కేతోపాటు ఆర్సీబీ మధ్య జరుగుతుంది. మ్యాచ్‌కుముందే డిఫెండింగ్‌ఛాంపియన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జట్టుస్టార్ ఓపెనర్, గత ఏడాది ఫైనల్‌లో ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచిన డేవాన్ కాన్వే గాయం కారణంగా ఈసీజన్‌లో చాలా మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఆసీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో డెవాన్ కాన్వే ఎడమచేతి బొటనవేలికి గాయం అయింది. అప్పటినుంచి ఆతడు మైదానంలోకనిపించలేదు. తొలిటెస్టుమ్యాచ్‌కు కూడా దూరం అయ్యాడు. తాజాగా స్కానింగ్‌లో గాయం తీవ్రత ఎక్కువ ఉన్నట్లు తెలుస్తోంది. దీనితో ఆతడికి సర్జరీ అవసరమని వైద్యులు సూచించారు. ఫలితంగా ఆసీస్ టెస్టు సిరీస్‌మొత్తానికి ఈ లెఫ్ట్ హ్యాండర్ దూరం అయ్యాడు. కొన్నిరోజుల్లో సర్జరీకి వెళుతున్నట్లు చెపుతున్నారు. సర్జరీ తర్వాత కనీసం ఎనిమిది వారాలపాటుమైదానానికి దూరంగా ఉండాలి. మార్చి, ఏప్రిల్‌లోజరిగే ఐపిఎల్ మ్యాచ్‌లకు ఆతడు దూరం అవుతాడని అంచనా. మేలో మాత్రమే తిరిగిజట్టులోచేరే అవకాశం ఉందని చెపుతున్నారు. మినీ వేలంలో 1.80 కోట్లకు దక్కించుకున్న రచిన్‌రవీంద్రనె ఓపెనర్‌గా పంపేందుకు నిర్ణయించింది. మరో ఓపెనర్ రుతురాజ్‌గైక్వాడ్ ఉంటున్నందున రచన్‌రవీంద్రమరో ఓపెనర్‌గా ఉంటే లెఫ్ట్, రైట్ కాంబినేషన్ సరిపోతుందని సిఎస్కేభావిస్తోంది.




## టి20 దాయాదుల పోరుకు
# భారీ టిక్కెట్‌ధరలు!


న్యూఢిల్లీ: పాకిస్థాన్ భారత్ మ్యాచ్‌కోసం క్రికెట్‌ప్రపంచం మొత్తం ఎదురుచూస్తుంటుంది. టి20 ప్రపంచకప్ 2024లో జూన్9న న్యూయార్క్ వేదికగా దాయాదులపోరు జరుగుతుంది. కెప్టెన్ రోహిత్‌శర్మ నాయకత్వంలోనే టీమిండియా బరిలోకి దిగుతుందని బిసిసిఐ కార్యదర్శి జైషా ఇప్పటికే ప్రకటించారు. ఇరుజట్లమధ్య జరగనున్న పోరాటంచూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఉంటారు. అయితే టికెట్లరేట్లు మాత్రం వారికి అందుబాటులో ఉండటం కష్టంగానే ఉంది. వందల్లో ఉండాల్సిన ధరలు కోట్లను దాటేయడం గమనార్హం. డైరెక్ట్‌సేల్ వెబ్‌సైట్లలో తక్కువధర ఉన్న టికెట్లరేట్లు రీసేల్‌కు వచ్చేసరికి లక్షల్లోకి చేరాయి. కనీసధర ఆరుడాలర్లనుంచి ఆరంభం అవుతుంది. ప్రీమియం ధరలు సుమారు 400 డాలర్లు అంటే 34 వేల వరకూ ఉంటుంది. ఫిబ్రవరి మూడోవారంనుంచి టికెట్లను అందుబాటులో ఉంచగా హాట్‌కేకుల్లో అమ్ముడయ్యాయి. అయితే రీసేల్‌చేసే కొన్ని వెబ్‌సైట్లలో టికెట్లధరలు దాదాపు 100 రెట్లు పెరగడం గమనార్హం. 400 డాలర్ల విలువైన టికెట్ సదరు రీసెల్ వెబ్‌సైట్లలో 40 వేల డాలర్లకు చేరింది. ఇక ప్లాట్‌ఫామ్ ఫీజు ఇతరరుసుములతోకలిపి అది 50వేల డాలర్లకుపైమాటే. అంటే మన రూపాయల్లో సుమారు 42 లక్షలు, సెకండరీ మార్కెట్‌లో ఎన్బీఈయే ఫైనల్స్ చూసేందుకు సీట్ అత్యధిక ధర 24 వేల డాలర్లుకాగా ఇపుడు భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు రెట్టింపు సొమ్మును వెచ్చించాలి.

మరొక ప్లాట్‌ఫామ్‌లో ప్రీమియం సీట్ ఏకంగా 1.40 కోట్లనుంచి 1.85 కోట్లకు పోయింది. సుమారు 1.75 లక్షల డాలర్లు వెచ్చిస్తేకానీ దాయాదుల పోరుకు ప్రీమియం బెర్త్ దక్కదు.

# సెంచరీలు, హాఫ్ సెంచరీలు వేస్ట్!
## ముంబయి ఇండియన్స్‌కెప్టెన్ హార్దిక్ పాండ్యా




ముంబయి: సెంచరీలు, అర్థసెంచరీలు చేయడం టైమ్‌వేస్ట్ వ్యవహారమని ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యా అన్నాడు. తన దృష్టిలోసెంచరీలు, అర్థసెంచరీలు కేవలం అంకెలు మాత్రమేనన్నాడు. వాటికి పెద్దగా వాల్యూ ఇవ్వాల్సిన అవసరం లేదన్నాడు. చీలమండ గాయంతో ఐదునెలలుగా ఆటకు దూరంగా ఉన్న పాండ్యా ఐపిఎల్ 2024 సీజన్‌కోసం సిద్ధం అవుతున్నాడు. అప్‌కమింగ్ సీజన్‌కోసం క్యాష్‌ట్రేడ్ డీలింగ్‌ద్వారా గుజరాత్‌టైటాన్స్‌నుంచి ముంబయి ఇండియన్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన పాండ్యా జట్టు సారథ్య బాధ్యతలుకూడా తీసుకున్నాడు. తాజాగా స్పోర్ట్స్ ఈవెంట్‌లో పాల్గొన్న పాండ్యా అనేక అంశాలు వెల్లడించాడు. సెంచరీలు, హాఫ్‌సెంచరీలకంటే జట్టుకోసం చేసిన పరుగులకే తాను ఎక్కువప్రాధాన్యత ఇస్తానన్నాడు. పది హాఫ్‌సెంచరీ ఇన్నింగ్స్‌లో బాగానచ్చేది ఏది అని వచ్చినప్రశ్నకు బదులిస్తూ ఈ పది ఇన్నింగ్స్‌లో ఓడిపోయిన మ్యాచ్ తనకు నచ్చుదన్నాడు. అయితే పాండ్యా కోహ్లీ, రోహిత్‌లను తక్కువచేసే క్రమంలోనే ఈ వ్యాఖ్యలుచేసి ఉంటాడన్న పోస్టులు నెట్టింట వెల్లువెత్తుతున్నాయి. 2015 అద్భుతమైన ఏడాది అని అన్నాడు. ఐపిఎల్‌లో 2015 నాకు ఎంతోప్రత్యేకమని, అక్కడితోనే తాను అంతర్జాతీయ ఆటగాడిగా మారానని అన్నాడు. ఆసీజనంతా ముంబయి విజయాల్లో నావంతు పాత్ర పోషించానన్నాడు. ఆసీజన్‌లో రెండు మ్యాచ్‌ల్లో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు అందుకున్నానన్నాడు.




## సన్‌రైజర్స్ కొత్తకెప్టెన్
# ప్యాట్ కమ్మిన్స్

ముంబయి: అందరూ ఊహించుకున్నట్లే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు కెప్టెన్ మార్పుజరిగింది. కొత్తకెప్టెన్‌గా వన్డేప్రపంచకప్ 2023 విన్నింగ్ కెప్టెన్ ఆసీస్ ఫాస్ట్‌బౌలర్ ప్యాట్ కమిన్స్‌ను ప్రకటించింది. ఐపిఎల్ 2024 మరో 16 రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22నుంచి ఈ టోర్నీకి శ్రీకారం చుడుతున్నారు. కొన్ని జట్లు తమ కోచింగ్ బృందంలోని సభ్యులను మారుస్తూ సీజన్‌కు సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే చాలా జట్లు ఈప్రక్రియను పూర్తిచేసాయి. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు సైతం తమ కెప్టెన్‌ను మారుస్తూనిర్ణయం తీసుకుంది. ఎయిడెన్‌మార్క్రమ్‌ను కెప్టెన్సీ బాధ్యతలనుంచి తప్పించింది. గతసీజన్‌లో ఎయిడెన్ సారథ్యంలో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ పేలవప్రదర్శనచూపింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో నాలుగింటమాత్రమే గెలిచింది. పదిమ్యాచ్‌ల్లో ఓడి పాయింట్లపట్టికలో అట్టడుగున నిలిచింది. దీనితోప్రక్షాళనచేయాలనిభావించిన ఎస్సార్‌హెచ్‌కోచ్‌గా డానియల్ వెటోరిని తీసుకుంది. మినీవేలంలో ఆసీస్‌సారథి ప్యాట్‌కమిన్స్‌ను 20.50 కోట్లు వెచ్చించి కొనుగోలుచేసి సీనియారిటీ దృష్ట్యా ఆతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది.

## మాజీ కోచ్ తుషార్ అరోథే ఇంటిపై
# ఎస్‌బిటి పోలీసుల దాడులు

న్యూఢిల్లీ: భారత మహిళల క్రికెట్‌టీమ్ మాజీకోచ్ తుషార్‌అరోథే చిక్కుల్లో పడ్డాడు. వదోధర స్పెషల్ ఆపరేషన్స్ పోలీసులు ప్రతాప్‌గంజ్‌లోని తుషార్ అరోథే ఇంటిపై దాడులుచేసి కోటిరూపాయలు స్వాధీనంచేసుకున్నారు. ఆతని సన్నిహితులవద్ద మరో 38 లక్షలు సీజ్‌చేసారు. చట్టవిరుద్ధమైన పనులుచేస్తున్నాడనే సమాచారంతో పోలీసులు తుషార్ ఇంటిపై దాడిచేసినట్లు తెలుస్తోంది. అరోథే కుమారుడు రిషి క్రికెట్ బెట్టింగ్, చీటింగ్ వంటి నేరాలకు పాల్పడ్డాడనే ఆరోపణలున్నాయి. తాజా దాడుల్లో అరేథే కుటుంబం మొత్తం ఈ బెట్టింగ్ రాకెట్‌లో భాగం అయినట్లు తెలుస్తోంది.

అంతేకాకుండా తుషార్ సన్నిహితులు విక్రాంత్‌రైపత్వార్, అమిత్ ఝునిత్‌లవద్ద ఎస్‌బిటి పోలీసులు 38 లక్షలు స్వాధీనంచేసుకున్నారు. తుషార్‌పై బెట్టింగ్ ఆరోపణలు రావడం ఇదేమీ కొత్తకాదని 2019లో కూడా ఐపిఎల్ బెట్టింగ్ రాకెట్‌లో తొలిసారి అరెస్టు అయ్యాడని, ఆతనితోపాటు 18 మందిని అప్పట్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. బెయిల్ వచ్చినా తుషార్ అరోథే కోచింగ్ కెరీర్‌కు ఎండ్‌కార్డ్ పడేలాచేసింది. 2017 మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్‌చేరిన భారత్‌జట్టుకు అరోథే కోచ్‌గాపనిచేసాడు. 2018లో బాధ్యతలనుంచి తప్పుకున్న తర్వాత అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొన్నాడని దర్యాప్తులో తేలింది.

# గల్లీ బుడ్డోళ్లతో పంత్ గోళీలాట..!



బెంగళూరు: టీమిండియా యువికెట్ కీపర్ క్రికెటర్ రిషబ్‌పంత్ 2024కు సిద్ధం అవుతున్నాడు. 14నెలలుగా ఆటకు దూరం అయిన పంత్ ఈనెల 22నుంచి ప్రారంభం కానున్న కొత్తసీజన్‌కు సిద్ధం అవుతున్నట్లు ఢిల్లీ క్యాపిటల్స్ డైరెక్టర్ సౌరవ్‌గంగూలీ వెల్లడించారు. బెంగళూరు ఎన్సీఎలో పంత్ శిక్షణ పొందుతున్నాడు. ఆతడు పూర్తి ఫిట్‌నెస్ సాధించాడని ఎన్సీఎ సర్టిఫికేట్ ఇస్తేనే పంత్ ఐపిఎల్‌లో ఆడతాడు. మార్చి 5న ఇందుకు సంబంధించి సర్టిఫికేట్ వస్తుందని భావిస్తున్నాడు. ఈలోపు రెస్ట్ టైమ్‌లో పంత్ గల్లీ పిల్లలతో గోళీలు ఆడుతూ కనిపించాడు. ఎవరూ గుర్తించకుండా ముఖానికి కర్చీఫ్ తలకు క్యాప్‌పెట్టుకుని మరీ పంత్‌ఈ ఆటను ఆడాడు. స్థానిక పిల్లలతోకలిసి కింద కూర్చుంటూ గోళీలాట ఆడాడు. ప్రస్తుతం పంత్ గోళీలు ఆడిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఐపిఎల్‌కోసం ప్రాక్టీస్‌చేస్తున్న పంత్ అంటూ నెటిజన్లు ఫన్నీ కామెంట్లు హోరెత్తించారు.

# వాణిజ్యం

# పేటిఎంపై కొత్త నివేదిక..

న్యూఢిల్లీ, మార్చి 4: పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆంక్షలు విధించిన తర్వాత తీవ్ర ఒడుదుడుకులతో సతమతం అవుతోంది. అప్పటి నుంచి చోటు చేసుకుంటున్న పరిణామాలు కంపెనీకి ఇబ్బందిగా మారాయి. తాజాగా మార్కెట్లో నెలకొన్న భయాలు దీనికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. నియంత్రణ ఆందోళనల మధ్య పేటిఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు మరింత పడిపోయాయి. దీనికి తోడు తన పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంకు రద్దు చేయవచ్చనే మీడియా నివేదికలు కూడా బయటకు వచ్చాయి. దీంతో సోమవారం ఉదయం దాదాపు 3శాతం వరకు స్టాక్ ధరలు క్షీణించాయి. కాగా మధ్యాహ్నం సమయానికి కొంతమేర కోలుకున్నాయి. అంతకుముందు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నిబంధనలను ఉల్లంఘించినందుకు పిపిబిఎల్‌పై ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ 5.49 కోట్ల మేర జరిమానా విధించింది. కాగా ఇప్పుడు పేటిఎం పేమెంట్స్ కార్యకలాపాల పర్యవేక్షణకు ఆర్‌బిఐ ఒక నిర్వాహకుడిని నియమించవచ్చని రిపోర్టు పేర్కొంది. 'ఇది చట్టవిరుద్ధ కార్యకలాపాల నుంచి వచ్చిన డబ్బు. అంటే నేరాల ద్వారా వచ్చిన డబ్బును పలు సంస్థలు పేటిఎం పేమెంట్స్ బ్యాంకుతో నిర్వహించే బ్యాంకు ఖాతాల ద్వారా మళ్లించాయి' అని సంబంధిత మంత్రిత్వ శాఖ ప్రకటనలో తెలిపింది. ఈ వివాదం నేపథ్యంలో పేటిఎం వ్యవస్థాపకులు విజయ్ శేఖర్ శర్మ, పార్ట్‌టైమ్ నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, పేమెంట్స్ బ్యాంకు బోర్డు మెంబర్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది.




# జిడిపి వృద్ధి రేటింగ్ పెంచిన మూడీస్

న్యూఢిల్లీ, మార్చి 4: భారత ఆర్థిక వృద్ధి అంచనాలను ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ మూడీస్ పెంచింది. గతంలో 6.1 శాతంగా ఉన్న అంచనాను తాజాగా 6.8శాతానికి సవరించింది. 2023లో ఆర్థిక గణాంకాలు ఊహించిన దాని కన్నా బలంగా ఉండడమే దీనికి కారణమని పేర్కొంది. అలాగే అంతర్జాతీయంగా ఉన్న సవాళ్ల ప్రభావమూ క్రమంగా క్షీణిస్తున్నట్లు వెల్లడించింది. భారత వాస్తవిక జిడిపిలో వార్షిక ప్రాతిపదికన 2023 కేలండర్ ఇయర్ చివరి మూడు నెలల్లో 8.4శాతం వృద్ధి నమోదైంది. ఫలితంగా గత యేడాది మొత్తం వృద్ధిరేటు 7.7శాతానికి చేరింది. ప్రభుత్వ మూలధన వ్యయం, తయారీ కార్యకలాపాలు పుంజుకోవడం 2023 ఆర్థిక వృద్ధికి దన్నుగా నిలిచినట్లు మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ తెలిపింది. జి20 దేశాల్లో అత్యంత వేగవంతమైన వృద్ధి నమోదు చేస్తున్న దేశంగా భారత్ కొనసాగుతోందని చెప్పింది. 2025లో జిడిపి వృద్ధి అంచనాలను 6.4 శాతంగా పేర్కొంది. సెప్టెంబరు, డిసెంబర్ త్రైమాసికంలో నమోదైన బలమైన ఆర్థిక వృద్ధి జోరు మార్చితో ముగియనున్న మూడు నెలల వ్యవధిలోనూ కొనసాగుతోందని మూడీస్ తెలిపింది. బలమైన జిఎస్‌టి వసూళ్లు, వాహన విక్రయాలు పుంజుకోవడం, రుణ మంజూరులో రెండంకెల వృద్ధి వంటి అంశాలు పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పటిష్ఠంగా ఉన్నట్లు సూచిస్తున్నాయని తెలిపింది. తయారీ, సేవల కార్యకలాపాల విస్తరణ సరఫరా దిశగా ఉన్న సానుకూలతలను తెలియ చేస్తున్నాయని పేర్కొంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత కూడా ఇవే విధానాలు కొనసాగుతాయని విశ్వాసం వ్యక్తం చేసింది. మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి ఇలాగే కొనసాగిస్తారని పేర్కొంది. భారత్‌సహా వివిధ దేశాల్లో ఈ యేడాది ఎన్నికలు జరగనున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో భౌగోళిక రాజకీయాలు రాబోయే కొన్నేళ్ల పాటు అంతర్జాతీయవాణిజ్యం, మూలధన ప్రవాహం, వలసల వంటి అంశాలను ప్రభావితం చేస్తాయని మూడీస్ తెలిపింది. పలు దేశాల అంతర్గత పరిశ్రమ, వ్యాపార పాలసీలు విదేశాంగ విధానాలతో ముడిపడి ఉన్నాయని గుర్తుచేసింది.





# ఆర్‌కె స్వామి ఐపిఓ షురూ..




ముంబై, మార్చి 4: ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్ సర్వీసెస్ సంస్థ ఆర్‌కె స్వామి లిమిటెడ్ ఐపిఓ సోమవారం ప్రారంభమైంది. మార్చి 6 వరకు షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ కొనసాగుతోంది. షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.270-288గా నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.423.56 కోట్లు సమీకరించనుంది. రూ.173 కోట్లు విలువ చేసే షేర్లను కొత్తగా జారీచేస్తున్నారు. రూ.250.56 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచారు. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.14,400తో 50 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఐపిఓలో సమీకరించిన నిధులతో డిజిటల్ విడియో కంటెంట్ ప్రొడక్షన్ స్టూడియో, కొత్త కస్టమర్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్, కంప్యూటర్ ఆధారిత టెలిఫోనిక్ ఇంటర్వ్యూ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్‌కె స్వామి లిమిటెడ్ తెలిపింది. మిగతా వాటిని సాధారణ కార్పొరేట్ అవసరాలు, ఐటి మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పింది. ఆర్‌కె స్వామి లిమిటెడ్ క్రియేటివ్ మీడియా, డేటా అనలిటిక్స్, మార్కెట్ రీసెర్చ్ వంటి సేవలను అందిస్తోంది. 2023 ఆర్థిక సంవత్సరంలో తమ క్లయింట్లకు దాదాపు 818 ప్రచార కార్యక్రమాలను రూపొందించింది. 2.37 మిలియన్ల ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఎస్‌బిఐ కేపిటల్ మార్కెట్స్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ ఈ ఐపిఓకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# రుసుము వసూలు చేస్తే యుపిఐ వినియోగం 73% డౌన్

న్యూఢిల్లీ, మార్చి 4: గత కొన్నేళ్లలో దేశంలో టెక్నాలజీ ఎంత వేగంగా పెరుగుతోందో అదే స్థాయిలో అత్యంతవేగంగా యుపిఐ వాడకం కూడా వృద్ధి చెందుతోంది. గత నెలలోనూ దేశీయంగా 1200కోట్ల యుపిఐ లావాదేవీల మార్కు నమోదైంది. ఈ నేపథ్యంలో ప్రముఖ రీసెర్చ్ సంస్థ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన ఓసర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఇప్పటికిప్పుడు యుపిఐ లావాదేవీలకు ఫీజు వసూలు చేస్తే 73శాతం మంది దాన్ని ఉపయోగించడాన్ని ఆపేస్తామని చెప్పారు. ప్రస్తుతం చాలావరకు లావాదేవీలు యుపిఐ ద్వారానే జరుగుతున్నాయి. కూరగాయల దగ్గరి నుంచి హోటల్ బిల్లువరకు దేశంలోని యుపిఐ లావాదేవీలకుఎలాంటి రుసుము లేకపోవడం. ఒకవేళదీన్ని ప్రవేశపెడితే చాలా మంది యుపిఐని తగ్గిస్తామని, లేదా వాడడం మానేస్తామని చెబుతున్నారు. దేశంలోని 364 జిల్లాలకు చెందిన 34 వేల మంది నుంచి సేకరించిన సమాచారంలో 67శాతం మంది పురుషులు, 33శాతం మంది మహిళలు ఉన్నారు. 23 శాతం మంది వినియోగదారులు యుపిఐ లావాదేవీలకు రుసుము భరించడానికి సిద్ధంగాఉన్నారు. 73శాతంమంది రుసుము విధిస్తే ఉపయోగించమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతి ఇద్దరు యుపిఐ వినియోగదారుల్లో ఒకరు నెలకు 10కిపైగా లావాదేవీలు చేస్తున్నారు.




# స్టాక్ సూచీలకు ఆయిల్ అండ్ గ్యాస్ సూచి మద్దతు

## భారీగా పెరిగిన బ్యాంకింగ్, రిలయన్స్ షేర్లు

ముంబై, మార్చి 4: దేశీయ స్టాక్‌మార్కెట్లు మరోసారి పరిమిత లాభాలతోనే ట్రేడింగ్ ముగించాయి. వారం ప్రారంభంలోనే స్టాక్ దిగ్గజాలు రిలయన్స్, ఐసిఐసిఐబ్యాంకు, ఎన్టీపీసీలు భారీగా లాభపడ్డాయి. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 50 సూచి 27.20 పాయింట్లు ఎగువన అంటే 22,405.60 పాయింట్లవద్ద స్థిరపడితే ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 66.14 పాయింట్లు లాభపడి 73,872.29 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగించింది. స్టాక్స్‌లో నిఫ్టీ రికార్డు గరిష్టాన్ని తాకింది. 22.440.90 పాయింట్లకు చేరితే సెన్సెక్స్ జీవితకాల గరిష్టం అంటే 73,990.13 పాయింట్ల వద్దకు సైతం చేరుకున్నది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎన్టీపీసీ, ఐసిఐసిఐబ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్ప్, యాక్సిస్‌బ్యాంకులు భారీస్థాయిలో లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, టిసిఎస్, జెఎస్‌డబ్ల్యుస్టీల్ వంటివి సూచీల్లో గరిష్ఠ లాభాలు తెచ్చుకున్నాయి. ఎన్‌ఎస్‌ఇలో ఆరు రంగాలు భారీగా లాభపడితే ఆరు రంగాలు క్షీణించాయి. నిఫ్టీలోని ఆయిల్ అండ్ గ్యాస్ రంగం అత్యుత్తమ పనితీరు చూపించింది. నిఫ్టీలో మీడియా రంగం అధ్వాన్నంగా కొనసాగింది. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్ 0.16శాతం గరిష్టానికి చేరితే స్మాల్‌క్యాప్ సూచి 0.78శాతం దిగువన ముగిసింది. బిఎస్‌ఇలో పదిరంగాలు క్షీణించి మరో పదిరంగాలు ఎగువన ట్రేడింగ్ ముగించాయి. బిఎస్‌ఇలో ఆయిల్ అండ్ గ్యాస్ భారీగా హైజంప్‌చేసింది. మొత్తంగా చూస్తే 2525 కంపెనీల స్టాక్స్ క్షీణించాయి. 1429 కంపెనీలు స్టాక్స్ లాభపడ్డాయి. మరో 131 స్టాక్స్ స్థిరంగా ఉన్నట్లు తేలింది. ప్రధానంగా ప్రపంచ మార్కెట్‌ల ధోరణులు కూడా నీరసించడంతో ఆ ప్రభావం దేశీయ మార్కెట్లపై చూపించింది. ఎంపికచేసిన స్టాక్స్‌ను విత్‌డ్రాచేసుకోడానికే ఇన్వెస్టర్లు ఆసక్తినచూపించారు. ఎఫ్‌ఎంసిజి మరికొన్ని రంగాలు ఇందుకు కీలకం అయ్యాయి. వచ్చే వారం ఫెడ్ రిజర్వు పాలసీ నిర్ణయాలు, యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు పాలసీ నిర్ణయాలు వెల్లడి కానున్నందున ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారనే చెప్పాలి.




# యేడాది గరిష్టానికి అదానీ పోర్ట్స్

ముంబై, మార్చి 4: గత యేడాది జనవరిలో భారీ షాక్ నుంచి కోలుకున్న అదానీ గ్రూప్ లిస్టెడ్ గ్రూప్ కంపెనీలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. చాలా అదానీ స్టాక్స్ తమ ఇన్వెస్టర్లకు ఊహించని రాబడిని అందిస్తూ వారిని ధనవంతులుగా మార్చేస్తున్నాయి. అదానీ పోర్ట్స్ షేర్లు సోమవారం జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. సోమవారం బిఎస్‌ఇలో కంపెనీ షేర్లు 1,345 వద్ద ప్రారంభమయ్యాయి. కానీ కొంత కాలం తర్వాత కంపెనీ షేర్లు ఇంట్రాడే గరిష్ట స్థాయి రూ.1,356.50కి చేరుకోవడంలో విజయం సాధించాయి. అదానీ పోర్ట్స్ షేర్ల ధరలు పెరగడం వెనుక కారణం ఒక నివేదిక ఉంది. ఫిబ్రవరి నెలలో వార్షిక ప్రాతిపదికన కార్గో పరిణామంలో యేడాది ప్రాతిపదికన 33శాతం పెరుగుదల నమోదైందని అదానీ పోర్ట్స్ నివేదించింది. ఫిబ్రవరిలో మొత్తంగా




35.4 ఎంఎంటి కార్గో నిర్వహించినట్లు కంపెనీ నివేదించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 11 నెలల వరకు కంపెనీ 383 ఎంఎంటి కార్గోను తన పోర్టుల్లో హ్యాండిల్ చేసింది. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఇది 400 మిలియన్ మెట్రిక్ టన్నులను అధిగమిస్తుందని కంపెనీ భావిస్తోంది. బ్రోకరేజ్‌సంస్థ మోతీలాల్ ఓస్వాల్ అదానీపోర్ట్స్ షేర్లపై బుల్లిష్‌గా ఉంది. రానున్న కాలంలో కంపెనీ షేర్లు రూ.1,410 స్థాయికి చేరుకుంటుందని బ్రోకరేజ్ వెల్లడించింది. గత 6 నెలల్లో కంపెనీ షేర్ల ధర పెరిగింది. ఈ కాలంలో పొజిషనల్ ఇన్వెస్టర్లు 70శాతం లాభపడ్డారు. గత యేడాది కాలంలో అదానీ పోర్ట్స్ షేర్ ధరలు 94శాతం పెరిగాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.